ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, డిసెంబర్ 26, 2025 | సంపుటి - 22 | సంచిక 94 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ఫార్చ్యునర్.. 10 తులాల గోల్డ్ ఇస్తే
# సిండికేట్ ఓనర్ ని చేస్తా

మద్యం వ్యాపారికి నాయకుల ప్రపోజల్..!?

### కొత్త, పాత వ్యాపారుల మధ్య పొసగని ఐక్యత

- తామంటే తామే నడుపుతామని తీవ్ర ప్రయత్నాలు
- సిండికేట్ హస్తగతం చేసుకునేందుకు ఓ వ్యాపారి ఎత్తుగడ..
- అధికారులను మేనేజ్ చేస్తామని బెల్టులకు కొత్త హామీ..
- ఒకరిపై ఒకరు ఫిర్యాదులు.. నాయకుల వద్దకు పంచాయితీలు

మద్యం దుకాణాలు సిండికేట్ కావాలా..!? అయితే ఫార్చ్యునర్ కారు, పది తులాల బంగారం ఇస్తే ఓకే.. అంటూ మద్యం సిండికేట్ నిర్వాహకులకు కొందరు నాయకులు ప్రపోజల్ పెట్టినట్లు పట్టణంలో తీవ్ర చర్చ జరుగుతోంది. పాత సిండికేట్ వ్యాపారులకు, కొత్తగా మద్యం దుకాణాలు దక్కించుకున్న వారి మధ్య ఆధిపత్య పోరు తారా స్థాయికి చేరి ఒకరిపై ఒకరు కంప్లైంట్స్ చేసుకుంటుండగా, సిండికేట్ పెత్తనం చేయాలని ఎవరికి వారు ఎత్తుగడలు వేస్తున్నట్టు ప్రచారం జోరుగా సాగుతోంది.

**ఇల్లందు, డిసెంబర్21 (నినాదం):**

గతంలో మద్యం సిండికేట్ నిర్వాహకులు మరోసారి సిండికేట్ గా ఏర్పడేందుకు ప్రణాళిక రూపొందించుకుంటున్నా కొత్తగా దుకాణాలు దక్కించుకున్నవారు దీనికి నిరాకరించారు. దీంతో వారి పంచాయితీకి ఆజ్యం పోసినట్టయ్యింది. సిండికేట్ పెత్తనం మాకంటే మాకంటూ పోటాపోటీ ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.

**ఎవరికి వారే ఎత్తుగడలు.. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు..**

సిండికేట్ ఏర్పాటు కాకపోవడంతో డిసెంబరు 1 నుండి నూతన మద్యం దుకాణాలు ఏర్పాటు నుంచి ఇల్లందులో ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సిండికేట్ పెత్తనం చెలాయించాలనక చూడగా, కొత్త వారు సహకారం లేకపోవడంతో వారిని ఎలాగైనా తన దారిలోకి

▸▸వివరాలు 2లో..

## 370 రద్దుతో కాశ్మీర్‌లో
# భారత రాజ్యాంగం అమలు

- గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలు
- లక్నో గోమతీ నదీ తీరంలో ప్రేరణాస్థల్ ప్రారంభం
- జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ



**లక్నో,డిసెంబర్25(నినాదం):**

ఆర్టికల్ 370 రద్దుతో శ్యామ్‌ప్రసాద్ కల సాకారం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో భారత రాజ్యాంగం అమలు చేశామని చెప్పారు. గురువారం ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నోలో జరిగిన భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

▸▸తరువాయి 2లో..

## ఒడిషాలో ఎన్‌కౌంటర్

- మావోయిస్ట్ కీలక నేత గణేశ్ హతం
- మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి



**భువనేశ్వర్,డిసెంబర్25(నినాదం):**

ఒడిశాలోని కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హను మంతు అలియాస్ గణెశిశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడిరచారు. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పులెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

▸▸తరువాయి 2లో..

## విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు

2



తాగి వాహనాలు నడపరాదని పోలీసుల హెచ్చరిక

## నల్గొండ జిల్లా బీజేపీలో
# భగ్గుమన్న విభేదాలు

### సర్పంచ్‌లకు సన్మానం విషయంలో వివాదం

- వాజ్‌పేయ్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ
- మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడిన నాగం వర్షిత్ రెడ్డి
- ఫోటో, వీడియో జర్నలిస్టుల నిరసన



2 వివరాలు

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్25(నినాదం):**

నల్గొండ జిల్లాలో బీజేపీ లో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరపున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు.

## తిరుమల కొండకు
# పోటెత్తిన భక్తులు

దర్శనానికి 30 గంటల సమయం



## ఆకలిబాధ తట్టుకోలేక..
# ఆత్మహత్యాయత్నం

గొంతు కోసుకున్న వ్యక్తికి ఆస్పత్రిలో చికిత్స

ఆకలి బాధతో ఓ వ్యక్తి చేసిన పని తెలిస్తే బాధపడ కుండా ఉండలేరు. నెల్లూరు జిల్లాలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. కనకమహల్ సెంటర్‌లో ఆకలి బాధని భరించలేక ఓ వ్యక్తి కత్తితో గొంతు కోసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది.

## దేశ ప్రగతికి పునాది వేసిన వ్యక్తి
# వాజ్‌పేయి

5 వివరాలు




- వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ
- రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన
- వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర.. యుగపురుషుడు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, నినాదం:**

దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడిరచారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు • మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక

- హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు
- విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు
- పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు

5 వివరాలు





## నిశాంత్‌రావు
# ఆర్థిక లావాదేవీలపై ఆరా

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. రెండ్రోజుల క్రితమే ప్రభాకర్‌రావును కలిపి విచారించిన అధికారులు.. ప్రభాకర్‌రావు కుమారుడు నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నించారు.

2

## ఉమ్మడి ఏపిలో దోపిడీ
# పునరావృతం

జలదోపిడీ జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం



మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి విమర్శలు

# రోడ్ టెర్రర్

ప్రాణాలను బలిగొంటున్న రహదారి ప్రమాదాలు

### కర్నాటకలో ఘోర బస్సు ప్రమాదం | మంటలు చెలరేగి 17మంది సజీవ దహనం

- టూరిస్ట్ బస్సును ఢీకొన్న కంటెయినర్ లారీ
- క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స
- రాష్ట్రపతి , ప్రధాని మోడీ సంతాపం
- ప్రమాద బస్సు వెంటే మరో బస్సు
- ప్రమాద బస్సును స్వల్పంగా ఢీకొని పక్కకు జరిగిన బస్సు
- తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ స్కూల్ విద్యార్థులు
- మహారాష్ట్రలో అదుపుతప్పిన కారు
- ప్రమాదంలో నలుగురు మహిళల మృతి
- మృతులను కాగజ్‌నగర్ వాసులుగా గుర్తింపు





**బెంగళూరు,డిసెంబర్25(నినాదం):**

కర్నాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవరగుండనహల్లి శివారులో తెల్లవారు 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళ్తున్న బస్సును లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ లారీ ఢీకొట్టింది. లారీ.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 17 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయ రహదారి`48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

వివరాలు 6

కర్ణాటకలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 17 మంది మృతి చెందిన ఘటన జరిగి కొన్ని గంటలు కూడా గడవక ముందే... అటు మహారాష్ట్రలో మరో ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యం కోసం వెళ్లి వస్తున్న వారిని మృత్యువు కబళించింది. వైద్యం నిమిత్తం మహారాష్ట్ర వెళ్లిన ఓ పేద కుటుంబం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తెలంగాణ రాష్ట్రం కొమురం భీం జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు.

## ఫార్చ్యూనర్.. 10 తులాల గోల్డ్ ఇస్తే సిండికేట్ ఓనర్ ని చేస్తా

తెచ్చుకోవాలని పాత సిండికేట్ నిర్వాహకుడు ఎమ్మార్పీ ధర కంటే క్వార్టర్ మద్యం బాటిల్ పై రూ.10 తగ్గించి కొద్దిరోజులు విక్రయించాడు. నెల రోజులుగా సాగుతున్న ఈ తంతుకు చెక్ పెట్టేందుకు కొత్త వారు ఓ నాయకుడి ద్వారా పాత మద్యం సిండికేట్ నిర్వాహకుడికి ఎమ్మార్పీకే అమ్మాలని హెచ్చరికలు జారీ చేయించినట్టు వినికిడి. దీంతో రెండు రోజుల నుంచి ఎమ్మార్పీకే విక్రయిస్తున్నారు. కొత్త మద్యం వ్యాపారులు మా దుకాణాల వద్ద బెల్ షాప్ నిర్వాహకులు మద్యం కొనుగోలు చేస్తే పోలీస్ ఎక్సైజ్ శాఖ నుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని తాఫర్లు జారీ చేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. దీనిమూలంగా కొన్ని రోజులపాటు బెల్టు షాప్ నిర్వహణల పైన అనేకాంక్షలు తీసుకువచ్చినట్లు బెల్టు షాప్ నిర్వాహకులు వాపోతున్నారు.

**తిలా పాపం తల పిడికెడు అన్నట్టుగా...**

మద్యం సిండికేట్ మూలాన మద్యం సేవించే వ్యక్తుల జేబులకు చిల్లు పడుతోంది. సిండికేట్ నిర్వాహకులు క్వార్టర్ బాటిల్ పై రూ 20 నుంచి రూ.40 పెంచి బెల్టు షాప్ లకు అందిస్తున్నారు. బెల్టు షాప్ నిర్వాహకులు మరో రూ 20 అదనంగా పెంచి మద్యం ప్రియులకు విక్రయిస్తున్నారు. దీని మూలాన ఒక్కొక్క క్వార్టర్ బాటిల్ పై ఎమ్మార్పీ ధర కంటే రూ.50 అదనంగా వెచ్చించి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇక సిండికేట్ మూలాన బెల్ట్ షాపుల ద్వారా ప్రతిరోజు విక్రయించే మద్యం రూ 25 లక్షల నుండి రూ.30 లక్షల పైనే ఉంటుంది. దీని ద్వారా సిండికేటుకు రూ.3 నుండి రూ 5లక్షల లాభం చేకూరనుంది. ఇలా వచ్చిన లాభాన్ని తిలాపాపం తలా పిడికెడు అన్నట్టుగా సంవత్సరానికి గుండుగుత్తగా దీన్ని స్థానికంగా ఉన్న నాయకులకు, ఆయా పార్టీలకు చందాల రూపంలో ఆ రెండు శాఖకు మామూల రూపంలో, వార్తలు ప్రచురించకుండా మీడియాకు యాడ్స్ రూపంలో పంపిణీ చేస్తూ మిగిలినది మద్యం దుకాణదారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఇందులో అధికంగా లాభ పడేది నాయకులు ఆ రెండు శాఖల అధికారులు మద్యం దుకాణదారులే.

## నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై ఆరా

**హైదరాబాద్,డిసెంబర్25(నినాదం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ కొనసాగుతోంది. రాధాకిషన్‌రావు, తిరుపతన్న, శ్రవణ్‌రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. రెండ్రోజుల క్రితమే ప్రణీత్‌రావు, ప్రభాకర్‌రావును కలిపి విచారించిన అధికారులు.. ప్రభాకర్‌రావు కుమారుడు నిశాంత్‌రావు ఆర్థిక లావాదేవీలపై కూడా ప్రశ్నించారు. ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణ ముగియనుండటంతో ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దక్కన్ కిచెన్ యజమాని నందకుమార్‌ను కూడా సిట్ విచారించింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నందకుమార్ గతంలో అరెస్టయ్యారు. ఫోన్‌ట్యాపింగ్ కారణంగా ఎమ్మెల్యేల కొనుగోలు అంశం తెరపైకి వచ్చింది. దీంతో నందకుమార్ వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసింది.

## ఉమ్మడి ఏపిలో దోపిడీ పునరావృతం

సూర్యాపేట, :



సమైక్యాంధ్రలో మాదిరిగానే జల దోపిడీ మొదలైందని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని, కృష్ణ గోదావరి నీళ్లు దోపిడికి గురవుతూ హక్కులకు భంగం వాటిలోతోందని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అదేందని అడిగిన వారిపై ఎదురుదాడికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనుభవం లేదని కేసీఆర్ ఏదైనా చెబితే పాజిటివ్‌గా తీసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ లక్ష మందితో సభపెడితే కృష్ణ జలాలపై శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. బనకచర్లపై కూడా అంతే నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని, ఎదిరించి ఉద్యమం చేపడతామంటే దిగి వచ్చారని అన్నారు. కృష్ణా నదికి చంద్రబాబు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నడని, ఇరిగేషన్ మంత్రి అవగాహన లోపంతో, తెలివి తక్కువ తనంతో 40 టీఎంసీలకు ఒప్పుకొని ఉత్తరం రాసిండని చెప్పారు.90 టీఎంసీల నీటిని మహబూబ్‌నగర్ రంగారెడ్డిలకు అందించేందుకు గతంలో 27 వేల కోట్లు ఖర్చుపెట్టామని, మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయకుండా 40 టీఎంసీలకు ఒప్పుకుని మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసింద్రని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ గంటపాటు నీళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించాడని, ఎవరిపై విమర్శ చేయలేదని చెప్పారు. చంద్రబాబు, నరేంద్ర మోడీ రాష్ట్రాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు.మోడీ, చంద్రబాబులు రేవంత్‌రెడ్డి అవసరమని, ప్రజలకు అవసరం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. మోదీ, చంద్రబాబుల కోసం ప్రజల గొంతు ఎండబెడతామంటే ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్.. ప్రభుత్వం తోలు తీస్తా అన్నారని, స్ట్రీట్ ఫెలోస్ గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి తాము కూడా నోటికొచ్చినట్లు మాట్లాడగలమని, కానీ ఆ భాషను తాము మాట్లాడమని అన్నారు. రేవంత్ రెడ్డిది కంపు నోరని, మురికి కాలువ కంపు కంటే అద్వాన్నమని విమర్శించారు. రేవంత్‌ది ఏ కోశాన కూడా కేసీఆర్ స్థాయి కాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే మాటలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని మాట్లాడాలని, సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలే రేవంత్ రెడ్డిని బండరాళ్లు కట్టి మున్సిపల్ చెత్త పారేసినట్లు మూసిలో పడవేస్తరని అన్నారు. కేసీఆర్‌కు సమాధానం చెప్పలేక బూతు మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. కేసీఆర్ ప్రజల్లోకి వస్తుంటే భయం ఎందుకు..? దమ్ముంటే కేసీఆర్ ప్రశ్నకు సమాధానం చెప్పు అని సవాల్ చేశారు.నువ్వు, నీ పోలీసులు అధికారులతో ఎన్ని పన్నాగాలు పన్నినా టీఆర్ఎస్ సైనికులు అద్భుతమైన పోరాటంతో గెలుపొందారని జగదీశ్‌రెడ్డి అన్నారు. 'కేసీఆర్ నీ బండారం బయటపెడతాడని బూతులు మాట్లాడుతున్నవ్.. నువ్వు ఎంత దిగజారినా మేం ఆ స్థాయికి రాము' అని ఎద్దేవా చేశారు. దొంగ రాతలు రాస్తూ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్న మీకు ప్రజల చేతుల్లో శిక్ష పడుతుందని అన్నారు. రేవంత్‌రెడ్డి కేసీఆర్ ముందు నీ కుప్పి గంతులు మానుకో అని హెచ్చరించారు.

## ఒడిషాలో ఎన్‌కౌంటర్

ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణెశ్ మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెలెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్‌లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ హత్యలో ఆయన కీలకపాత్ర పోషించారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లి నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన ఇంటివైపు చూడలేదు. ఆయన అమ్మ, నాన్న చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం. హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు.



# నీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ

- తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం
- ప్రాజెక్టులను సందర్శించనున్న కమిటీ సభ్యులు
- అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని ప్రకటన

**హైదరాబాద్,డిసెంబర్25(నినాదం):**

తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక కమిటీ వేసి ప్రాజెక్టులను సందర్శించనున్నారు టీబీజేపీ నేతలు. తెలంగాణ అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని కాషాయ పార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటీపీ రాజకీయాలు తెలంగాణలో చెల్లదంటూ స్పష్టం చేశారు. చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై నెపం పెడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో కృష్ణా జలాల్లో 299 టీఎంసీల నీటి కోసం ఒప్పందం చేసింది ఎవరనీ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు కమలం పార్టీ నేతలు. తెలంగాణకు నీటి వాటాలో అన్యాయం చేసింది కేసీఆరేనని ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి ఓటీపీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇప్పుడు తెలంగాణకు సరైన నీటి వాటా తీసుకురావడంలో విఫలం అవుతోందని మండిపడ్డారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గతంలో కృష్ణా నీటిని తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇదే అంశంపై తమ వాదనను బలంగా వినిపిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికే నీటి వాటాలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చామని బీజేపీ నేతలు ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై సమగ్ర సమాచారం అందిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

## వేలకోట్లు సంపాదనలో ఓ ఇద్దరు మంత్రులు

- **ఆ ఇద్దరూ అవినీతి కేసుల్లో జైలుకు వెళ్లక తప్పదు**
- **కొంతమంత్రి మంత్రులు భూ దందాలతో సంపాదన**
- **దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతాం**
- **సిఎంగా రేవంత్ భాష పద్ధతిగా లేదు**
- **కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**

రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు . వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండిరచాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహా బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముడుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.



## విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ప్రభుత్వం

### మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం

సిద్దిపేట : అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్దిపేటలో అనాథ విద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు, కాస్మటిక్ చార్జీలు కూడా పెండిరగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్‌ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండిరగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండిరగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిరడని, అయినా బిల్లులు పెండిరగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండిరగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

## ఆర్మీ సిబ్బందికి సోషల్ మీడియా ఆంక్షలు

న్యూఢిల్లీ, నినాదం: సోషల్ మీడియా యాప్స్ వినియోగంపై సిబ్బందికి ఇండియన్ ఆర్మీ కీలక సూచనలు చేసింది. సోషల్ మీడియా యాప్స్‌లలో ఎలాంటి వ్యాఖ్యలు, అభిప్రాయాలు తెలుపకూడదని ఆర్మీ స్పష్టం చేసింది. భద్రత, సున్నితమైన సమాచారంపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పర్యవేక్షణ ప్రయోజనాల కోసం మాత్రమే ఇన్‌స్టా, ఎక్స్ యాక్సెస్ ఉంటుందని ఆర్మీ అధికారులు స్పష్టం చేశారు. యాప్స్‌లో పోస్టింగ్స్, లైక్స్, కామెంట్స్ చేయడంపై పూర్తిగా నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. కమ్యూనికేషన్ కోసం సిబ్బంది సురక్షితమైన యాప్స్‌ని వినియోగించాలని ఆర్మీ ఉన్నతాధికారులు దిశానిర్దేశర చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలు జారీ చేసింది ఆర్మీ.. జాతీయ భద్రత కోసం ఈ మార్గదర్శకాలను తప్పకుండా పాటించాల్సిందేనంటూ సిబ్బందిని ఆదేశించింది.

## విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్‌లు

హైదరాబాద్ : నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు ప్రారంభించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. బుధవారం ప్రారంభమైన ఈ తనిఖీలు డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి. వరుసగా రెండోరోజూ తనిఖీలు చేపట్టారు. ఓఆర్ఆర్‌పైనా తనిఖీలకు సిద్ధమయ్యారు. నగరంలో 120 ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు ఉంటాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. బుధవారమే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో 304 మందిని పట్టుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 304 మంది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో నగర వాసులకు పలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, పది వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం పబ్‌లకు వెళ్లే వారు తమ డ్రైవర్లను వెంట తీసుకెళ్లాలని కమిషనర్ తెలిపారు. లేదంటే క్యాబ్ బుక్ చేసుకుని ప్రయాణించాలని సూచించారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలబ్రేషన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## 370 రద్దుతో కాశ్మీర్‌లో రాజ్యాంగం అమలు

గోమతీ నది ఒడ్డున నిర్మించిన రాష్ట్ర ప్రేరణా స్థల్‌ను జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ.. 'కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తి చేశాం అన్నారు. గతంలో ఒకే కుటుంబం పేరుతో పథకాలు అమలుచేశారు. వాజ్‌పేయి హయాంలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి బీజం పడిరది. 2014 నుంచి గ్రామాల్లో 4 లక్షల కి.మీ. రోడ్ల నిర్మాణం జరిగింది. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం మరింత పుంజుకుంది. వాజ్‌పేయి హయాంలోనే ఢల్లీ మెట్రో ప్రారంభమైంది. భవిష్యత్‌లో అతిపెద్ద మొబైల్ ఫోన్ల ఉత్పత్తి దేశంగా భారత్ మారనుందని అన్నారు. అందరి కృషితోనే వికసిత్ భారత్ సాకారం అవుతుంది. లక్నోలో అతిపెద్ద డిఫెన్స్ కారిడార్ ఉంది. బ్రహ్మోస్ క్షిపణులు లక్నోలోనే తయారవుతున్నాయని అంటూ... మన బ్రహ్మోస్ క్షిపణుల సామర్థ్యం ప్రపంచమంతా చూసిందని అన్నారు. మొబైల్, ఇంటర్నెట్ వినియోగించే దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం' అని అన్నారు. కాగా, సుమారు 65 ఎకరాల విస్తీర్ణంలో 230 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మితమైన రాష్ట్ర ప్రేరణా స్థల్ జాతీయ స్మారక సముదాయంలో అటల్ బిహారీ వాజ్‌పేయితో పాటు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల ఆదర్శాలకు అనుగుణంగా వారి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎం యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనంద్ బెన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

- **వాజ్పేయ్ జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ**
- **మీడియా ప్రతినిధులపై దుర్భాష లాడిన నాగం వర్షిత్ రెడ్డి**
- **ఫోటో, వీడియో జర్నలిస్టుల నిరసన**



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్25(నినాదం):**

అంతర్గతం గా ఎలాఉన్నా బాహ్యప్రపంచానికి క్రమశిక్షణకు మా రుపేరుగా నిలిచే భారతీయ జనతా పార్టీలో ముసలం పుట్టింది. నల్లగొండ బీజేపీలో గతకొంత కాలంగా స్తబ్దుగా ఉన్న అంతర్గత కలహాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. నేతల మధ్య వైరుధ్యాలు చికిలి చిలికి గాలివానలా మారాయి. గురువారం నల్లగొండ జిల్లా బి జెపి కార్యాలయంలోనే తలు బాహాబాహీకి దిగారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకల సందర్భంగా పార్టీ జిల్లా అధ్య క్షుడు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి నల్లగొండ పార్లమెంటు కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్‌ల మధ్య కోల్డ్ వార్ ఘర్షణ వాతావరణంకు దారితీసింది. పార్టీ కార్యక్రమం నిర్వహణలో జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, మరో నాయకుడు పిల్లి రామరాజు మధ్య నెలకొన్న బేధాభిప్రా యం కాస్తా నాగం అనుచరుడు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పకీరు మోహన్ రెడ్డి ఏకంగా పిల్లి రామరాజు యాదవ్ పై దాడికి దిగే స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో పక్కనే ఉన్న నాగం వర్షిత్ రెడ్డి ఈ దాడిని అడ్డుకునే ప్రయ త్నం చేయక పోగా మోహన్ రెడ్డికి మద్దతు పలికాడని రామరాజు యాదవ్ ఆరోపించడం గమనార్హం.

ఓ విధంగా షార్ట్ ఫిలిం తరహాలో బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం చోటుచేసుకున్న ఘటన మొత్తానికి రక్తికట్టించిందని చెప్ప వచ్చు. బీజేపీ కార్యాలయంలో జరిగిన తాజా ఎపిసోడ్ కథాకమీ షు ఇలా ఉంది. మాజీ ప్రధాని వాజ్ పే యి జయంతి సందర్భంగా జిల్లా పా ర్టీ కార్యాలయంలో ఇటీవల బీజేపీ నుంచి గెలిచిన సర్పం చ్, ఉప స ర్పంచ్ అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అనుమతితో పిల్లి రామ రా జు యాదవ్ అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకున్నారు.ఈ విషయంలో అనుకున్న కార్యక్ర మాన్ని రద్దు చేసుకోవాలంటూ బుధవారం అర్ధరాత్రి నాగం వర్షిత్ రెడ్డి ఫోన్ చేసి ఆదేశించాడని పి ల్లి రామరాజు యాదవ్ ఆరోపిస్తున్నారు. అయితే గురువారం ఉద యం పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు నిర్వహి స్తున్న సమయంలోనే నాగం వర్షిత్ రెడ్డి మాత్రం సర్పంచులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పాడని పిల్లి రామరాజు చెబుతు న్నారు. తనను సన్మాన కార్యక్రమం నిర్వ హించవద్దని చెప్పి మీరి పుడు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించడంతో నాగం వర్షిత్ రెడ్డి, పిల్లి రామరాజు యాదవుల మాటలయుద్ధం ప్రారంభమైంది.

ఈ క్రమంలో నాగం వర్షిత్ రెడ్డి తర పున వకాల్తా పుచ్చుకున్న జిల్లా పా ర్టీ ఉపాధ్యక్షుడు పకీరు మోహన్ రె డ్డి మధ్యలో కలుగజేసుకొని రామ రాజు యాదవ్ పై ఉన్నపళంగా భౌ తిక దాడికి దిగారు. దీంతో తనపై జరిగిన దాడితో అవాక్కయిన పిల్లి రామరాజు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ జిల్లా పార్టీ కార్యాలయంలో తన అనుచ రు లతో ఆందో ళనకు దిగారు.

నల్లగొండ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండి పెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి 28 వేల ఓట్లను తెచ్చుకున్నానని గుర్తు చేస్తూ బీజేపీపై ఉన్న అభి మానంతో తో పార్టీలో చేరానని చెప్పారు. ఈ క్రమంలో పార్టీ కార్యాలయంలోనే బైటాయించిన పిల్లి రామరాజు ఆగ్రహంతో ఊగిపోతూ అయితే నాగం వర్షిత్ రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతల నిర్వహణ లో పూర్తిగా విఫలమయ్యాడని ఆరోపణలు గుప్పిస్తూ తాను తలచు కుంటే క్షణాల్లో ప్రతి దాడికి దిగగలుగుతానని ఛాలెంజ్ చేస్తూ పార్టీ నాయకులను హెచ్చరిం చారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఒంటెద్దు పోకడలతో పార్టీ కో సం కష్టపడే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ మాటల యుద్ధం కొనసాగిం చాడు. వచ్చే ఎన్నికల్లో టికెట్ కోసం తనకు ఎవరు పోటీ ఉండొద్దన్న దురుద్దేశంతో బలమైన పార్టీ నాయకు లను కట్టడి చేయాలన్న వర్షిత్ రెడ్డి దూరం పెడుతు న్నాడని ఆరోపిం చారు. తనపై దాడి చేసిన ఫకీర్ మోహన్ రెడ్డి పా ర్టీ నాయకుల సమక్షంలో తనకు క్షమాపణ చెప్పేంత వరకు తన ఆందోళనను విరమించేది లేదని పార్టీ కార్యాలయంలోనే పిల్లి రామ రాజు యాదవ్ చాలా సేపు పట్టుబడుతూ బైఠాయించారు.

## ఫోటో, వీడియో జర్నలిస్టుల నిరసన

బీజేపీ కార్యాలయంలో పార్టీ నేతల మధ్య బాహాబాహీ విషయంలో నెల కొన్న వాతావరణం ఫోటో జర్నలిస్టుల నిరసనలతో మరింత వేడెక్కింది. నేతల మధ్య బాహాబాహీకి సంబం ధించిన ఫోటోలను చిత్రీకరించిన ఫోటో, వీడియో జర్నలిస్టులతో బీజే పీ జిల్లా అధ్యక్షు డు నాగం వర్షిత్ రె డ్డి వ్యవహరించిన తీరు వివాదానికి దారితీ సిం ది. పార్టీ నేతల ఘర్షణ వాతావరణం సమయంలో అక్కడే ఉన్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి ఈ గొడవను రికార్డు చేయగా నాగం వర్షిత్ రెడ్డి మీడియా ప్రతినిధి నుం చి బలవంతంగా చేసి కెమెరాను గుంజుకొని చిప్‌ను ఫార్మాట్ చేయ డం పెద్ద గందరగోళానికి దారితీ సింది.దీంతో నాగం వర్షిత్ రెడ్డి వ్యవహార శైలిని నిరసిస్తూ మరోవైపు జర్నలిస్టులు తమపై జరిగిన దాడిని నిరసి స్తూ కార్యాలయం మెయిన్ గేటు వ ద్ద జర్నలిస్టులు ఆందోళన నిర్వహిం చారు. ఒకవైపు పార్టీ నేతల మధ్య వివాదం, మరోవైపు జర్నలిస్టులు ఆందోళనలతో చేప ట్టడంతో బీజేపీ కార్యాలయం కొద్దిసేపు రణరంగం గా మారింది. ఈ క్రమంలో పోలీసు లు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తె చ్చే ప్రయత్నం చేశారు. దీంతో ఎట్టకేలకు షార్ట్ ఫిలిం తరహా ఎపిసో డ్ కు తెరపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు

# వాజ్‌పేయి సేవలు మరువలేనివి

**మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి**

**చేవెళ్లలో ఘనంగా జయంతి వేడుకలు**



**చేవెళ్ల డిసెంబర్ 25 (నినాదం):** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని చేవెళ్ళ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పెయి జయంతిని పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు మరువలేవని అన్నారు.మన దేశ పౌరుషాన్ని, పరాక్రమాన్ని, పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోదాత్తుడు, పోఖ్రాన్ అణు పరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు, సుపరిపాలనకు నిలువెత్తు రూపం,అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను మనకు బోధిస్తుంది

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 – గాజుల రామారం డివిజన్ మహదేవ పురం లోని భారత్ ఫంక్షన్ హాల్ నందు ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను మనకు బోధిస్తుందని అన్నారు. యేసుక్రీస్తు దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాకబ్, సంఘ సభ్యులు పెంటయ్య, గిరి ప్రసాద్, నర్సింహా, పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, బోయిని మహేష్, అఖిల్, ప్రసాద్, శివ నాయక్, మోసిన్, జునైద్, ఆసిఫ్, వాహీద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు



**మహేశ్వరం డిసెంబర్25(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ సందర్భంగా అమల గోపాల్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రతీక్ గారికి వారి కుటుంబ సభ్యులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాధవ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అమల గోపాల్ ముదిరాజ్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పిఎన్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవములో బిజెపి ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్న రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం) :** ఆర్టీసీ క్రాస్ రోడ్ లో రాష్ట్ర కార్యాలయం బి ఎన్ ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి తో కలిసి గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ వైపు అడుగులేసిన మహా నాయకుడు

# అటల్ బిహారీ వాజపేయి : రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) :** అటల్ బిహారీ వాజ్‌పేయి ఆదర్శాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, వికసిత్ భారత్ వైపు అడుగులేసిన మహా నాయకుడు అటల్ బిహారీ వాజపేయి అని బిజెపి శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మ బండ చౌరస్తాలో వాజపేయి విగ్రహ ఆవిష్కరణ డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వివేకానంద నగర్ డివిజన్, సుమిత్ర నగర్ లో నిర్వహించిన మెడికల్ క్యాంప్, హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి డివిజన్, ఆస్బెస్టాస్ కాలనీ బిర్లా ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం, కేంద్ర ప్రభుత్వం యువతను ప్రోత్సహించడానికి నిర్వహించిన యువ శక్తి కా ఉత్సవ్, సందన్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజపేయి దేశ రాజకీయ చరిత్రలో మహానేత అని, దేశం కోసం అప్పట్లోనే వికసిత్ భారత్ వైపు అడుగులేసిన మహా నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్, రక్త దాన శిబిరం నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, వాజపేయి శతజయంతి ఉత్సవాలను ఇంత ఘనంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని అన్నారు. దేశాన్ని ఏకం చేసిన మహా నాయకుడు వాజపేయి అని, రాజకీయం అంటే అధికారం కాదు, సేవ అనే గొప్ప విలువలని ఆయన జీవితం ద్వారా తెలిపారని, దేశ భద్రతకు పోఖ్రాన్ అణు పరీక్షలు, దేశాభివృద్ధి కోసం సువర? చతురుజే రహదారి ప్రాజెక్ట్ వారి పాలనకు సాక్ష్యాలని అన్నారు. ఆయన జీవితం ప్రధాని మోదీకి, మాలాంటి ఎంతో మంది నాయకులకు స్ఫూర్తి అని, మనం కూడా ఆయన స్ఫూర్తితో దేశం కోసం దేశా అభివృద్ధి కోసం మన వస్తువులను మనమే తయారు చేసుకుని మన స్వదేశీ వస్తువులను వాడుదామని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం, ... ప్రోత్సహించడానికి మన దేశ ప్రభుత్వం యువ శక్తి కా ఉత్సవ్, సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశంమన దేశ యువకుల క్రీడా ప్రతిభను బయటికి తీయడం, వారికి ఫిట్నెస్ పెంచడం, నాయకత్వ లక్షణాలు పెంచ డమని తెలియజేశారు. మన దేశంలో యువ శక్తికి తిరుగులేదని, ప్రతి ఒక్క యువకుడు క్రీడల్లో పాల్గొని ఫిట్ గా ఉంటూ లీడర్ షిప్ క్వాలిటీని పెంచుకుని వికసిత్ భారత్ లో భాగ స్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

बैंक ऑफ़ इंडिया BOI Bank of India

**రికవరీ శాఖ**
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004,
ఫోన్: 040-23322861, 23315574, ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in

**SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారుల చట్టబద్ధ వారసులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి వారి ఖాతాలో ప్రత్యేకంగా తెలిపినట్లు బకాయిల వసూలు కొరకు క్రింద తెలిపిన ఆస్తులను **"అక్కడ ఏమున్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏదైతే ఉన్నదో అది మొత్తం"** ప్రాతిపదికన విక్రయించనున్నారు. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి.

**అమ్మకం తేది & సమయం: 28-01-2026న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)**

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్‌మెంట్ లేదా విడివిడిగా ఖాతాకు ఇవ్వబడిన సంప్రదించు వివరాలు ప్రకారం బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీలతో వ్యవహరించుట పూర్తిగా వారి యొక్క రిస్కు మరియు సొంత బాధ్యతలపై ఉంటుంది మరియు ఏదేని ఈ విషయంలో థర్డ్ పార్టీతో వారి నిర్వహించే చెల్లింపులకు, లావాదేవీలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). 4) బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే విచారించుకొని సంతృప్తి చెందవలెను.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు, రుణగ్రహీత/హామీదారులు/రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద) |
|---|---|
| 1. | **ఖైరతాబాద్ బ్రాంచ్: శ్రీ రాకేష్ వంకాయల,** ఫ్లాట్ నెం. 302, శంకు చక్రాస్ సాయి రెసిడెన్సీ, మున్సిపల్ నెం. 2-2-645/3/302, సర్వే నెం. 2/8, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 159, సాయి కృష్ణ నగర్, అయ్యప్ప దేవాలయం దగ్గర, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్ - 500013, తెలంగాణ.<br>**బకాయి మొత్తం: రూ. 25,60,656.40 + 28.09.2021** నుండి నెలసరిపై **@** 8.65% చొప్పున వడ్డీతో పాటు చార్జీలు, వ్యయములు మొ॥గు॥ అదనము.<br>**డిమాండ్ నోటీసు తేది: 29-09-2023, స్వాధీనతా తేది: 08-12-2023.**<br>**విక్రయించబడునున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** తెలంగాణ, హైదరాబాద్, బాగ్ అంబర్‌పేట్, అయ్యప్ప దేవాలయం దగ్గర, సాయి కృష్ణ నగర్ వద్ద వార్డు నెం. 159, బ్లాకు నెం. 1, సర్వే నెం. 2/8లో ఆవరణ నెం. 2-2-645/3లో నిర్మించబడిన "శంకు చక్రాస్ సాయి కృష్ణ రెసిడెన్సీ" అను కాంప్లెక్స్‌లోని 400.00 చ॥గు॥లలో 25.00 చ॥గు॥ల భూమి అవిభాజ్యవాటాతో బిల్టప్ ఏరియా 890.00 చ॥అ॥లు కలిగిన 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302, ప్రత్యేక మున్సిపల్ నెం. 2-2-645/3/302 (పిటిఐఎన్ నెం. 1090207031) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** స్టెయిర్‌కేస్ & కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఫ్లాట్ నెం. 301, **పడమర:** ఖాళీ ప్రదేశం. సేల్ డాక్యుమెంట్ నెం. & తేది: డాక్యుమెంట్ 679/2019 & తేది: 12.02.2019, ఎస్ఆర్ఓ: చిక్కడపల్లి, MOD నెం. & తేది: డాక్యుమెంట్ 682/2019 & తేది: 12-02-2019, ఎస్ఆర్ఓ: చిక్కడపల్లి.<br>**PROPERTY ID: BKID191610389. GOOGLE CO-ORDINATES: 17.396059, 78.517184**<br>**స్వాధీనత రకము: భౌతికముగా, రిజర్వు ధర: రూ. 28,59,000/-, బయానా: రూ. 2,85,900/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-.** |
| 2. | **ఖైరతాబాద్ బ్రాంచ్: శ్రీ బింగి తారక్ ప్రభు గౌడ్ తండ్రి బింగి రాజు గౌడ్,** ఫ్లాట్ నెం. 13, జీఆర్ రెడ్డి నగర్ కాలనీ, కాప్రా, ఇసిఐఎల్ పోస్ట్, హైదరాబాద్, తెలంగాణ-500062 (రుణగ్రహీత - తనఖాదారుడు), **శ్రీ బింగి తారక్ ప్రభు గౌడ్ తండ్రి బింగి రాజు గౌడ్,** ఇంటి నెం. 1-13/30, ఎన్‌టిఆర్ విగ్రహం సమీపంలో, జీఆర్ రెడ్డి నగర్, కాప్రా, ఇసిఐఎల్ పోస్ట్, హైదరాబాద్, తెలంగాణ-500062 (రుణగ్రహీత - తనఖాదారుడు), **శ్రీ బింగి తారక్ ప్రభు గౌడ్ తండ్రి బింగి రాజు గౌడ్,** 1-7-455 & 1-7-456, హనుమాన్ దేవాలయం సమీపంలో, బకారం, హైదరాబాద్, తెలంగాణ-500080 (రుణగ్రహీత - తనఖాదారుడు).<br>**బకాయి మొత్తం: రూ. 81,31,711.09 + @** 7.10% చొప్పున వడ్డీ మరియు నెలసరిపై **30-03-2021** నుండి సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో చార్జీలు, వ్యయములు మొ॥గు॥ అదనము.<br>**డిమాండ్ నోటీసు తేది: 23-08-2021, స్వాధీనతా తేది: 11-02-2022.**<br>**విక్రయించబడునున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ: బింగి తారక్ ప్రభు గౌడ్** పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బాకారం వద్ద మొత్తం 121.50 చ॥గు॥లు లేదా 101-59 చ॥మీ॥ల విస్తీర్ణములో 3260 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుల మున్సిపల్ నెంలు. 1-7-455 & 1-7-456, (పిటిఐఎన్ నెంలు. 10901330033, 1090133004) యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 4'-6" వెడల్పు లేన్, **దక్షిణం:** 10'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** పొరుగువారి గృహము ఇంటి నెం. 1-7-457, **పడమర:** పొరుగువారి గృహము ఇంటి నెం. 1-7-454. సేల్ డాక్యుమెంట్ నెం. & తేది: 831/2020 తేది: 25-02-2020, ఎస్ఆర్ఓ: చిక్కడపల్లి, MOD నెం. & తేది: 881/2020 & తేది: 27-02-2020, ఎస్ఆర్ఓ: చిక్కడపల్లి.<br>**PROPERTY ID: BKID197339124. GOOGLE CO-ORDINATES: 17.414069, 78.501137.**<br>**స్వాధీనత రకము: భౌతికముగా, రిజర్వు ధర: రూ. 72,90,000/-, బయానా: రూ. 7,29,000/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 75,000/-** |
| 3. | **ఆర్మూర్ బ్రాంచ్: శ్రీమతి చిదుర గాయత్రి తండ్రి చిదుర రమేష్,** ఫ్లాట్ నెం. 201, విష్ణు రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్, ఇంటి నెం. 1-20-1/27, హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆర్మూర్ టౌన్ మరియు మండలం, నిజామాబాద్ జిల్లా 503224 (రుణగ్రహీత-తనఖాదారు) **ఇంకా ఇక్కడ కూడా: శ్రీమతి చిదుర గాయత్రి తండ్రి చిదుర రమేష్,** ఇంటి నెం. 10-3-263, శివాజీ నగర్, నిజామాబాద్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ రాష్ట్రం - 503001 (రుణగ్రహీత-తనఖాదారు).<br>**బకాయి మొత్తం: రూ. 37,12,471.62 + 10-07-2025** నుండి నెలసరిపై **@** 9.85% చొప్పున వడ్డీతో పాటు చార్జీలు, వ్యయములు మొ॥గు॥ అదనము.<br>**డిమాండ్ నోటీసు తేది: 11-08-2025, స్వాధీనతా తేది: 07-11-2025.**<br>**విక్రయించబడునున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ: శ్రీమతి చిదుర గాయత్రి** పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, ఆర్మూర్, హౌసింగ్ బోర్డు రోడ్డు, ఎస్.ఎస్.కె. ఫంక్షన్ హాల్ దగ్గర ప్రొక్యూర్ నెం. ఎ2/46/2010, తేది: 18-03-2011, ఆర్మూర్ మున్సిపాలిటీ కమిషనర్ ద్వారా హైదరాబాద్‌లో విడుదల చేయబడింది, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ వారి ఫైల్ నెం. 11154/2010/హెచ్ తేది 21-01-2011 ద్వారా అనుమతి మంజూరు చేయబడింది, సర్వే నెం. 407 లో మొత్తం స్థలం ఏరియా 1339.33 చ॥గు॥లు లేదా 1119.81 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన నివాస అపార్ట్‌మెంట్‌లో 1130 చ॥అ॥లు లేదా 125.55 చ॥గు॥లు లేదా 104.97 చ॥మీ॥ల విస్తీర్ణంలో, కామన్ ఏరియాలు, కామన్ సౌకర్యాలు, కారిడార్, బాల్కనీ, కామన్ మెట్ల మార్గం, కార్ పార్కింగ్ మరియు జనరేటర్ సౌకర్యం మొదలైన వాటాతో సహా "విష్ణు రెసిడెన్సీ"లోని రెండవ అంతస్తులోని ఆర్‌సిసి రూఫ్ నివాస ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** రోడ్డు & ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం మరియు 8'-0" వెడల్పు కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 202, **పడమర:** ఖాళీ ప్రదేశం మరియు రోడ్డు.<br>**విష్ణు రెసిడెన్సీ లోని భూమి మరియు సరిహద్దులు:** ఆర్మూర్ మున్సిపాలిటీ, నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ పట్టణం మరియు మం॥, హౌసింగ్ బోర్డు రోడ్డు, ఎస్ఎస్‌కె ఫంక్షన్ హాల్ దగ్గర సర్వే నెం. 407 లో మొత్తం స్థలం ఏరియా 1339.33 చ॥గు॥లు లేదా 1119.81 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన విష్ణు రెసిడెన్సీ, నివాస భవనము యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** 40'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 30'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** రాం రెడ్డి ఓబుల్ రెడ్డి మరియు రామయ్య ల యొక్క ప్లాట్లు, **పడమర:** 40'-0" వెడల్పు రోడ్డు.<br>సేల్ డాక్యుమెంట్ నెం. & తేది: 1589/2024 తేది: 09-02-2024, ఎస్ఆర్ఓ: ఆర్మూర్, MOD నెం. & తేది: 1736/2024 & తేది: 04-03-2024, ఎస్ఆర్ఓ: ఆర్మూర్.<br>**PROPERTY ID: BKID308271461. GOOGLE CO-ORDINATES: 18.793027, 78.294607.**<br>**స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 38,25,000/-, బయానా: రూ. 3,82,500/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-.** |
| 4. | **కొంపల్లి బ్రాంచ్: శ్రీమతి ఫాతిమా తబస్సుమ్ భర్త శ్రీ షేక్ వాజిద్,** ఇంటి నెం. 17-1-178/92, దరాబ్‌జంగ్ కాలనీ, మాదన్నపేట్, సైదాబాద్, హైదరాబాద్ - 500059 (రుణగ్రహీత - తనఖాదారు), **శ్రీ అబ్దుల్ రజాక్ మొహమ్మద్ భర్త ఇక్బాల్ మొహమ్మద్,** ఇంటి నెం. 17-1-180/3, సలార్ ఇ ముల్క్, దరాబ్‌జంగ్ కాలనీ, మాదన్నపేట్, సైదాబాద్, హైదరాబాద్ - 500059 (హామీదారు).<br>**బకాయి మొత్తం: రూ. 15,86,371.54 + 01-12-2023** నుండి నెలసరిపై **@** 10.00% చొప్పున వడ్డీతో పాటు చార్జీలు, వ్యయములు మొ॥గు॥ అదనము.<br>**డిమాండ్ నోటీసు తేది: 01-12-2023, స్వాధీనతా తేది: 18-04-2024.**<br>**విక్రయించబడునున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ: శ్రీమతి ఫాతిమా తబస్సుమ్** పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, ఈడి బజారు, వికాస్ హైస్కూల్ వెనుక, భూమి విస్తీర్ణము 68.00 చ॥గు॥లు లేదా 56.85 చ॥మీ॥లతో ఒక్కొక్క ఫ్లోర్‌లో 582 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులతో ఉన్న నివాస భూమి మరియు భవనము ఇంటి మున్సిపల్ నెం. 17-1-30/8/కె యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇంటి నెం. 17-1-30/26, **దక్షిణం:** 30'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఇంటి నెం. 17-1-30/కె/ఎ, **పడమర:** పొరుగువారి ఇల్లు. సేల్ డాక్యుమెంట్ నెం. & తేది: 4184/2015 తేది: 24-09-2015, ఎస్ఆర్ఓ: అజంపుర. MOD నెం. & తేది: 2154/2016 & తేది: 27-04-2016, ఎస్ఆర్ఓ: అజంపుర.<br>**PROPERTY ID: BKID156458985. GOOGLE CO-ORDINATES: 17.349972, 78.498111.**<br>**స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 33,02,000/-, బయానా: రూ. 3,30,200/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000/-.** |
| 5. | **లింగంపల్లి బ్రాంచ్: శ్రీమతి కొమ్మినేని నీరజ,** ఫ్లాట్ నెం: 301, అలంకృత రెసిడెన్సీ, ప్లాట్ నెం. 38, ఖానామెట్, హైదరాబాద్, తెలంగాణ - 500081, (రుణగ్రహీత-తనఖాదారు) **ఇంకా ఇక్కడ కూడా శ్రీమతి కొమ్మినేని నీరజ,** పాత నెం. 7, కొత్త నెం. 13, ఐశ్వర్య నిలయం, 3వ క్రాస్ స్ట్రీట్, ట్రస్ట్‌పురం, కోడంబక్కం, చెన్నై, తమిళనాడు -600024 (రుణగ్రహీత -తనఖాదారు) **ఇంకా ఇక్కడ కూడా శ్రీమతి కొమ్మినేని నీరజ,** ఇంటి నెం. 1-90/7/బి/194, ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, గ్రాండియోస్ 2 అపార్ట్‌మెంట్, పత్రికానగర్, మాదాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ - 500081 (రుణగ్రహీత-తనఖాదారు) **ఇంకా ఇక్కడ కూడా శ్రీమతి కొమ్మినేని నీరజ,** ఇంటి నెం. 8-69, ఫ్లాట్ నెం. 303, హరివిల్లు అపార్ట్‌మెంట&, ఎస్ఎస్ఎల్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ - 500032 (రుణగ్రహీత-తనఖాదారు), **శ్రీ రవి పరకాల,** ఇంటి నెం. 1-9-1113/5, విద్యానగర్, డి డి హాస్పిటల్ ఎదురుగా, విద్యానగర్, హైదరాబాద్, తెలంగాణ - 500044 (హామీదారు), **శ్రీ రవి పరకాల,** 14-169, ఫ్లాట్ నెం. 402, బిల్లా వైభవ్ రెసిడెన్సీ, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ - 500047 (హామీదారు).<br>**బకాయి మొత్తం: రూ. 52,34,637.06 +** ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ మరియు నెలసరిపై **30.04.2024** నుండి సాలుకు 2.00% చొప్పున అపరాధ వడ్డీతో చార్జీలు, వ్యయములు మొ॥గు॥ అదనము.<br>**డిమాండ్ నోటీసు తేది: 10-09-2024, స్వాధీనతా తేది: 31-01-2025.**<br>**విక్రయించబడునున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, జిహెచ్‌ఎంసి పరిధి క్రింద, శేరిలింగంపల్లి మం॥ మరియు సరిల్, మాదాపూర్ గ్రా॥, పత్రికానగర్, స్ట్రీట్ నెం. 9 వద్ద సర్వే నెం. 78 లోని ప్లాట్ నెం. 148డి/356 పై నిర్మించబడిన ఆవరణ ఇంటి నెం. 1-90/7/బి/194, "గ్రాండియోస్-2" అను కాంప్లెక్స్‌లో 30 చ॥గు॥లు లేదా 25.08 చ॥మీ॥ల (మొత్తం 268.33 చ॥గు॥లలోనిది) భూమి అవిభాజ్యవాటాతో కామన్ ఏరియాలు కలుపుకొని బిల్టప్ ఏరియా 1050 చ॥అ॥లతో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 102 ఆస్తి యావదాస్తి. **ఫ్లాట్ నెం. 102 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం. **మొత్తం భవనము సరిహద్దులు: ఉత్తరం:** 30'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఎపిఐఐసి యొక్క భూమి, **తూర్పు:** 30'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** పి.యశకర్ రెడ్డి యొక్క ఫ్లాట్ నెం. 148సి/335.సేల్ డీడ్ నెం.: 371/2019 తేది: 07.01.2019, ఎస్ఆర్ఓ పేరు: రంగారెడ్డి. MOD నెం. 4563/2019 & తేది: 16.03.2019, ఎస్ఆర్ఓ: రంగారెడ్డి.<br>**PROPERTY ID: BKID191392680. GOOGLE CO-ORDINATES: 17.445076, 78.380041.**<br>**స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 65,32,000/-, బయానా: రూ. 6,53,200/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 75,000/-** |
| 6. | **హైదరాబాద్ బ్రాంచ్: శ్రీ రెడ్డిమళ్ళ విజయ కుమార్ (దరఖాస్తుదారుడు),** ఫ్లాట్ నెం. 1, పడమటి భాగము, తూర్పు బాలాజీ హిల్స్, రోడ్ నెం. 3, బోడుప్పల్ గ్రామం, మేడిపల్లి మండలం, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ - 500092. **శ్రీ అరల దేవి మహా లక్ష్మి (హామీదారు),** ఇంటి నెం. 2-22-191/1, ఫ్లాట్ నెం. 117, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 302, దీపికా రెసిడెన్సీ, జయ నగర్, కెపిహెచ్‌బి ఎదురుగా, కళామందిర్ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072.<br>**బకాయి మొత్తం: రూ. 65,88,108.13 + 30-03-2021** నుండి నెలసరిపై **@** 8.60% చొప్పున వడ్డీ & **రూ. 2,64,126.67 + 31-03-2021** నుండి నెలసరిపై **@** 6.85% చొప్పున వడ్డీతో పాటు చార్జీలు, వ్యయములు మొ॥గు॥ అదనము.<br>**డిమాండ్ నోటీసు తేది: 10-11-2021, స్వాధీనతా తేది: 16-02-2022.**<br>**విక్రయించబడునున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ క్రింద, బోడుప్పల్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 201 & 202 లలో 126 చ॥గు॥లు లేదా 105.33 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 1 పడమటి భాగములోని గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తులు కలిగిన గృహము యావదాస్తి. **భవనము సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి భూమి, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఫ్లాట్ నెం. 1 తూర్పు భాగము, **పడమర:** పొరుగువారి భూమి. సేల్ డీడ్ నెం. & తేది: 10717/2019 తేది: 12.07.2019, ఎస్ఆర్ఓ పేరు: ఉప్పల్, MOD నెం. & తేది: 12549/2019 & తేది: 20.08.2019, ఎస్ఆర్ఓ: ఉప్పల్.<br>**PROPERTY ID: BKID194098997. GOOGLE CO-ORDINATES: 17.414882, 78.571766.**<br>**స్వాధీనత రకము: భౌతికముగా, రిజర్వు ధర: రూ. 63,14,000/-, బయానా: రూ. 6,31,400/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 75,000/-.** |
| 7. | **బషీర్‌బాగ్ బ్రాంచ్: శ్రీమతి ఉద్దమర్రి సవిత,** ఫ్లాట్ నెం: 1344, తూర్పు భాగం, సర్వే నెం: 188, వీవర్స్ కాలనీ, భావనా నగర్, కాప్రా గ్రా॥ & మం॥, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500062 **ఇంకా ఇక్కడ కూడా శ్రీమతి ఉద్దమర్రి సవిత,** ఇంటి నెం. 1-10-28/94, రోడ్ నెం. 2, నాగార్జున నగర్ కాలనీ, కుషాయిగూడ, ఇసిఐఎల్ పోస్ట్, కాప్రా, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500062 **ఇంకా ఇక్కడ కూడా శ్రీమతి ఉద్దమర్రి సవిత,** ఇంటి నెం. 1-10-28/199/120/301, శ్రీ లక్ష్మీనర్సింహ కాలనీ, కుషాయిగూడ, ఇసిఐఎల్ పోస్ట్, కాప్రా, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500062.<br>**బకాయి మొత్తం: రూ. 48,10,538.15 + 15-06-2025** నుండి నెలసరిపై చక్రవడ్డీతో లెక్కించని వడ్డీతో పాటు చార్జీలు, వ్యయములు మొ॥గు॥ అదనము.<br>**డిమాండ్ నోటీసు తేది: 15-07-2025, స్వాధీనతా తేది: 08-10-2025.**<br>**విక్రయించబడునున్న బ్యాంకుకు వసూలు చేయబడిన స్థిరాస్తి షెడ్యూల్: షెడ్యూల్ ఎ:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా మం॥, జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ క్రింద, కాప్రా గ్రా॥, భావన నగర్, వీవర్స్ కాలనీ వద్ద 111 చ॥గు॥లు లేదా 92.79 చ॥మీ॥ల (188 చ॥గు॥లలోనిది) విస్తీర్ణము, సర్వే నెం. 93లోని ఫ్లాట్ నెం. 1345 తూర్పు భాగములో ఆర్‌సిసి రూఫ్‌తో 900 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన నివాస గృహము యొక్క సమాన తనఖా ఆస్తి యావదాస్తి. **భవనము సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాట్ నెం. 1454/బి, **దక్షిణం:** 33' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ఫ్లాట్ నెం. 1345, **పడమర:** ఫ్లాట్ నెం. 1344 పడమటి భాగము. సేల్ డాక్యుమెంట్ నెం. & తేది: 4967/2023 తేది: 05-09-2023, ఎస్ఆర్ఓ: కాప్రా, MOD నెం. & తేది: 5406/2023 & తేది: 03-10-2023, ఎస్ఆర్ఓ: కాప్రా.<br>**PROPERTY ID: BKID305370334. GOOGLE CO-ORDINATES: 17.492889, 78.582528.**<br>**స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 55,11,000/-, బయానా: రూ. 5,51,100/-, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 50,000/-** |

**నియమ నిబంధనలు:**

1) ఆస్తి వివరముల కొరకు **https://baanknet.com** ను దర్శించండి.
2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ **https://baanknet.com/eauction-psb/x-login** ద్వారా **తేది: 28.01.2026న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు** (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఇ-వేలం నిర్వహించబడును.
3) ఆసక్తి గల బిడ్డర్లు పోర్టల్ **https://baanknet.com/eauction-psb/bidder-registration** వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి baanknet e-wallet కు డిపాజిట్ చేయవలెను.
4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలములో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడెంత నగదు కలిగియుండవలెను.
5) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను.
6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in** ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది.
7) అమ్మకము సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ **https://www.bankofindia.co.in/** లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును.
8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి.
9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు.
10) **ఇతర చట్టబద్ధమైన బకాయిలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు & స్టాంప్ డ్యూటీ మొదలైన వాటితో సహా వేలం కొనుగోలుదారులు టిడిఎస్‌ని భరించవలెను.**
11) అమ్మకము నిర్ధారణ సెక్యూరిటైజేషన్ దరఖాస్తులు ఏవైన వచ్చిన యెడల వాటి పరిష్కారమునకు లోబడి ఉంటుంది.

**గమనిక:** గెలుపొందిన బిడ్డర్లు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

తేది: 25.12.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

## బండారి లేఔట్ రాములకుంట

# పార్కులో సమస్యలు పరిష్కరిస్తా

**కొలను శ్రీనివాస్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బండారి లే ఔట్ కాలనీ లో నీ శ్రీ రాములకుంట పార్క్ లో బండారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ కమిటీ, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన మార్నింగ్ వాక్ కి నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయ కులు కొలన్ శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథి గా హాజరై పార్క్ లో నీ వాకర్స్ అందరితో ఇష్టా గోష్టి లో పాల్గొన్నారు. పార్క్ మొత్తం వాకర్స్ తో కలిసి నడిచి వాకర్స్ చెప్పిన ప్రతి సమస్య ని సావధానం గా విని పార్క్ లోని మొత్తం సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తా అని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమం లో బండారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ కమిటీ తరుపున వాకర్స్ యొక్క సమస్య ల పై వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు టేకులు ప్రవీణ్ రెడ్డి, బండారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసు బాబు, పితాని శ్రీనివాస్, హరి బాబు, బాలాజీ, మాజీ ఎయిర్ ఫోర్స్ అధికారి ప్రసాద్, బండారి లే ఔట్ కాలనీ అసోసి యేషన్ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు .

## నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు

**కాప్రా, డిసెంబర్ 25 (నినాదం ) :** భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి ఉత్సవాల్లో భాగంగా మహనీయుడు జయంతి ఉత్సవాలు నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొమ్మ గళ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు రవి నాయక్, కంటెస్టెంట్ కార్పొరేటర్ అనిత పద్మారెడ్డి, మల్కా ప్రకాష్, మల్లెల నర్సింగరావు, పోతగని గోపాల్ గౌడ్, బెక్కరి రవీందర్ రెడ్డి, రాగిరి మోహన్ రెడ్డి, కాటేపల్లి రవీందర్ రెడ్డి, చిల్లా అశోక్, అభిషేక్ గౌడ్, దయానంద్ గౌడ్, పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, మంజులవాని, పెంట రమేష్, చంద్రమౌళి, రాజిరెడ్డి, శేఖర్ రెడ్డి, ఆనందకుమార్, సురేదర్ స్వామి, బాలక ృష?, శ్రీనివాస్ యాదవ్, క ృష? గౌడ్, శేఖర్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్, భాస్కర్, నాగరాజు, వెంకటేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## షిరిడి హిల్స్లో శాశ్వత ప్రాతిపదికన

# డ్రైనేజీ పనులు చేపడతాం

**కార్పొరేటర్ రావుల శేషగిరి**

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం డివిజన్ షిర్డీహిల్స్ లో డ్రైనేజీ సమస్య పై కాలనీ వాసులతో డివిజన్ కార్పొరేటర్, బిజెపి నేత రావుల శేషగిరి చర్చించారు. అనంతమైన మాట్లాడుతూ షిరిడి హిల్స్లో శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ నిర్మాణం చేపడతామని కార్పొరేటర్ ప్రజలకు భరోసా ఇచ్చారు.





## కూరాకుల పుల్లయ్యకు నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్

**ఖమ్మం, డిసెంబర్ 25(నినాదం):** మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం సోదరుడు కూరాకుల పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన గురువారం నాడు వారి స్వగ్రామం వి. వెంకటాయపాలెంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమాలలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతోపాటు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొన్నారు. కూరాకుల పుల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కూరాకుల పుల్లయ్య గారు లేని లోటు సోదరుడు నాగభూషణం గారికి, కుటుంబానికి తీరని లోటు అని, ఆ బాధ ఏమిటో స్వయంగా నేను అనుభవిస్తున్నానని విచారం వ్యక్తం చేశారు. వారు యాదవ సంఘానికి చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి తుషాకుల లింగయ్య, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్, మాజీ ఎంపీపీ బండి సత్యం యాదవ్, మూడుముంతల గంగరాజు పొదిలి యాదగిరి, లక్ష్మీ నరసింహారావు, జంగాల ఉపేందర్ యాదవ్ ఎర్రబోయిన చిన్న వెంకటయ్య యాదవ్, చిత్తారి పుల్లయ్య యాదవ్ వాకదాని కొండలరావు, మురళి యాదవ్ తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాకు కేటిఆర్ రాక



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 25 (నినాదం):** ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులకు సన్మాన కార్యక్రమంలో పాల్గొనేందు కు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి రానున్నట్లు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందిన సందర్భంగా నాగర్ కర్నూల్ అచ్చంపేట నియోజకవర్గలకు సంబంధించిన బి ఆర్ ఎస్ పార్టీ కినూతనంగా ఎన్నికైన సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ఈనెల 28 ఆదివారం ఉదయం 11 గంటలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నట్లు మర్రి జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు సర్పంచుల సన్మాన కార్యక్రమం కొల్లాపూర్ చౌరస్తా వద్దనున్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభి మానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు..!

### మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ

**పాలేరు డిసెంబర్ 25 (నినాదం):** నేలకొండపల్లి మండలంలోని కోనాయిగూడెం డేవిడ్ రాజు (వడ్లమూడి వెంకటేశ్వర్లు) చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలులో పాల్గొన్న మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రేమ కరుణ త్యాగం సౌభ్రా తృతీయము వంటి విలువలను ప్రపంచానికి బోధించిన ఏసుక్రీస్తు సందేశం ప్రతి మనసును వెలిగించాలి ఈ పవిత్ర పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందం శాంతి ఐక్యత నింపాలని ఆంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమంలో,పాల్గొన్నవారు, (ఉపసర్పంచ్ వడ్లమూడి నరసయ్య ) వార్డు సభ్యురాలు చెరుకుపల్లి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## బిసిటియు క్యాలెండర్‌ని ఆవిష్కరించిన మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం):** బిసిటియు క్యాలెండర్ ను పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు షబ్బీర్ అలీ ,నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తాలు నూతన సంవత్సర బిసిటియు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిసిటియు చేపడుతున్న కార్యక్రమాలను అభినందిస్తూ, నూతన సంవత్సరం లో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, రాష్ట్ర సలహాదారులు రమణ స్వామి, ఎ. మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## 27న నూతన జిపి పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం

### హాజరుకానున్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క

**ఆర్మూర్, డిసెంబర్ 25 (నినాదం):** జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో విజయం సాధించిన స్థానిక జిపి పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటిపల్లి నగేష్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన జీపీ నూతన సభ్యులు ఈనెల 27న ఆర్మూర్ పట్టణంలో గల క్షత్రియ కళ్యాణ మండపంలో జరిగే సన్మాన కార్యక్రమానికి ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సమక్షంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి నూతన జిపి పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు

### పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

### జనవరి 18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం):** భారతదేశంలో అప్రకటిత ఎమర్జె న్సీ అమలవు తుందని ఎన్డీఏ ప్రభు త్వం ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలి పారు. నిన్నటి వరకు స్వదేశ పౌరు లపైనే మావోయిస్టుల పేరుతో యు ద్ధం చేసిన బిజెపి ఇప్పుడు ప్రభు త్వానికి వ్యతిరేకంగా మాట్లా డుతు న్న వారిని అరెస్టులు చేస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కా ర్యవర్గ సమావేశం స్థానిక గిరిప్ర సాద్ భవన్లో పగడాల మల్లేష్ అధ్య క్షతన జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మతం, కులం పేరుతో దేశ ప్రజలను విభ జిస్తూ రాముడి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ దేశాన్ని ఒక సంక్లిష్ట స్థితికి తీసుకెళ్లేందుకు బిజెపి ప్రయ త్నిస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థను బిజెపి విధానాలు తీవ్రంగా దెబ్బ తీశాయని పెరుగుతున్న ఆర్థిక అం తరాలు దేశ భవిష్యత్తుకు పెనుము ప్పుగా మారనున్నాయని ఆయన తెలిపారు. దేశ సంపదను ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడుతున్న బిజెపి అర్బన్ నక్సల్స్ పేరుతో తనను ప్ర శ్నించే వారిని నిర్బంధాలకు గురి చేసి జైళ్లలో పెట్టాలని ప్రయత్నిస్తు న్న క్రమంలోనే ఇన్నయ్య అరెస్టు జరిగిందన్నారు. ఇటువంటి అరెస్టు లను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజల ను సమీకరించి పోరాటం చేస్తామని కూనంనేని హెచ్చరించారు. బిజెపి అనుకూలురైన సంపన్న వర్గాల కో సం కీలక నిర్ణయాలు తీసుకుంటుం దని ఆయన తెలిపారు. కమ్యూ నిస్టుల పట్ల కక్షపూరిత వైఖరిని అ వలంభిస్తుందన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట కా ర్యాచరణతో ముందుకెళ్తామని కూనంనేని తెలిపారు. పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 26న వాడ వాడలా నిర్వహించా లని ఆయన తెలిపారు. ఉత్సహ పూరిత వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవాలను జరపడంతో పాటు శతాబ్ది ఉత్సవ సందేశాన్ని ప్రతి ఒ క్కరికి చేరవేయాలన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే చారిత్రిక సభకు ఐదు లక్షల మంది హాజరు కానున్నారని కూనంనేని తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను నేటి తరా నికి తెలియజేసే రీతిలో ఊరూవా డ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిం చాలని గ్రామగ్రామానికి, ఇంటింటికి శతాబ్ది ఉత్సవ ముగింపు సమాచా రాన్ని చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. 40 దేశాల నుంచి ప్ర తినిధులు సౌహార్ధ సందేశాలు ఇ చ్చేందుకు వస్తున్నారని దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రాతిని థ్యం వహిస్తూ అన్ని రాష్ట్రాల నుం చి ప్రతినిధులు హాజరుకానున్నార ని ఆయన తెలిపారు. ఈ చారిత్రిక ఉత్సవ బాధ్యతను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీ స్వీకరించడం -అభినందనీయమని అదే రీతిలో ఏర్పాట్లు జరగాలని ఆయన కోరా రు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హే మంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిష న్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపి ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేం దర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ రేషన్ కార్డులను వెంటనే అందించాలి

### మంత్రి ఉత్తమ్కుమారెడ్డికి వినతి పత్రం

**పాలేరు డిసెంబర్ 25 (నినాదం):** పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులను వెంటనే అందించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి ని మోటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు కోరారు.కోదాడ లో గురువారం జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు ఆధ్వర్యంలో మంత్రి ని కలిసి వివిధ సమస్యల పై వినతి పత్రం అందించారు.కొంత మంది కి రేషన్ కార్డులు మంజూరైనప్పటికీ రేషన్ ఇవ్వటం లేదని ఫిర్యాదు చేశారు.గ్రామాలలో కార్డులకు ఈ-కేవైసీ లేకపోవటం వలన కార్డుదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులే ఈ-కేవైసీ ని చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు కూడ అందించేందుకు చర్యలు తీసుకోవాలని, కోరారు.ఆయన తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





# ఎవరెస్టు శిఖరమంత మహోన్నతం

### తరతరాలకు ఆదర్శం వాజ్‌పేయి జీవితం..

### బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి

### జేష్ఠ కార్యకర్తలకు ఘన సన్మానం

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం):** మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, దివంగత నేత అటల్ బిహారీ వా జ్పాయ్ ఎవరెస్టు శిఖరమంత మహోన్నత వ్యక్తి అని, ఆయన జీవి తం తరతరాలకు ఆదర్శంగా నిలి చిందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధా కర్ రెడ్డి అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల నిర్వహణలో భాగంగా వాజ్పేయి శత జయంతి ఉత్సవాల ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మం దడపు ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ హాల్లో గురువారం బిజెపి జేష్ఠ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి ఖమ్మం జి ల్లాలో 107 మంది కార్యకర్తలను గుర్తించి వారిని ఆహ్వానించి కమిటీ మెమెంటోలు అందజేసి శాలువా లు కప్పి ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అ ధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వ రరావు అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ భారత దేశ చరిత్రను తిరగ రాసిన మహా శక్తి అని కొనియాడారు. తన రాజకీయ జీవితంలో ప్రతిపక్షమైన ప్పటికీ, పాలకపక్షమైనప్పటికీ దేశ ప్రయోజనాలే లక్ష్యంగా వాజ్పేయి రాజకీయ జీవితాన్ని ప్రజలకు అం కితం చేసిన రాజనీతిజ్ఞుడని ఆయ న అన్నారు. దేశానికి రక్షకుడుగా నిలిచి అనేక సంస్కరణలతో పరి పాలన సాగించారన్నారు. వాజ్పే యిని ఆదర్శంగా తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీ తన పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో కుటుంబ పాలనతో ప్రజలు విసిగి పోయారని, కొన్ని రాష్ట్రాలలో అదే వరవడి సాగు తుందన్నారు. సుపరిపాలన ధ్యే యంగా, అచంచల విశ్వాసంతో ముందుకు సాగిపోతున్న ప్రధాన మంత్రి మోడీని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఫోర్ ట్వంటీ హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా వంచ నకు పాల్పడుతుందన్నారు. నేడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు కమర్షియల్ పార్టీలుగా మారాయని పొంగులేటి ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు, ప్రముఖ కవి, రచయిత, నంది అవార్డు గ్రహీత అయ్యగారు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వాజ్పే యి మజాతశత్రువుగా చరిత్రలో నిలిచారన్నారు.ఆయన జీవితం నైతిక విలువలకు నిలువెత్తు ప్రతి రూపమని అన్నారు. ఉత్సవ కమి టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద డపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ శత జయంతి ఉత్సవాలను నేటి నుండి ఏడాది పాటు కొనసా గిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోశాధికారి, ఉపా ధ్యక్షులు వడ్లమూడి సురేష్, మ ల్లెంపాటి రమేష్, గుత్తా వెంకటే శ్వరరావు, సభ్యులు కట్ట వైదేహి, నాయుడు రాఘవరావు, సిద్ధారెడ్డి సుబ్బారెడ్డి, భూక్య బాలాజీ తది తరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తనయుడు యుగంధర్



**ఖమ్మం, డిసెంబర్ 25(నినాదం):** ఖమ్మం నగరంలో జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ పాల్గొని వారి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఖమ్మం నగరంలోని 12వ డివిజన్ వరదయ్య నగర్ లో మాజీ డిపిఓ దివంగత కృష్ణ ఫర్ నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తనయుడు యుగంధర్ పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలోనివాసం కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ గోరంట్ల రమేష్, ఫరీద్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అనేక సాంకేతిక విప్లవం సాధించిన వాజ్‌పేయి





**పాలేరు డిసెంబర్ 25 (నినాదం):** దేశంలో ప్రధానమంత్రి గా అనేక సాంకేతిక విప్లవాలు సాధించిన ఘనత ఒక్క వాజ్పేయ్ కు దక్కుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. నేలకొండపల్లి,మండల కేంద్రంలో గురువారం భారత మాజీ ప్రధాని వాజ్పేయ్ జయంతి ని ఘనంగా నిర్వహించారు.తొలుత ఆయన చిత్రపటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసి స్వీట్లు ను పంపిణీ చేశారు.పార్టీ సినియర్ నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అధికారంలో చేతిలో ఉన్నప్పటికీ వినయం వీడని గొప్ప నాయకుడు అన్నారు.దేశంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత అయన కు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, ఉపాధ్యాక్షుడు పురాణం దివాకర్.కొండా హర్షవర్ధన్, గెల్లా చక్రపాణి,కందరబోయిన గోపి.ఎలిగేటి, గిరి, దేశబోయిన, వేణుబాబు,జోగుపర్తి నారాయణ,బ్రహ్మవరపు ఉదయ్,రాజపుత్ర సాయి, బీ.నాగరాజు,జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి ఫూలే విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

### జిల్లా అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం నరాల సుధాకర్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం):** నిజామాబాద్ నగరంలో హనుమాన్ జంక్షన్ లో గల మహనీయుల పార్క్ లో నిన్న బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థాపించిన సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం అయిందని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన మహారధులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా విగ్రహ ఏర్పాటుకు తమ వంతు సహకారం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఉండి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సావిత్రిబాయి పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి బీసీలందరూ పెద్ద ఎత్తున రావడం చూస్తే బీసీ ఉద్యమం బలపడిందని చెప్పకనే చెప్పినట్టు అయిందని అన్నారు. బీసీలందరూ ఏకతాటిపై ఉన్నామని నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క బీసీ కుల పెద్దలకు, అదే విధంగా బీసీ కుల సంఘ నాయకులకు, సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు అని రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్సా ఆంజనేయులు అన్నారు. నిజామాబాద్ నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఈ విలేకరుల సమావేశంలో నరాల సుధాకర్ తో పాటు బుస్స ఆంజనేయులు పోల్కం గంగాకిషన్, దర్శనం దేవేందర్, కరిపె రవీందర్, కొయ్యాడ శంకర్, మాడవీడి వినోద్, శ్రీలత చంద్రకాంత్ రమణ స్వామి చంద్రమోహన్ తోట రాజశేఖర్ బాలన్న తదితరులు పాల్గొన్నారు.



## రజకులు సమాజంలో రాజకీయంగా ఎదగాలి

### జిల్లా రజక ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు చింతకుంట శంకర్

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం) :** రజకులు సమాజంలో రాజకీయంగా ఎదగాలని జిల్లా రజక ఐక్యవేదిక అధ్యక్షుడు చింతకుంట శంకర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని భూపన్పల్లి లో గల దీపక్ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికలలో రజకులు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా ఎన్నికైన శుభ సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గానికి చెందిన రజకులు చైతన్యం పొంది, రాజకీయంగా ఎదగాలన్నారు.అదేవిధంగా రజకులు రాజ్యాంగం ప్రసాదించిన రాజకీయ పదవుల్లో ఉన్నంతగా రాణించాలని, ప్రజల మెప్పు పొందాలని కోరారు.అనంతరం సర్పంచిగా గెలుపొందిన నాగపూర్ సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ గా గెలుపొందిన అన్సన్ పల్లి గంగాధర్, కృష్ణ, బాలయ్య, అన్నపూర్ణ, నరేష్, వార్డ్ సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రజక నాయకులు భరత్, చంద్రం, సాయిలు, కిషన్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి జీవితం నేటి తరానికి ఆదర్శం

### టూకే రన్‌లో వాసుదేవరావు, దుద్దుకూరి, మందడపు






**ఖమ్మం ప్రతినిధి,డిసెంబర్ 25 (నినాదం):** మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. శత జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నుండి జిల్లా పరిషత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు టూకేర న్ నిర్వహించారు. వాసుదేవరావు, దుద్దుకూరి పచ్చ జెండా ఊపి టూ కేరన్ కార్యక్రమాన్నిప్రారంభించారు. ఈ రెండు కిలోమీటర్ల పరుగులో విద్యార్థులు, పలువురు నగర ప్ర ముఖులు, ఉత్సవ కమిటీ సభ్యు లు, సమరసతా వేదిక సభ్యులు బిజెపితో పాటు ఆ పార్టీ పలు శా ఖలకు చెందిన కార్యకర్తలు ఈ కా ర్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ వా జ్పేయి జీవితం నైతిక విలువలకు నిజాయితీకి కట్టుబడి తన రాజకీ య జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు. దేశ ప్రయోజనాలే ధ్యేయంగా, సమాజ అభివృద్ధే ల క్ష్యంగా వాజ్పాయ్ తన రాజకీయ జీవితాన్ని చివరి వరకు కొనసాగిం చారన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి ఉన్నత ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకే ఈ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత ఆయ న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధిలో పాలు పం చుకోవాలని వారు కోరారు. ఈ కా ర్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షు లు నెల్లూరు కోటేశ్వరరావు, వాజ్పా య్ శతజయంతి ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, గుత్తా వెంకటేశ్వరరావు, కోశాధికారి మల్లెంపాటి రమేష్, సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి కీసర జైపా ల్ రెడ్డి, భారత కిసాన్ సంగు అధ్య క్షులు పగడవరపు శ్రీనివాస్, టేబు ల్ టెన్నిస్ కోచ్ మూర్తి, పోతుల చంద్రశేఖర్, తవిడబోయిన కృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనం తు ఉపేందర్ గౌడ్, బిజెపి జిల్లామా జీ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశే ఖర్, వెంకటనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

**వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ**

**రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన**

**వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర.. యుగపురుషుడు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**అమరావతి, డిసెంబర్ 25 (నినాదం):** దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజపేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని సీఎం వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. ఈరోజు ఒక చరిత్ర.. ఒక యుగ పురుషుడు పుట్టిన రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం నాడు అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ.. శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు. దేశంలో యాంటీ కాంగ్రెస్ కోసం పని చేసిన నేతలు వాజ్‌పేయి, ఆ తర్వాత ఎన్టీఆర్ మాత్రమే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూలిస్తే.. అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయి, అద్వానీ మాత్రమే అని గుర్తుచేశారు. నేషనల్ ఫ్రంట్ పెట్టి చైర్మన్‌గా వాజ్‌పేయికు సహకరించిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. డిసెంబర్ 25న గ్వాలియర్‌లో సామాన్య కుటుంబంలో వాజ్‌పేయి పుట్టారని.. జనసంఘ్ బీజేపీ నుంచి 10 సార్లు ఎంపీ, రెండు సార్లు రాజ్యసభకు ఎంపిక అయ్యారని తెలిపారు. మంచి వక్తతో పాటు, అద్భుతమైన కవి, మానవతావాది వాజ్‌పేయి అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడు తాను చాలా సన్నిహితంగా ఉన్నానని.. అటల్ పని చేసే ఆలోచనలు బాగా తెలిసిన వ్యక్తిని తానే అని తెలిపారు. విమానాల గురించి అడిగితే వెంటనే అనుమతులు ఇచ్చారని.. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు హైదరాబాద్‌లో వచ్చిందంటే అటల్ జీ కారణమన్నారు. దేశంలో లక్షా 46వేల కిలో మీటర్లు జాతీయ రహదారుల నిర్మాణం ప్రపంచంలో ఎక్కడా లేదన్నారు. ఆరోజు అణు పరీక్షలు చేస్తే డబ్బులు ఇవ్వమని అమెరికా ఆంక్షలు పెడితే.. తనకు దేశం ముఖ్యమని అణుపరీక్షలు చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని వెల్లడించారు. నాడు వాజ్‌పేయి కార్గిల్ యుద్ధం.. నేడు మోదీ ఆపరేషన్ సింధూర్ చరిత్రలో మిగిలి పోతాయన్నారు. దేశం జోలికి వస్తే ఖబడ్దార్ అని నిరూపించిన నాయకులు వాజ్‌పేయి, నరేంద్ర మోదీ అని పేర్కొన్నారు. కొంతమంది నాయకులు శాశ్వతంగా స్ఫూర్తిని ఇస్తారని..... దేశం కోసం బతుకుతారని, దేశం కోసం ఆలోచిస్తారన్నారు. మరికొంత మంది నాయకులు మాత్రం స్వార్థం కోసమే ఆలోచిస్తారని.... స్వార్థం కోసమే పని చేస్తారని విమర్శించారు. ఈ భారతదేశం ఉన్నంత కాలం భారతీయుల గుండెల్లో ఉండే వ్యక్తి వాజ్‌పేయి అని స్పష్టం చేశారు. అందుకే అమరావతిలో విగ్రహం, స్మృతి వనం పెట్టుకున్నామని వివరించారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎన్డీఏ, వాజ్‌పేయి చేసిన సేవలు గుర్తుండిపోయేలా ఎన్డీఏ ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుందని వెల్లడించారు. ప్రపంచంలో భారత్ దేశం 11వ స్థానంలో ఉంటే... మోదీ సారథ్యంలో నాలుగో స్థానానికి తెచ్చారని. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో నెంబర్ వన్ దేశంగా తయారు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ సత్తా, ఆ శక్తి నరేంద్ర మోదీకి ఉందన్నారు. ఆరోజు వాజ్‌పేయి, ఎన్టీఆర్.. దేశం కోసం ఆలోచించారని, తెలుగు జాతి కోసం ఆలోచన చేశారని.. నేడు మోదీ, తాను కలిసి దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపే బాధ్యత తీసుకుంటున్నామని తెలిపారు. అమరావతిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని.. ఇంకా గేర్ పెంచుతామన్నారు. ఐటీకి సంబంధించి సైబరాబాద్‌లో హైటెక్ సిటీని ఓపెన్ చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. నేడు అమరావతిలో క్వాంటమ్ బిల్డింగ్‌ను త్వరలోనే ఓపెన్ చేసుకోబోతున్నామని చెప్పారు. అమరావతి, పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, అభివృద్ధికి మోదీ పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉన్న ఏపీ.. ఇప్పుడు తిరిగి కోలుకుని, నిలబడే పరిస్థితికి వచ్చామన్నారు. వాజ్‌పేయి చేసిన అభివృద్ధి, చూపిన దారి, స్ఫూర్తి, పీపీపీ ద్వారా సంపదను సృష్టించారని.. ఇప్పుడు ఏమి తెలియని నాయకులు పీపీపీ గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మెరుగైన సేవలు అందించాలన్నా.. సంపద సృష్టించాలన్నా.. ఉద్యోగాలు కల్పించాలన్నా.. పీపీపీ మోడల్ కరెక్ట్ అని అందరూ చూశామన్నారు. కొంతమంది అబద్ధాల ప్రచారం చేయడమే కాకుండా.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం అయితే జైలులో పెడతామనే నాయకులు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద, ఆనందం, ఆరోగ్యం.. ఈ మూడు ప్రతిఒక్కరికీ అందించే దిశగా ముందుకు పోతున్నామని స్పష్టం చేశారు. ఆనాడు వాజ్‌పేయి, ఎన్టీఆర్ స్ఫూర్తి.. ఇప్పుడు తమకు పూర్తిగా సహకారం అందించే వ్యక్తి నరేంద్రమోదీ అని చెప్పుకొచ్చారు. ఈ స్ఫూర్తిని ఇంటింటికీ తీసుకు వెళ్లే బాధ్యత తీసుకోవాలని కూటమి నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.

# కేంద్రమంత్రికు చంద్రబాబు అల్పాహార విందు

**అమరావతి, డిసెంబర్ 25 (నినాదం):** వాజిపేయ్ విగ్రహావిష్కరణకు వచ్చిన కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సిఎం చంద్రబాబు అల్పాహార విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ గురువారం ఉదయం చేరుకున్నారు. తన నివాసానికి రావాల్సిందిన కేంద్రమంత్రిని సీఎం ఆహ్వానించారు. ఈ మేరకు ఉదయం సీఎం నివాసానికి చేరుకున్ని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం ఇరువురు కలిసి అమరావతికి బయలుదేరి వెళ్లారు. రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో మాజీ ప్రధాని వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని సీఎం, కేంద్రమంత్రి ఆవిష్కరించారు. అక్కడే వాజ్‌పేయి స్మృతి వనం ఏర్పాటుకు ప్రభుత్వం భూమిని కేటాయించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈరోజుతో అటల్ మోదీ సుపరిపాలన యాత్ర ముగియనుంది. బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో ఈనెల 11 న ధర్మవరంలో ఈ యాత్ర ప్రారంభమైంది. ఇందులో భాగంగా రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో సుపరిపాలన యాత్ర ద్వారా వాజ్‌పేయి విగ్రహాలను నేతలు ఆవిష్కరించారు. వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా నేడు 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన పేరుతో ఏర్పాటు చేసిన స్మృతి వనాన్ని ప్రారంభించారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పీవీఎన్ మాధవ్ కలిసి వాజ్‌పేయ్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## తిరుమల కొండకు పోటెత్తిన భక్తులు

**దర్శనానికి 30 గంటల సమయం**



**తిరుమల, డిసెంబర్ 25 (నినాదం):** తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. వరుస సెలవుల నేపథ్యంలో శ్రీవారిని దర్శించుకునేందుకు జనం భారీగా తరలివచ్చారు. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు భక్తులతో నిండిపోయాయి. శిలాతోరణం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద సర్వదర్శనం (ఎస్ఎస్‌డీ) టోకెన్ల కోసం రద్దీ నెలకొంది. కోటా పూర్తికావడంతో అధిక సంఖ్యలో భక్తులు టోకెన్ల కోసం ఒక్కసారిగా ఎగబడటంతో విధుల్లో ఉన్న పోలీసు, తితిదే సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పరిస్థితి అదుపు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. టోకెన్ల కోటా పూర్తయిందని తితిదే సిబ్బంది ప్రకటించడంతో.. భక్తులు తిరుమలకు పయనమయ్యారు. మరో వైపు తిరుమలకు వెళ్లేందుకు భక్తులు సొంత వాహనాల్లో తరలి రావటంతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ అమాంతం పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీకి కొంత సమయం పడుతోంది. అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరడంతో రద్దీని నియంత్రిస్తున్నారు.

## పిన్నెల్లి సోదకులకు 7 వరకు రిమాండ్ పొడిగింపు

**వర్చువల్‌గా విచారించిన న్యాయమూర్తి**

**పల్నాడు, డిసెంబర్ 25 (నినాదం):** జంట హత్యల కేసులో వైసీపీ నేతలు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి జనవరి 7 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు జారీ చేశారు. గురువారం నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న వీరిని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంత్ వర్చువల్‌గా విచారించారు. అనంతరం వారి రిమాండ్‌ను పొడిగించారు. 025 మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావులు దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యలపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఉన్నారు. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ పిన్నెల్లి సోదరులు హైకోర్టును ఆశ్రయించారు. అందుకు హైకోర్టు నిరాకరించింది. దీనిని సవాల్ చేస్తూ.. వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వీరి ముందస్తు బెయిల్‌పై కోర్టులో విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఇరువైపులా వాదోపవాదాలు జరిగాయి. అనంతరం పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయేందుకు సుప్రీం కోర్టు రెండు వారాల గడువు విధించింది. డిసెంబర్ 11న చివరి రోజు కావడంతో.. ఆ రోజు మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో లొంగిపోయారు. అనంతరం వారికి న్యాయమూర్తి రిమాండ్ విధించారు. దాంతో వారిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ రిమాండ్ నేటితో అంటే డిసెంబర్ 25తో ముగియనుంది. దాంతో వారిని వర్చువల్‌గా కోర్టులో హాజరుపరిచారు. దీంతో మరో 14 రోజుల పాటు వారికి కోర్టు రిమాండ్ విధించింది.

# గిరిజన విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల విడుదల

**అమరావతి, డిసెంబర్ 25 (నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గిరిజన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు విడుదల చేసింది ప్రభుత్వం. దీనిపై రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విషయంలో గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను ఇప్పటికే కూటమి ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పుడు తాజాగా 2025–26 విద్యా సంవత్సరంలో ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం రూ.100.93 కోట్లు విడుదల చేశామని.. దీని ద్వారా 59,297 మంది విద్యార్థులకు ఖలబ్ది చేకూరేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ పక్రియ ద్వారా గిరిజన విద్యార్థుల విద్య నిలకడగా, సానుకూలంగా, సంతృప్తికరంగా, భయం లేకుండా కొనసాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పష్టం చేశారు.

## శ్రీశైలం టోల్ గేటు వద్ద మద్యం, మాంసం పట్టివేత

**శ్రీశైలం, డిసెంబర్ 25 (నినాదం):** కొంతమంది దుర్మార్గులు పరమ పవిత్రమైన శ్రీశైల పుణ్యక్షేత్ర పరిధిలో తప్పుడు పనులు చేయడానికి సిద్ధమయ్యారు. భారీగా మాంసం, మద్యాన్ని క్షేత్ర పరిధిలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. టోల్ గేట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు పట్టుకున్నారు. శ్రీశైలం టోల్ గేట్ వద్ద చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రెండు వందల కేజీల మాంసాహారం పట్టుబడింది. చికెన్, మటన్‌తో పాటు మద్యం కూడా పట్టుబడింది. కొందరు స్థానికులు వీటిని క్షేత్ర పరిధిలోకి తీసుకెలుతుండగా సెక్యూరిటీ సిబ్బందికి పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మద్యం, మాంసంతో పట్టుబడిన బైకులను సెక్యూరిటీ అధికారులు స్టేషనుకు తరలించారు.

## ఆకలిబాధ తట్టుకోలేక ఆత్మహత్యాయత్నం

**గొంతు కోసుకున్న వక్తికి ఆస్పత్రిలో చికిత్స**

**నెల్లూరు, డిసెంబర్ 25 (నినాదం):** సరైన తిండి లేక ఎంతో మంది అల్లాడిపోతున్నారు. పేదరికంలో మగ్గిపోతూ తినడానికి తిండి కూడా దొరక్క బాధపడుతున్న వారు చాలా మందే ఉన్నారు. అన్నం దొరక్క పోతే ఆ ఆకలి బాధ వర్ణనాతీతమనే చెప్పుకోవాలి. ఆకలి బాధతో ఓ వ్యక్తి చేసిన పని తెలిస్తే బాధపడ కుండా ఉండలేరు. నెల్లూరు జిల్లాలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. కనకమహల్ సెంటర్‌లో ఆకలి బాధని భరించలేక ఓ వ్యక్తి కత్తితో గొంతు కోసుకున్న ఘటన తీవ్ర కలకలం రేపింది. బాధితుడు అమీర్ వల్లిగా గుర్తించారు. గుంటూరు జిల్లా వడ్డేశ్వరం వాసి అయిన అమీర్ వల్లి.... ఉపాధి కోసం మూడు రోజుల క్రితం నెల్లూరు వచ్చాడు. అయితే మూడు రోజు నుంచి కూలీ పనులు దొరక్క పోవడంతో ఇబ్బంది పడ్డాడు. చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో ఆకలికి అలమటించిపోయాడు. కూలి పనులు దొరక్కపోవడంతో మనస్థాపానికి గురైన అతడు కఠిన నిర్ణయం తీసుకున్నాడు. ఆకలి బాధతో తన గొంతు తానే కత్తి కోసుకున్నాడు. స్థానికులు ఇచ్చి సమాచారంతో హుటాహుటిన అక్కడకు చేరుకున్న పోలీసులు,రక్తస్రావం అవుతున్న అమీర్ వల్లిని వెంటనే జీజీహెచ్‌కు తరలించారు. ప్రస్తుతం అమీర్ వల్లికి ఆస్పత్రిలో చికిత్స అందజేస్తున్నారు. అయితే ఆకలి బాధతో ఇలాంటి దారుణానికి పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనంగా మారింది.

# ఆదర్శ రాజకీయవేత్త అటల్‌జీ

**వాజ్‌పేయ్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం**

**విగ్రహావిష్కరణ సభలో బిజెపి అధ్యక్షుడు మాధవ్**



**అమరావతి, డిసెంబర్ 25 (నినాదం):** దివంగత మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి ఆహార్యం, రూపం, గొప్ప వ్యక్తిత్వం, అన్నీ ఆదర్శప్రాయమని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. 1942లో స్వతంత్ర సేనానిగా ఆయన ప్రయాణం మొదలైందని ప్రస్తావించారు. దేశంలో కొత్త రాజకీయ సాంస్కృతిక చైతన్యం తేవాలని వాజ్‌పేయి పని చేశారని పేర్కొన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీతో కలిసి అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ప్రజల కోసం పోరాటాలు చేసి వాజ్‌పేయి జైలుకు కూడా వెళ్లారని తెలిపారు. పార్లమెంట్‌లో అడుగుపెట్టి తొలి ప్రసంగంలోనే అందరినీ ఆకట్టుకున్నారని చెప్పుకొచ్చారు. అటల్ – మోదీ సుపరిపాలన యాత్ర ముగింపు సభ గురువారం వెంకటపాలెం వద్ద నిర్వహించారు. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, నారాయణ, సత్యకుమార్ యాదవ్, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ ప్రసంగించారు .'వాజ్‌పేయి జయంతిని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించారు. ఏపీ రాజధాని అమరావతిని ఆదర్శ రాజధానిగా నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. అటువంటి అమరావతిలో వాజ్‌పేయ్ తొలి విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు ధన్యవాదాలు. 13 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణకు చంద్రబాబు, కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లు రావడంతో ఈ కార్యక్రమానికి మరింత వన్నెవచ్చింది. చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్ ఇద్దరూ నాలుగు సార్లు సీఎంగా ఉండటం విశేషం. కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, కూటమి పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ తరలి రావడం ఆనందంగా ఉంది. ఈ విగ్రహ ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా మంత్రి నారాయణ సహకరించారు. నేను చిన్ననాటి నుంచి వాజ్‌పేయిను చూసే అదృష్టం కలిగింది. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా నేడు ఆయన శతజయంతిని నిర్వహించడం ఆనందం కలిగించిందన్నారు. ప్రతి జిల్లాలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని తెలియజేశాం. ఈ కార్యక్రమాల గురించి చంద్రబాబుకు చెప్పగానే.. సంతోషం వ్యక్తం చేసి.. పూర్తిగా సహకారం అందించారు. కూటమి పార్టీల నేతలంతా భాగస్వామ్యం కావాలని టెలిఫోన్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశాలు ఇచ్చారు. వాజ్‌పేయి విగ్రహాల ఆవిష్కరణ, యాత్రలకు సహకారం అందించాలని చెప్పిన సీఎం చంద్రబాబుకు నా ధన్యవాదాలు. అమరా వతిలో మేమే ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చంద్రబాబు ఆరోజే మాకు చెప్పారు' అని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్.'మేము వాజ్‌పేయి విగ్రహంతో పాటు, స్మృతి వనం ఏర్పాటు చేయాలని కోరగానే సీఎం అంగీకరించారు. సచివాలయం, అసెంబ్లీకి వెళ్లే ఉద్యోగులు, పాలకులు అందరూ వాజ్‌పేయిను స్మరిస్తూ వెళ్లే విధంగా వెంకటపాలెం కూడలిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేశారు. సుపరిపాలన కేంద్రాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని సీఎంను కోరుతున్నాం. రాజకీయాల్లోకి రావాలన్నా, ప్రజాప్రతినిధి కావాలన్నా.. ఈ కేంద్రం ద్వారా విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆనాడు నెహ్రూ కూడా భావి భారత ప్రధానిగా వాజ్‌పేయిను అభివర్ణించారు. ఇందిరా ఎమ్మర్జెన్సీ రోజుల్లో 19 నెలలు జైలులో ఉండి పోరాటం చేశారు. దేశంలో కాంగ్రెస్ యేతర పక్షాలను ఏకం చేసి అధికారంలోకి తీసుకువచ్చారు. దేశంలో మహాత్మాగాంధీ చెప్పిన విధంగా, అంత్యోదయ, సర్వోదయ పేరుతో చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకున్నారు' అని పీవీఎన్ మాధవ్ తెలిపారు.'విలువలతో కూడిన రాజకీయాలు చేయాలనే ఐదు అంశాలతో ఈ కమలం గుర్తును ఏర్పాటు చేశారు. రెండు సీట్లే వచ్చినా... నిరాశ పడకుండా వాజ్‌పేయి, అద్వానీ కలిసి అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగారు. 1996లో 160 సీట్లతో బీజేపీ అతి పెద్ద పార్టీగా నిలిచింది. అనేక పార్టీలను కలుపుకుని ప్రధాని అయిన వాజ్‌పేయి13 రోజుల్లో దిగిపోయారు. 1998లో ప్రధానిగా ఉన్న సమయంలో ఒక్క ఓటుతో పదవిని వదిలి, విలువలను కాపాడారు. 1999లో పూర్తిస్థాయి ప్రధానిగా దేశం దశ దిశను మార్చారు. అనేక ఆదర్శవంతమైన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించారు. వాజ్‌పేయి స్ఫూర్తితో మోదీ అద్భుతమైన పాలన చేస్తున్నారు. కూటమిపై నమ్మకంతో ప్రజలు అధికారం కట్టబెట్టారు. ఆ నమ్మకం నిలబెట్టుకునేలా రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుంది. అటల్ – మోదీ సుపరిపాల యాత్రను డిసెంబరు 11వ తేదీన ధర్మవరంలో ప్రారంభించి, నేడు ముగింపు సభ చేసుకుంటున్నాం. ఎక్కువగా విగ్రహాలు పెట్టకుండా జిల్లాకు ఒక వాజ్‌పేయి విగ్రహం పెట్టి ఆయన స్ఫూర్తిని ప్రజలకు తెలియజేశాం. వాజ్‌పేయి చూపిన ఆదర్శవంతమైన రాజకీయాల గురించి నేటి తరం, భవిష్యత్ తరాలు తెలుసుకోవాలి. అని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ శోభ

**చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు**

**మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక**

**హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు**

**విజయవాడలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు**

**పులివెందుల చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న జగన్, కుటుంబ సభ్యులు**



**హైదరాబాద్/విజయవాడ, డిసెంబర్ 25 (నినాదం):** క్రిస్మస్ వేడుకలను తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు తెలుగు రాష్ట్రాల్లోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. పులివెందుల చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వైఎస్ జగన్ తన కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సతీమణి భారతి, తల్లి విజయమ్మ ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అలాగే మెదక్ చర్చిలో ఏటా ప్రత్యేక ప్రార్థనలు జరుగుతాయి. గురువారం ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకున్నాయి. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. ఇకపోతే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేడుకలు వైభవంగా సాగాయి. విజయవాడ గుణదల మేరీమాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా ఉంది. క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. చర్చిలన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలతో సందడిగా మారాయి. ఈ వేడుకలు జిల్లాలో శాంతి, సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చర్చి లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. ఏసు క్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో పిల్లల సందడి చర్చికి మరింత శోభను తీసుకువచ్చింది. పేదలకు ఆహార పంపిణీ, అవసరమైన వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలను కూడా చర్చి ఆధ్వర్యంలో చేపట్టనున్నారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చ్‌లలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చ్‌లలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్ఐ, సీయోను, పెంతెకొస్తు చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులందరికీ క్రిస్టమస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## భీమవరం డిఎస్పీ జయసూర్యపై బదిలీ వేటు

**అమరావతి, డిసెంబర్ 25 (నినాదం):** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ ఆర్.జి.జయసూర్యపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. జయసూర్యను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. భీమవరం నూతన డీఎస్పీగా రఘువీర్‌విష్ణు నియమితులయ్యారు. భీమవరం సబ్ డివిజన్ పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని పలువురు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి తెచ్చారు. కొందరి పట్ల పక్షపాతం చూపిస్తున్నారని, కూటమి నేతల పేర్లు వాడుతున్నారని వివరించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పవన్.. ఎస్పీ అద్నాన్ నయీం అస్మికి ఫోన్ చేసి మాట్లాడారు. డీఎస్పీపై వెంటనే తనకు నివేదిక పంపాలని కోరారు. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదనే విషయాన్ని సిబ్బందికి తెలియజేయాలన్నారు. భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణలను హోంమంత్రికి, డీజీపీకి తెలియజేయాలని తన కార్యాలయ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ జయసూర్యను ప్రభుత్వం బదిలీ చేసింది.

## జగన్ జన్మదిన వేడుకల్లో అత్యుత్సాహం

**జంతుబలులు చేసిన వారిపై కేసులు నమోదు**

**అనంతపురం, డిసెంబర్ 25 (నినాదం):** జగన్ పుట్టిన రోజు వేడుకలలో అత్యుత్సాహం ప్రదర్శించిన వైసీపీ కార్యకర్తలు చిక్కుల్లో పడుతున్నారు. జగన్ ఫ్లెక్సీలకు పొట్టేళ్లను బలి ఇచ్చి, రక్తాభిషేకం చేసినవారిపై కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. అరెస్టులు కొనసాగుతున్నాయి. వేట కొడవళ్లు పట్టుకుని నృత్యాలు చేయడం, మూగ జీవాలను బలి ఇవ్వడం, 'రప్పా.. రప్పా..' అని రెచ్చగొట్టే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలకు పాల్పడినవారిని పోలీసులు వెతికి పట్టుకుంటున్నారు. మూడో రోజు బుధవారం ధర్మవరం పట్టణంలో తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ఆరుగురిని అరెస్టు చేసి, కదిరి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం బెయిల్‌పై వదిలిపెట్టారు. ధర్మవరం మండలం రేగాటిపల్లిలో జగన్ పుట్టిన రోజున తమను భయభ్రాంతులకు గురిచేశారని గ్రామస్థులు రూరల్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. సర్పంచ్ సురేష్ రెడ్డి, మరో ఎనిమిది మంది జగన్ ఫ్లెక్సీల వద్ద జంతు బలి ఇచ్చారని, టపాసులు పేల్చి, రప్పారప్పా నరుకుతాం అంటూ కొడవళ్లు చూపించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

# ఒకప్పటి ఐటి మ్యాన్ నేటి ఎఐ మ్యాన్

**చంద్రబాబుకు శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు**

**అమరావతి, డిసెంబర్ 25 (నినాదం):** ఒకప్పటి ఐటి మ్యాన్ నేటి ఎఐ మ్యాన్ చంద్రబాబు నాయుడు అంటూ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసలు కురిపించారు. ఎన్‌డిఎ కన్వీనర్‌గా చంద్రబాబు దార్శనికతను ప్రదర్శించారని అన్నారు. రాజధాని అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. మనందరీ ముఖ్య నేత అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహం ఆవిష్కరణకు సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొనటం ఆనందంగా ఉంది.. హిందీలో అమ్మనీ మా అంటారు కానీ మధ్యప్రదేశ్ లో మాత్రం మామా అంటూ రెండు సార్లు స్మరించుకుంటారని శివరాజ్ సింగ్ అన్నారు. అటల్ బిహారీ వాజ్ పేయి గురించి అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఆయన ప్రసంగాలు విని ఎప్పటికైనా ఈ నవ యువకుడు దేశ ప్రధాని అవుతాడని జోస్యం చెప్పారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాన్ తెలిపారు. పార్టీలు వస్తాయి పోతాయి కానీ దేశం ముఖ్యం, దేశ భక్తి ముఖ్యం అన్న నినాదం అటల్ జీ ది.. దేశ భద్రత విషయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీకి పూర్తి సహకారం వాజ్ పేయి అందించారు.. కానీ, నేను ఇందిరా మనవడు రాహుల్ గాంధీ మాత్రం భద్రత విషయంలో మోడీనీ ప్రశ్నిస్తూ ప్రత్యర్థి దేశాలకు మద్దతు ఇస్తున్నట్లుగా ఉంది.. మొదటిసారి ప్రధానిగా అవకాశం దక్కించుకున్న అటల్ జీ తన పదవినీ కాపాడుకునేందుకు రాజకీయ విలువల్ని వదలలేదని శివరాజ్ సింగ్ పేర్కొన్నారు. అయితే, రెండవ సారి ప్రధానిగా అటల్ జీ అవకాశం దక్కించుకున్న తర్వాత ఆయన చంద్రబాబుతో రాజకీయ సంబంధాలే కాకుండా ఆత్మీయ సంబంధం కలిగి ఉన్నాడని శివరాజ్ సింగ్ అన్నారు. అటల్ జీ– చంద్రబాబు భాగస్వామ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పరుగులు పెట్టింది.. నేడు మోడీ– చంద్రబాబు నాయకత్వంలో విభజన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది అన్నారు. చంద్రబాబు ఎన్‌డిఎ కన్వీనర్ గా విజయవంతంగా కూటమినీ నడిపిన రథ సారథి అన్నారు.



# పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి?

ఎడిటోరియల్

తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపాటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాదని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్థాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బంధు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. కెసిఆర్ కూతురుగా రాజకీయాల్లోకి వచ్చిన కవిత ఇప్పుడు తనకుతానుగా రాజకీయంగా నిలదొక్కుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె ఏమేరకు విజయం సాధిస్తారన్న చూడాలి. అయితే తెలంగాణ వేదికగా రాజకీయ పార్టీలు విన్యాసం చేస్తున్నాయి. తెలంగాణ విడివడ్డ తరవాత కూడా పెద్దగా ఆశించిన ప్రయోజనం మాత్రం నెరవేరలేదు. రాజకీయాలు వారి సౌలభ్యం కోసం మారాయి. ప్రజలు మాత్రం పావులుగా మారారు. ఈ తరహా రాజకీయాలను దూరం చేయాలంటే ప్రజలు చైతన్యం కావాలి. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

# చితికిపోతున్న చిన్నారి కలలు!

## మైనర్ల గర్భధారణ - సామాజిక అంధకారానికి నిలువుటద్దం!

దక్షిణ భారతదేశం అక్షరాస్యతలోనూ, ఐటీ రంగంలోనూ అగ్రగామిగా దూసుకుపోతున్న తరుణంలో, టీనేజ్ ప్రెగ్నెన్సీ లేదా కౌమార గర్భధారణ అనే చేదు నిజం మన పురోగతిని తీవ్రంగా ప్రశ్నిస్తోంది. కర్ణాటకలో గత మూడేళ్లలో ఏకంగా 2,320 మంది మైనర్ బాలికలు గర్భవతులు కావడం, అందులో ఈ ఏడాది అక్టోబర్ నాటికే 749 కేసులు నమోదు కావడం కేవలం గణాంకాలు మాత్రమే కాదు, అవి వేల సంఖ్యలో బాలికల భవిష్యత్తు ఛిద్రమైపోతుందనడానికి సజీవ సాక్ష్యాలు. ఇది కేవలం కర్ణాటకకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా ఈ పరిస్థితి ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ అనూహ్య పెరుగుదల వెనుక ఉన్న సామాజిక కారణాలు, సాంకేతికత దుర్వినియోగం మరియు విద్యా వ్యవస్థలోని లోపాలను నిశితంగా పరిశీలిస్తే భయానక వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి.



### డిజిటల్ మాయాజాలం మరియు ఆకర్షణల సుడిగుండం

ప్రస్తుత ఆధునిక యుగంలో స్మార్ట్‌ఫోన్ మరియు ఇంటర్నెట్ లభ్యత ప్రతి ఒక్కరి అరచేతిలోకి చేరింది. అయితే సరైన అవగాహన లేని మైనర్ల చేతిలో ఇది ఒక వినాశకర ఆయుధంగా మారుతోంది. సోషల్ మీడియాలో నిరంతరం ప్రసారమయ్యే అసభ్యకరమైన రీల్స్, లైంగిక ప్రేరేపిత వెబ్ సిరీస్‌లు మరియు సినిమాల ప్రభావంతో తెలియని వయసులో బాలికలు శారీరక ఆకర్షణలకు లోనవుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుంటున్న అకతాయి యువకులు మరియు మోసగాళ్లు ప్రేమ పేరుతో మైనర్లకు వల వేసి ట్రాప్ చేస్తున్నారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు, చట్టం ప్రకారం మైనర్ల అంగీకారానికి విలువ లేదని తెలియని అమాయకత్వం వారి జీవితాలను బలి తీసుకుంటున్నాయి. పరస్పర అంగీకారం అనే ముసుగులో జరుగుతున్న ఈ లైంగిక చర్యలు చివరకు ఆ బాలికలు కౌమార దశలోనే మాతృత్వాన్ని భరించాల్సిన దుస్థితికి దారితీస్తున్నాయి. డిజిటల్ యుగంలో ఆకర్షణలకు లోనవుతున్న మైనర్లను రక్షించడంలో అటు తల్లిదండ్రులు, ఇటు సమాజం ఘోరంగా విఫలమవుతున్నాయి.

### వ్యవస్థల నిర్లక్ష్యం మరియు హాస్టల్ బాత్రూమ్‌లలో ప్రసవాలు

ఇటీవల కర్ణాటకలోని యాదగిరి, శివమొగ్గ జిల్లాల్లో జరిగిన సంఘటనలు సభ్య సమాజాన్ని ఉలిక్కిపడేలా చేశాయి. ఒక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బాలిక హాస్టల్ బాత్రూమ్‌లో బిడ్డకు జన్మనివ్వడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలిచింది. తొమ్మిది నెలల పాటు గర్భంతో ఉన్న బాలిక శరీరంలో వచ్చే మార్పులను గానీ, ఆమె ఎదుర్కొంటున్న మానసిక క్షోభను గానీ వార్డెన్లు లేదా ఉపాధ్యాయులు గుర్తించలేకపోవడం వ్యవస్థాగత వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ఇది కేవలం పర్యవేక్షణ లోపాన్ని మాత్రమే కాకుండా, బాలికలకు తమ సొంత ఆరోగ్యం మరియు రక్షణపై ఉన్న అవగాహన రాహిత్యాన్ని కూడా సూచిస్తోంది. లైంగిక విద్యను మన సమాజంలో ఇప్పటికీ ఒక నిషిద్ధ అంశంగా భావించడం వల్ల, ఆపదలో ఉన్న బాలికలు తమ సమస్యను ఎవరికీ చెప్పుకోలేక మౌనంగా ఉండిపోతున్నారు. ఈ మౌనమే చివరకు ప్రాణాపాయ స్థితిలో రహస్య ప్రసవాలకు దారితీస్తోంది.

### ఆరోగ్య విపత్తు మరియు శిశు మరణాల ముప్పు

టీనేజ్ ప్రెగ్నెన్సీ అనేది కేవలం ఒక సామాజిక కళంకం మాత్రమే కాదు, ఇది అత్యంత తీవ్రమైన ఆరోగ్య సంక్షోభం కూడా. మైనర్ల శరీరం ప్రసవానికి అవసరమైన పూర్తిస్థాయి ఎదుగుదలను కలిగి ఉండదు. ఈ చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల ప్రసూతి మరణాల ముప్పు పెరగడంతో పాటు, బాధితుల్లో తీవ్రమైన రక్తహీనత సంభవిస్తుంది. వీరికి పుట్టే శిశువులు కూడా తరచుగా తక్కువ బరువుతో లేదా పోషకాహార లోపంతో జన్మిస్తారు, ఇది ఒక బలహీనమైన తరాన్ని సృష్టించే ప్రమాదం ఉంది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే గర్భధారణలు ఆ బాలికల విద్యావకాశాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. పాఠశాల చదువు మధ్యలో ఆగిపోవడంతో వారు ఆర్థికంగా ఇతరులపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడి పేదరికంలో మగ్గిపోతున్నారు.

### చట్టపరమైన సవాళ్లు మరియు సామాజిక రాజీ ధోరణి

పోక్సో చట్టం కింద మైనర్లతో లైంగిక సంబంధం పెట్టుకోవడం అత్యంత కఠినమైన నేరం అయినప్పటికీ, చాలా కేసుల్లో నిందితులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారు. దీనికి ప్రధాన కారణం సమాజంలో పరువు పోతుందనే భయం. సామాజిక బహిష్కరణకు గురవుతామనే ఆందోళనతో బాధితురాలి కుటుంబ సభ్యులు నిందితులతో ప్రాథమిక దశలోనే రాజీ పడుతున్నారు. ఈ రాజీ ధోరణి నేరగాళ్లకు వరంలా మారి మరిన్ని అరాచకాలు జరగడానికి ప్రేరణనిస్తోంది. ప్రభుత్వాలు బాధితులకు ఆర్థిక సాయం, బీమా వంటి పథకాలు అందిస్తున్నప్పటికీ, ఆ అమ్మాయిలు కోల్పోయిన బాల్యాన్ని, గౌరవాన్ని తిరిగి తీసుకురాలేవు. చట్టాలు పకడ్బందీగా అమలు కాకపోవడం మరియు సాక్ష్యాధారాల లోపం వల్ల బాధితులకు న్యాయం జరగడం గగనంగా మారుతోంది.

### సమిష్టి బాధ్యత, పరిష్కార మార్గాలు

ఈ పెను విపత్తును అరికట్టాలంటే కేవలం చట్టాలు లేదా ప్రభుత్వ పథకాలు మాత్రమే సరిపోవు. ప్రతి గ్రామం మరియు పట్టణ స్థాయిలో సమగ్రమైన మార్పు రావాలి. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నప్పటి నుంచే లైంగిక వేధింపుల పట్ల మరియు శరీరంలో వచ్చే మార్పుల పట్ల శాస్త్రీయమైన అవగాహన కల్పించాలి. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారి మానసిక స్థితిని గమనిస్తూ ఉండాలి. స్మార్ట్‌ఫోన్ వినియోగంపై పరిమితులు విధించడంతో పాటు డిజిటల్ అక్షరాస్యతను పెంచాలి. అంగన్‌వాడీ మరియు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా ఉంచాలి. సమాజం కూడా బాధితులను హేళన చేయకుండా వారికి పునరావాసం కల్పించడంలో తోడ్పడాలి. మైనర్ బాలికలు తల్లి కావడం అంటే ఆ దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడినట్లేనని గుర్తించి, ఈ నిశ్శబ్ద విపత్తును రూపుమాపడానికి ప్రతి పౌరుడు సమిష్టిగా పోరాడాలి.



వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



# బోల్తాపడ్డ విహారయాత్ర స్కూల్ బస్సు

## స్వల్ప గాయాలతో బయటపడ్డ విద్యార్థులు

**జడ్చర్ల, డిసెంబర్ 25 (నినాదం):** మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ వద్ద స్కూల్ బస్సు బోల్తా పడింది. పలువురు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా మరికల్ లోని మణికంఠ జూనియర్ కాలేజీకి చెందిన బస్సు విహారయాత్రకు వెళుతుండగా బోల్తా పడింది. హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్లేందుకు కాలేజీకి చెందిన బస్సులో ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో బాలా నగర్ వద్ద హైదరాబాద్-బెంగళూరు హైవేపై ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో విద్యార్థులకు స్వల్ప గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# మహారాష్ట్రలో అదుపుతప్పిన కారు

## ప్రమాదంలో నలుగురు మహిళల మృతి

## మృతులను కాగజ్‌నగర్ వాసులుగా గుర్తింపు



**కాగజ్‌నగర్, డిసెంబర్ 25 (నినాదం):** క్రిస్మస్ పండగ పూట దేశంలో పెను విషాదలు చోటు చేసుకుంది. గురువారం తెల్లవారుజున కర్ణాటకలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 17 మంది మృతి చెందిన ఘటన జరిగి కొన్ని గంటలు కూడా గడవక ముందే... అటు మహారాష్ట్రలో మరో ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. వైద్యం కోసం వెళ్లి వస్తున్న వారిని మృత్యువు కబళించింది. వైద్యం నిమిత్తం మహారాష్ట్ర వెళ్లిన ఓ పేద కుటుంబం తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరంతా తెలంగాణ రాష్ట్రం కొమురం భీం జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా దేవాడ దగ్గర ఓ కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కొమురం భీం జిల్లా కాగజ్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ జాకీర్ కుటుంబ సభ్యులు, తమ బంధువులతో కలిసి వైద్యం కోసం మహారాష్ట్ర నాగపూర్‌లోని ఓ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యం చేయించుకున్న అనంతరం తిరిగి సొంతూరుకు బయలుదేరిన సమయంలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. రేవాడ సమీపంలోని ఓ బ్రిడ్జ్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వారిలో నలుగురు మహిళలు మృతి చెందారు. మృతులు సల్మా బేగం, శబ్రీమ్, ఆఫ్జా బేగం, సహారగా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో హుటాహుటిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ కుటుంబంలోని నలుగురు చనిపోవడంతో కాగజ్‌నగర్‌లో విషాదం నెలకొంది.

# కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం

## టూరిస్ట్ బస్సును ఢీకొన్న కంటెయినర్ లారీ

## మంటలు చెలరేగడంతో 17మంది బుగ్గి

## క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స

## రాష్ట్రపతి , ప్రధాని మోడీ సంతాపం



**బెంగళూరు, డిసెంబర్ 25 (నినాదం):** కర్ణాటకలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును లారీ ఢీ కొట్టడంతో బస్సులలో మంటలు చెలరేగి 17 మంది సజీవ దహనమయ్యారు. మరో మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన చిత్రదుర్గ జిల్లా జవరగుండనహళ్లి శివారులో తెల్లవారు 3 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణం వెళ్తున్న బస్సును లారీ ఢీ కొట్టింది. లారీ డ్రైవర్ సహా 17 మంది మృత్యువాత పడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 29 మంది ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను హాస్పిటల్‌కు తరలించారు. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ లారీ ఢీకొట్టింది. లారీ.. డివైడర్‌ను దాటి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 17 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయ రహదారి-48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నారు. చిత్రదుర్గ, తుమకూరు జిల్లాల పరిధిలోని అధికార యంత్రాంగం ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి అతివేగం, పొగమంచు కారణమని భావిస్తున్నారు. బస్సుతో పాటు కంటెయినర్ లారీకి కూడా మంటలు వ్యాపించాయి. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్, కో డ్రైవర్ అందులోంచి దూకి తప్పించుకున్నారు. మరికొందరు ప్రయాణికులు అద్దాలను పగులగొట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. వారిలో గగన, రక్షిత అనే యువతులు ఉన్నారు. తమ స్నేహితురాలు రష్మి కనిపించడం లేదని వారు కన్నీరుమున్నీరయ్యారు. ప్రయాణికుల్లో కొంతమందికి గాయాలు కావడంతో వారిని సిరా, హిరాయూరు ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

ప్రయాణికుల్లో కొందరి పేర్లను అధికారులు గుర్తించారు. ఆ వివరాల ప్రకారం.. బస్సులో మంజునాథ్, సంధ్య, శశాంక్, దిలీప్, ప్రీతీశ్వరన్, వి బిందు, కె కవిత, అనిరుధ్ బెనర్జీ, అమృత, కల్పన, ప్రజాపతి, ఎం శశికాంత్, విజయ్ భండారీ, నవ్య, అభిషేక్, హెచ్.కిరణ్‌పాల్, ఎం.కీర్తన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పీఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించనున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది.

# ప్రమాద బస్సు వెంటే మరో బస్సు

## ప్రమాద బస్సును స్వల్పంగా ఢీకొని పక్కకు జరిగిన బస్సు

## తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ స్కూల్ విద్యార్థులు

**బెంగళూరు, డిసెంబర్ 25 (నినాదం):** కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పలు కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదం నుంచి 40 మందికి పైగా స్కూల్ విద్యార్థులు త్రుటిలో తప్పించు కున్నట్లు తాజాగా తెలిసింది. ఈ విషయాన్ని పోలీసు అధికారులు వెల్లడించారు. టి.దర్శహళ్లి నుంచి దండేలికి వెళ్తున్న ఓ టూర్ బస్సు.. ప్రమాదానికి గురైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు సమాంతరంగా ప్రయాణించింది. ఈ టూర్ బస్సులో 42 మంది విద్యార్థులు ఉన్నారు. ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొనడంతో ఆ ప్రమాద ధాటికి స్కూల్ బస్సు కూడా అదుపు తప్పింది. ఈక్రమంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సును వెనక నుంచి ఢీకొట్టి రోడ్డు పక్కకు జారింది. అయితే, పిల్లల బస్సుకు ఎలాంటి ప్రమాదం జరగలేదని ఐజీపీ రవికాంతేగౌడ వెల్లడించారు. విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సు డ్రైవర్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసినట్లు తెలిపారు. ఘటనపై బస్సు డ్రైవర్ మాట్లాడుతూ.. 'డివైడర్‌కు మరోవైపున ప్రయాణిస్తున్న లారీ ఒక్కసారిగా తాను వెళ్తున్న రోడ్డు పైకి దూసుకొచ్చింది. లారీ ఢీకొట్టబోతోందని అర్థమై బస్సును కంట్రోల్ చేసేందుకు ప్రయత్నించా. కానీ అప్పటికే ప్రమాదం జరిగింది. ప్రమాదం ధాటికి మా బస్సు పక్కనే వెళ్తోన్న మరో వాహనాన్ని కూడా తాకింది. అయితే ఆ వాహనం ఏంటో నేను చూడలేకపోయా. అతివేగం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుంది' అని ట్రావెల్స్ బస్సు డ్రైవర్ వివరించారు. చిత్రదుర్గ జిల్లాలోని జాతీయరహదారి-48పై గోర్లత్తు క్రాస్ వద్ద గురువారం వేకువజామున 2.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బెంగళూరు నుంచి గోకర్ణ వెళ్తున్న సీబర్డ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటెయినర్ లారీ ఢీకొట్టింది. బస్సు డీజిల్ ట్యాంక్‌కు మంటలు అంటుకోవడంతో ప్రమాదం జరిగింది.



# బిగ్ అలర్ట్..

## గుండెపోటు వచ్చే 30 రోజుల ముందు శరీరంలో కనిపించే లక్షణాలు ఇవే..

ప్రస్తుత కాలంలో చిన్న వయస్సులోనే చాలా మంది గుండెపోటుతో చనిపోతున్నారు. ఒకప్పుడు ఈ సైలెంట్ కిల్లర్ ప్రమాదం వృద్ధులలోనే కనిపించేది.. ఇటీవలి కాలంలో, యువత, పిల్లలు కూడా గుండెపోటుకు గురవుతున్నారు.





ఈ ప్రాణాంతక వ్యాధిని నివారించడానికి, మన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఎందుకంటే గుండెపోటు లక్షణాలు అది రావడానికి కొన్ని నెలల ముందు మన శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. ఇటీవల, చాలా మంది గుండెపోటు కారణంగా చిన్న వయస్సులోనే ప్రాణాలు కోల్పోతున్నారు. కానీ ఈ గుండెపోటు ప్రమాదవశాత్తు జరగదు. మన శరీరం గుండెపోటు గురించి ఒక నెల ముందుగానే కొన్ని సూచనలను ఇస్తుంది. ఇటీవలి కాలంలో, అనారోగ్యకరమైన జీవనశైలి, చెడు ఆహారం కారణంగా గుండె జబ్బులు పెరుగుతున్నాయి. మన పరిసరాల్లో గుండెపోటు కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గతంలో, వృద్ధులలో గుండెపోటు సర్వసాధారణం. కానీ నేడు ఇది ప్రతి ఒక్కరిలోనూ సర్వసాధారణంగా మారడం భయాందోళన కలిగిస్తోంది.

చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించడం చాలా అరుదు. కానీ ఇటీవలి కాలంలో యువకులు, పిల్లలు కూడా గుండెపోటుతో మరణిస్తున్నారు. దీన్ని నివారించడానికి, మన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఎందుకంటే గుండెపోటు రావడానికి కొన్ని నెలల ముందు నుంచే మన శరీరంలో గుండెపోటు లక్షణాలు కనిపించడం ప్రారంభిస్తాయి. వాటిని సకాలంలో గుర్తించడం వల్ల ప్రాణాలను కాపాడవచ్చు. కాబట్టి నిపుణుల అభిప్రాయం ప్రకారం, గుండెపోటుకు 30 రోజుల ముందు మీ శరీరం అనుభవించే లక్షణాలు ఏంటో చూద్దాం..

**గుండెపోటుకు ముందు మన శరీరంలో కనిపించే లక్షణాలు..**

**ఛాతీ, భుజం, దవడ నొప్పి:** గుండెపోటుకు ముందు ఛాతీ నొప్పి రావచ్చు. ఇది ఛాతీ చుట్టూ ఒత్తిడి, భారంగా అనిపించవచ్చు. కొంతమందికి చేతులు, భుజాలు, దవడలో కూడా నొప్పి అనిపించవచ్చు. మీ ఛాతీ, భుజాలు లేదా దవడలో నొప్పి ఉంటే, మీరు ఈ సంకేతాలను విస్మరించకూడదు. వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

**అలసట – బలహీనత:** గుండెపోటుకు ముందు శరీరం అలసిపోయినట్లు అనిపిస్తుంది. ఎటువంటి కఠినమైన పని చేయకపోయినా, శరీరం త్వరగా అలసిపోయినట్లు అనిపించవచ్చు. ఇది పదే పదే జరిగితే, ఎట్టి పరిస్థితుల్లోనూ దీనిని విస్మరించకూడదు. వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

**తలతిరగడం – మూర్ఛపోవడం:** గుండెపోటుకు 30 రోజుల ముందు తరచుగా తలతిరగడం, కొన్నిసార్లు మూర్ఛపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. ఈ సమయంలో, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలనొప్పి, రక్త ప్రవాహం తగ్గడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**శ్వాస ఆడకపోవడం:** గుండెపోటుకు ముందు శ్వాస ఆడకపోవడం కనిపిస్తుంది. ఇది శ్వాస ఆడకపోవడం వల్ల తీవ్ర అలసట కనిపిస్తుంది. చిన్న చిన్న పనులు చేసిన తర్వాత కూడా మీకు శ్వాస ఆడకపోవడం అనిపిస్తే, అది గుండెపోటుకు సంకేతం కావచ్చు. మీ శరీరంలో అలాంటి లక్షణాలు కనిపిస్తే, మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకుని.. వారు సూచించిన విధంగా మందులు వాడాలి.. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తినాలి.

# ఆ వ్యాధిగ్రస్తులకు ఈ డ్రింక్.. అమృతంతో సమానం..



**అధిక రక్తపోటు..** దీన్ని సైలెంట్ కిల్లర్ అంటారు. ఎందుకంటే ఇది ఎలాంటి లక్షణా లను చూపకుండానే శరీరంలో పెరుకుపో తుంది. ఇది తీవ్ర రూపం దాల్చుతుంది. ఆ తర్వాత కొద్దికొద్దిగా శరీరంలోని ముఖ్యమైన గుండె, కిడ్నీలు వంటి అవయవాలను నాశనం చేస్తుంది.

దీనికి సహజ పరిష్కారం కావాలని అడుగుతే చాలా మంది నిమ్మకాయ నీటిని తాగమని సజెస్ చేస్తారు. ఎందుకంటే కొలెస్ట్రాల్‌ను నియంత్రిం చడంలో నిమ్మకాయ చాలా ప్రభావ వంతంగా పనిచేస్తుంది. అవును నిమ్మకాయలో విటమిన్ సి,యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. తర్వాత రక్తపోటు అనేది కంట్రోల్ అవుతుంది. NCBI అధ్యయనాల ప్రకారం, నిమ్మకాయ నీటిలో సిట్రిక్ యాసిడ్, విటమిన్ సి ఉంటా యి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతాయి. ఆసియన్ జర్నల్ ఆఫ్ నర్సింగ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ , నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం ఇది రక్త నాళాలను సడలించి శరీరంలో హైడ్రేషన్‌ను పెంచుతుంది. అయితే ఇది పూర్తి పరిష్కారం కాదు.. కేవలం అప్పటివరకు మాత్రమే దాన్ని కంట్రోల్ చేయగలదు.

**హైడ్రేషన్ పెంచడం:** నిమ్మకాయ నీటిని తాగడం వల్ల శరీరంలో హైడ్రేషన్‌ను పెంచుతుంది, ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి చాలా అవసరం. ఎందుకంటే ఇది ధమనులను ఆరోగ్యంగా ఉంచి.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అందువలన, ఇది గుండెపై ఒత్తిడిని తగ్గిస్తుంది. కాబట్టి మీకు అధిక రక్తపోటుతో బాధపడుతుంటే.. మీరు దీన్ని తాగవచ్చు.

# నల్లగా ఉన్నాయని లైట్ తీసుకోకండి..

## ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదలరు

నల్ల వెల్లుల్లి అనేది ఏదో ప్రత్యేకమైన రకం కాదు. సాధారణ వెల్లుల్లిని కొన్ని వారాల పాటు నిర్దిష్ట ఉష్ణోగ్రత (60–90°C) తేమ వద్ద పులియబెట్టడం ద్వారా ఇది తయారవుతుంది. ఈ ప్రక్రియలో వెల్లుల్లి రెబ్బలు నల్లగా మారుతాయి. దీని రుచి తీపిగా, ఆకృతి జెల్లీలా మెత్తగా ఉంటుంది. కేవలం రుచి కోసమే కాకుండా ఆరోగ్య పరంగా కూడా ఇది అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. .



**బ్లాక్ గార్లిక్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు:**

గుండె ఆరోగ్యానికి మేలు: నల్ల వెల్లుల్లి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

వృద్ధాప్య సమస్యలకు చెక్: ఫెర్మెంటేషన్ ప్రక్రియ వల్ల ఇందులో యాంటీ ఆక్సిడెంట్ల శాతం సాధారణ వెల్లుల్లి కంటే రెండింతలు పెరుగుతుంది. ఇవి శరీరంలోని కణాలను దెబ్బతినకుండా కాపాడటమే కాకుండా, వృద్ధాప్య ఛాయలను దరిచేరనివ్వవు.

రోగనిరోధక శక్తి పెంపు: ఇందులోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. తరచూ జలుబు, దగ్గు వంటి సమస్యలతో బాధపడేవారికి ఇది మంచి ఔషధంలా పనిచేస్తుంది.

రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణ: మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది వరం లాంటిది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బ్లడ్ షుగర్ లెవల్స్ అదుపులో ఉండేలా చూస్తుంది.

మెదడు పనితీరు మెరుగుదల: నల్ల వెల్లుల్లిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి సమస్యలను నివారించడంలో తోడ్పడతాయి. ఇది జ్ఞాపకశక్తిని కూడా మెరుగుపరుస్తుంది.

దీనిని నేరుగా కూడా తినవచ్చు ఎందుకంటే పచ్చి వెల్లుల్లిలాగా ఘాటుగా ఉండదు. సలాడ్లు, సాస్‌లు లేదా సూప్‌లలో కలిపి తీసుకోవచ్చు. బ్రెడ్ టోస్ట్‌లపై గార్నిష్‌గా వాడుకోవచ్చు. బ్లాక్ గార్లిక్ రుచికే కాదు, ఆరోగ్యానికి కూడా సూపర్‌ఫుడ్. అయితే, ఏదైనా కొత్త ఆహారాన్ని మీ డైట్‌లో చేర్చుకునే ముందు, ముఖ్యంగా గర్భిణులు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం.




## పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయడం
# ఇక చాలా ఈజీ.. ఇలా చేసేయండి



పెన్షనర్లకు పెన్షన్ నిరంతరంగా రావాలంటే ప్రతి సంవత్సరం లైఫ్ సర్టిఫికెట్ (జీవన్ ప్రమాణ్ పత్రం) సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. జీవన్ ప్రమాణ్ డిజిటల్ సిస్టమ్ ద్వారా ఇంటి నుంచే సులభంగా సబ్మిట్ చేయవచ్చు. ఫేస్ ఆథెంటికేషన్ లేదా బయోమెట్రిక్ (ఫింగర్ ప్రింట్/ఐరిస్) ద్వారా ఈ ప్రక్రియ సాధ్యమవుతుంది. బ్యాంక్ లేదా పెన్షన్ ఆఫీస్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు.

**ఆన్‌లైన్‌లో (జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా):**

అధికారిక వెబ్‌సైట్ jeevanpramaan.gov.inకు వెళ్లండి.

ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, %PPO% నంబర్, పెన్షన్ రకం, బ్యాంక్ వివరాలు ఎంటర్ చేయండి.

రీ-ఎంప్లాయ్‌మెంట్ లేదా రీ-మ్యారేజ్ వివరాలు కన్ఫర్మ్ చేయండి.

రిజిస్టర్డ్ బయోమెట్రిక్ డివైస్‌తో ఫింగర్ ప్రింట్ లేదా ఐరిస్ స్కాన్ చేయండి.

సర్టిఫికెట్ జనరేట్ అవుతుంది, SMS ద్వారా ID వస్తుంది.

UMANG యాప్ ద్వారా:

గూగుల్ ప్లే స్టోర్ నుంచి UMANG యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి.

'జీవన్ ప్రమాణ్' సెర్చ్ చేసి, 'జనరేట్ లైఫ్ సర్టిఫికెట్' సెలెక్ట్ చేయండి.

ఆధార్, PPO వివరాలు ఎంటర్ చేసి, బయోమెట్రిక్ ఆథెంటికేషన్ పూర్తి చేయండి.

DLC జనరేట్ అయి సంబంధిత అథారిటీకి పంపబడుతుంది.

ఆఫ్‌లైన్‌లో:

బ్యాంక్ బ్రాంచ్ లేదా సిటిజన్ సర్వీస్ సెంటర్ (CSC)కు వెళ్లి సబ్మిట్ చేయించుకోవచ్చు.

ఇంటి నుంచి కదలలేని వారికి ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (IPPB) డోర్‌స్టెప్ సర్వీస్ అందుబాటులో ఉంది.




# కీలక అప్‌డేట్.. పీఎం కిసాన్ 22వ విడత ఎప్పుడో తెలుసా?



**మన దేశంలోని చాలా మంది చిన్న రైతులు అధిక-నాణ్యత విత్తనాలను పొందడం నుండి అవసరమైన వ్యవసాయ సామాగ్రిని కొనుగోలు చేయడం వరకు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు.**

**ఇంకా భారీ వర్షం, వడగళ్ళు లేదా కరువు కారణంగా రైతు పంట నాశనమైతే వారి సమస్యలు మరింత తీవ్రమవుతాయి. అదేవిధంగా ప్రభుత్వం రైతులకు వివిధ రకాల ప్రయోజనకరమైన, సంక్షేమ పథకాలను నిర్వహిస్తుంది. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం అర్హతగల రైతుల కోసం నిర్వహిస్తున్న ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (PM-KISAN పథకం) ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకం 22వ విడత విడుదల కావాల్సి ఉంది.**

ఇది కూడా :
Auto News: అత్యంత ప్రజాదరణ పొందిన బైక్.. తక్కువ ధరల్లో ఎక్కువ మైలేజీ..!

**ఈసారి 22వ విడత వస్తుంది:**

ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద ఇప్పటివరకు మొత్తం 21 వాయిదాలు విడుదలయ్యాయి. ఇప్పుడు ఈ పథకంతో అనుబంధించిన రైతులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న 22వ విడత వంతు వచ్చింది. 9 కోట్లకు పైగా అర్హత కలిగిన రైతులు మునుపటి విడత, 21వ విడత ప్రయోజనాన్ని పొందారు. ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసింది కేంద్రం. మరోవైపు ఈసారి ప్రధానమంత్రి కిసాన్ యోజన 22వ విడత విడుదల కావాల్సి ఉంది. ఈ పథకం ప్రతి విడత దాదాపు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి విడుదల చేస్తుంది కేంద్రం. అందువల్ల ఈ పథకం 22వ విడత ఫిబ్రవరిలో విడుదల కావచ్చని భావిస్తున్నారు. అయితే అధికారిక సమాచారం ఇంకా రావాల్సి ఉంది. అయితే కాస్త అటు ఇటుగా అదే నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు రైతులు.

ఇది కూడా :
Electric Splendor Bike: పాత స్ప్లెండర్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోండి.. కిట్ కేవలం రూ.35,000కే.. రేంజ్ ఎంతో తెలుసా?

**ఏ రైతులు వాయిదాను పొందవచ్చు?**

ప్రధానమంత్రి కిసాన్ యోజన 22వ విడత ద్వారా లక్షలాది మంది అర్హత కలిగిన రైతులు ప్రయోజనం పొందవచ్చు. అయితే ఈ విడత పూర్తిగా అర్హత ఉన్న రైతులకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుంది. అనర్హుడైన రైతు ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటే వారిని గుర్తించి వారి పేర్లను పథకం నుండి తొలగిస్తారు. అందువల్ల అర్హులైన వ్యక్తులకు మాత్రమే ఈ పథకం ప్రయోజనాలు మంజూరు అవుతాయి.

మీరు ఈ పథకం కింద వాయిదాల ప్రయోజనాలను పొందాలనుకుంటే మీరు e-KYCని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ పథకం కింద ఇది అత్యంత ముఖ్యమైన పనిగా పరిగణిస్తారు. చబడుతుంది, ఎందుకంటే ఇది వాయిదాల ప్రయోజనాలు సరైన లబ్ధిదారులకు చేరుతున్నాయని నిర్ధారిస్తుంది. అందువల్ల, మీరు ఈ ప్రక్రియను మీ సమీపంలోని CSC కేంద్రంలో లేదా పథకం అధికారిక వెబ్‌సైట్ pmkisan.gov.inలో పూర్తి చేయవచ్చు. మీరు ఈ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత మీరు వాయిదాల ప్రయోజనాలను పొందవచ్చు.

# తెలంగాణలో ఫ్లోరోసిస్ సమస్య.. నివారణ మార్గాలు

భారతదేశంతోపాటు ప్రపంచమంతటా ఫ్లోరోసిస్ ఒక ప్రధాన ఆరోగ్య సమస్య. తాగునీటిలో ఫ్లోరైడ్ నిలువలు ఎక్కువగా ఉన్న 23 దేశాలలో భారతదేశం కూడా ఒకటి. డబ్ల్యూ హెచ్ ఓ ప్రమాణాల ప్రకారం తాగునీటిలో ఒక లీటరుకు ఒక మిల్లీగ్రామ్ కంటే ఎక్కువ ఫ్లోరైడ్ ఉండడం ఆరోగ్యానికి హానికరం. అయితే నల్గొండ లాంటి జిల్లాలలో ఫ్లోరైడ్ శాతం ఒక లీటర్ కు అత్యధికంగా ఏడు మిల్లి గ్రాములుగా ఉంది. అధిక ఫ్లోరైడ్ గల నీటిని తాగడం వల్ల ఆరు మిలియన్ల పిల్లలతో సహా 62 మిలియన్ల మంది ఫ్లోరోసిస్తో బాధపడుతున్నారని అంచనా. దేశంలోని 20 రాష్ట్రాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుజరాత్ రాజస్థాన్లోని జిల్లాలో అత్యధికంగా 70% నుండి 100% వరకు ఫ్లోరోసిస్ కు గురయ్యాయి.





తెలంగాణలో ఫ్లోరోసిస్ సమస్య: 1945లో తెలంగాణ ప్రాంతంలోని నల్గొండ జిల్లాలో ఫ్లోరైసిస్ సమస్యను గుర్తించారు. తెలంగాణలో నల్గొండ కరువు ప్రాంతం. ఇక్కడ ఫ్లోరైడ్ నిల్వలు 10 నుండి 15 పీపియంగా ఉన్నాయి. కానీ ఉండవలసిన స్థాయి కేవలం 1.5 పిపిఎం మాత్రమే. ఈ జిల్లాలోని 55 రెవెన్యూ మండలాల్లో 48 ఫ్లోరిసిస్ బారిన పడారు. ఈ ప్రాంతంలో పేదరికం నీరుద్యోగం తాండవిస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని 18 జిల్లాలకు ఈ సమస్యను కలిగి ఉన్నాయి. ఒక్క నల్గొండ జిల్లాలోనే 975 గ్రామాలు వ్యాధిని కలిగి ఉన్నాయి. జలసాధన సమితి స్థాపకుడు సత్యనారాయణ అభిప్రాయం ప్రకారం ఒక్క నల్గొండ జిల్లాలోని 3387 ఫ్లోరైసిస్ ప్రభావిత గ్రామాలు ఉన్నాయి. నల్గొండలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి పనిచేస్తుంది. భూగర్భ జలాలలో అధిక ఫ్లోరైడ్ ఉండడం వల్ల 6 00 గ్రామాలు మూడు లక్షల మంది ప్రజలు ఈ ఫ్లోరోసిస్ సమస్యతో బాధపడుతు న్నారు. నల్గొండలో 10,000 మంది వికలాంగులైనారు. స్కెల్టన్ డెంటల్ ఫ్లోర్సిస్ చికిత్స లేదని శాస్త్రవేత్తలు కూడా నిర్ధారించారు. నల్గొండ డివిజన్లోని భూగర్భ జలాలలో జీరో నుండి 15 పిపిఎం వరకు ఫ్లోరోసిస్ నిల్వలు ఉన్నాయి. చింతపల్లి మండలం నకిరేకల్, కేతేపల్లి మండలం తిప్పర్తి మునుగోడు మండలం కట్టంగూరు మండలం చిట్యాల మండలం మర్రిగూడ ప్రాంతాల్లో ఫ్లోరోసిస్ 10 పిపిఎం కంటే ఎక్కువగానే ఉంది.

**ఫ్లోరోసిస్ పరిణామాలు:** ఫ్లోరోసిస్ సమస్య వల్ల వ్యాధి దంతాలు ఎముకలపై ప్రభావం చూపుతుంది. మానసిక శారీరక సమస్యలు కూడా ఏర్పడతాయి. ఫ్లోరోసిస్ మూడు రకాలుగా ఉంటుంది ఒకటి డెంటల్ ఫ్లోరోసిస్ రెండు స్కెల్టన్ ఫ్లోరోసిస్ మూడు నాన్ స్కెల్టన్ ఫ్లోరోసిస్.

**నల్గొండ లో నీటి వనరులు:** నల్గొండ తదితర ప్రాంతాల్లో మూడు రకాల నీటి వనరులు కలిగి ఉంది ఒకటి వర్షపు నీరు, రెండు ఉపరితల, మూడు భూగర్భ జలాలు అనే మూడు రకాల నీటి వనరులను కలిగి ఉన్నాయి. వర్షపు నీరు శుభ్రంగా ఉన్నప్పటికీ దాని నిలువ చేసుకోవడం కష్టం. ఇంకుడు గుంతలు ట్యాంకులు వర్షం పడిన భూగర్భ జలాలు పెరగడానికి తోడ్పడతాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్లో ఫ్లోరైడ్ నిల్వలు 0.1 టు జీరో పాయింట్ నదులలో ఫ్లోరైడ్ 1.పి.ఎం నుండి సెవెన్ పి పి యం దాకా ఉన్నాయి. పెదవాగు, చందూరు, వాగు చెన్నకపర్తి వాగు కోడబక్షపల్లి వంటి వాగులలో తాగునీటి నిల్వలకు అవకాశాలు లేవు.

**ఫ్లోరోసిస్ నిరోధ పద్ధతులు:** ఫ్లోరైడ్ నిల్వలు తక్కువ ఉన్న నీటినే ఉపయోగించుకోవాలి. జనాభా యొక్క పోషకాహార అంతస్తుని పెంచాలి .వివిధ రకాల పద్ధతుల ద్వారా ఫ్లోరైడ్ తాగునీటి నుంచి తీసివేయాలి .నదులు కాలువల నుంచి పరిశుభ్రమైన ఫ్లోరైడ్ లేని నీటిని సప్లై చేయాలి. జిల్లాలోని పాఠశాలలు కళాశాలలో పబ్లిక్ ప్రైవేట్ ఆఫీసులలో డీప్ ఫ్లోరైడ్ తాగునీటి ప్లాంటు ఏర్పరచాలి. ఆరోగ్య శిబిరాలను తరచుగా ఏర్పరిచి ప్రజలకు సహాయాన్ని అందివ్వాలి. రసాయనాలు కాలుష్యం నుంచి భూగర్భ జలాలను రక్షించాలి.

**ఫ్లోరోసిస్ బాధితులకు ప్రభుత్వ ప్రభుత్వ సహాయం:** గత కొన్ని సంవత్సరాల నుంచి పౌర సమాజం ఒత్తిడి ఫలితంగా ఫ్లోరోసిస్ సమస్యను తగ్గించడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టారు అయినప్పటికీ ఇంకా సమస్య తీవ్రంగానే ఉంది. 2012లో హౌస్ కమిటీలో ఈ సమస్యకు 200 కోట్లు కేటాయించారు. 2009లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఫ్లోరైడ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి దాదాపుగా 60 వేల డాలర్లు గ్రాంటుగా లభించాయి. భూగర్భ జలాల డైరెక్టరేట్ ప్రకారం బోరుబావులను అధికంగా ఉపయోగించడం వల్ల ఫ్లోరోసిస్ వస్తుంది. గతంలో జిల్లాలో మంచినీటి వనరులు బావులు లేదా చెరువులు ఉండేవి. గత రెండు దశాబ్దాలుగా బోరుబావులను తవ్వడంతో నీటిలో ఫ్లోరైడ్ నిల్వలు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ సమస్యను తగ్గించడానికి ప్రభుత్వం ఎన్నో స్కీములను చేపట్టింది అయినా అవన్నీ విఫలమైపోయినాయి.

**ప్రభుత్వ చర్యలు:** మే 2007 నుండి కొత్త నీటి వనరుల ద్వారా తాగునీటిని నల్గొండ జిల్లాకు ప్రభుత్వం అందిస్తుంది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మంచినీటి సప్లై కి 600 కోట్లు మంజూరు చేశారు. జిల్లాలో రీజనల్ ఫ్లోరైడ్ నోటిఫికేషన్ ఇన్ రీసెర్చ్ సెంటర్ ను ప్రారంభించడానికి కేంద్రం 10 కోట్లు మంజూరు చేసింది. కేంద్ర నిధులను మంజూరు చేసినప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఏ సంస్థను ప్రారంభించడానికి కావలసిన చర్య తీసుకోలేదు. డిప్యూటీ డైరెక్టర్ ఎన్ఐఎన్ జిల్లా పరిపాలనలో సమన్వ యంతో ఎనిమిది ఎకరాల భూమిని ఈ సంస్థ కోసం కేటాయించారు. ఎన్ఐఎన్ అధికారులు రీసెర్చ్ సెంటర్ ను చౌటుప్పల్లో లేదా గుడిమల్కాపూర్ లో ప్రారంభించాలని భావించారు కానీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్సాహాన్ని చూపలేదు. 100 కోట్లు ప్రాజెక్టులు భాగంగా వంద పడకల ఆసుపత్రిని ఫ్లోరైసిస్ బాధితుల కోసం ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. నల్గొండ జిల్లాకు కృష్ణానది నీటిని తీసుకోవడానికి 12 బిలియన్ల రూపాయలు అవసరమని అంచనా వేసింది ప్రభుత్వం ఫ్లోరోసిస్ సమస్యను తగ్గించడానికి యుద్ధ ప్రాతిపదిక అనేక చర్యలను చేపట్టింది. ఈ తీవ్రమైన ఫ్లోరోసిస్ సమస్యను జలసాధన సమితి నల్గొండ అధ్యక్షుడు అయిన సత్యనారాయణ ప్రపంచం ముందుకు తెచ్చారు. ఈ సంస్థ నల్గొండ జిల్లాలో రక్షిత మంచినీళ్లు కోసం రెండు దశాబ్దాల నుంచి పోరాడుతూనే ఉంది. వీరు చాలా సార్లు పార్లమెంటు ముందు ధర్నాలు చేశారు .ఈ సమస్య కోసం ఇంకా ఇతర ఎన్జీవోలు కూడా కృషి చేస్తున్నారు. జలసాధన సమితి ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి ఇతర విదేశీయ స్వచ్ఛంద సంస్థలు ఈ సమస్యను తగ్గించడానికి పోరాడుతూనే ఉన్నాయి.

**పందిరి. శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ) బీఈడీ**
**ఎంసీజె (జర్నలిజం)**
**పిజిడిసిజే (జర్నలిజం)**
**ఉస్మానియా యూనివర్సిటీ.**



## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి



**కాప్రా, డిసెంబర్25 (నినాదం) :** క్రిస్మస్ సందర్భంగా బేతల్ గోస్పాల్ చర్చ్ లో క్రిస్మస్ ఉత్సవాలు పాస్టర్ సురపనేని ప్రభు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు లు పాల్గొన్నారు. వేణుగోపాల చారి మాట్లాడుతూ ఏసుక్రీస్తు జననం సర్వ మానవాళి పాపాలను కడగ డానికి దేవుని రూపంలో జన్మించిన యేసుక్రీస్తు అని, సర్వ జీవులను కూడా ప్రేమతో చూడాలని అన్నారు ఆయన ఈ ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరపనేని అనుప్, నాదెండ్ల భాస్కరరావు, శంకర్ రావు వివిధ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## పదకొండు నెల అబ్బాయి గుండె ఆపరేషన్‌కి 25000 ఆర్థిక సాయం



**మహేశ్వరం డిసెంబర్ 25 (నినాదం) :** రంగా రెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గుండె సమస్యతో బాధపడుంతున్న ఆంజనే యుల ఓ గౌడ్ అనే కుమారుడు 11 నెలల అబ్బాయి గుండె ఆపరేషన్‌కి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గారు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 25000 రూపాయలు అబ్బాయి తండ్రి ఆంజనేయులు గౌడ్ చెక్కుని మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ గారు పార్టీ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు శ్రీను నరేష్ గౌడ్ వెంకటయ్య శ్రీను లక్ష్మయ్య మహేష్ యాదయ్య పాల్గొన్నారు.

## టీం ఫోర్ బహుళ అంతస్తుల వలన రోడ్లన్నీ పాడై పోయాయి



**రాజేంద్రనగర్ డిసెంబర్ 25(నినాదం) :** టీం ఫోర్ బహుళ అంతస్తులవలన రోడ్లని పడైపోయాయి అని బి ఆర్ ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ్ల అన్నారు. గురువారం టిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆ ప్రాం తాన్ని పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వార్థ పూరిత చర్యలతో ల్యాంకో హిల్స్ రహదారిలో 132 కె.వి సబ్ స్టేషన్ నుంచి పైప్ లైన్ రోడ్డు లోని ఎల్.ఐ.సి కాలనీ వరకు బలిష్టముగా ఉన్న రహదారి మార్గాన్ని ఇష్టా రాజ్యంగా త్రవ్వకాలు చేసి మట్టికుప్పలు ఎక్కడవి అక్కడనే వదిలివేసి మురుగు నీటి డ్రైనేజ్ పారుదల పైప్ లు వేయడం జరిగిందన్నారు. అపర్ణ జీవన్ నుంచి మర్రిచెట్టి శివాలయం వరకు బుల్కాపూర్ నాలాని పునర్ నిర్మించి ఎగువ ప్రాంత వర్షపు నీరు మురుగు నీరు పారుదలకు వీలుగా సంబంధిత అధికారులు ప్రత్యేకించి హైడ్రా డిపార్ట్మెంట్ సత్వరమే చర్యలు చేపట్టి మణికొండ ప్రాంత ప్రజలను రాబోవు విపత్తుల నుండి కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో. కుంభగల్ల ధనరాజ్, బొమ్ము ఉపేం ద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమన ళిని, బాబు రావు, చెరుకూరి బాలాజీ, బిందు, బొడ్డు శ్రీధర్, దేవి ప్రియ తది తరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే చేతులమీదుగా "కార్ కేర్" సర్వీస్ సెంటర్ ప్రారంభం



**కుత్బుల్లాపూర్, డిసెంబర్25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజుల రామారం డివిజన్ మహదేవపురంలోని భారత్ పెట్రోల్ పంపు సమీపంలో నిర్వాహకులు మున్నా సింగ్, అజయ్ సింగ్, రంజిత్ సింగ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఎక్స్ప్రెస్ కార్ కేర్ సర్వీస్" సెంటర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, బోయిని మహేష్, అఖిల్, ప్రసాద్, శివ నాయక్, మోసిన్, జునైద్, ఆసిఫ్, వాహీద్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాలు గిరిజనుల మధ్య సేవ భావాలు పెంపొందించుకోవాలి



**అల్వాల్, డిసెంబర్ 25 (నినాదం) :** సమాచార భారతి సాంస్కృతిక సంఘం, తెలంగాణ ఆధ్వర్యంలో ఆనంద్ సాల్వే రచించిన "ఎ సెంచరీ ఆఫ్ సర్వీస్ షెడ్యూల్డ్ కులాలు, గిరిజనుల మధ్య ఆర్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు" అనే గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్ లోని శోభా గార్డెన్స్, మిలిటరీ డైరీ ఫార్మ్ రోడ్, జరిగింది. ఈ సందర్భంగా ఈ పుస్తకంతో పాటుగా "తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ఎస్" అనే తెలుగు పుస్తక పరిచయ కార్యక్రమం కూడా జరిగింది. తెలుగు ప్రాంతాలలో ఆర్ఎస్ ఎస్ నిర్వహించిన సామాజిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను ఈ పుస్తకం సమగ్రంగా వివరిస్తుంది. అదేవిధంగా గ్రంథం ద్వారా గత వందేళ్లుగా ఆర్ఎస్ఎస్ షెడ్యూల్డ్ కులాలు, గిరిజనుల మధ్య నిర్వహించిన సేవా కార్యక్ర మాలను సాక్ష్యాధారాలతో వివరించింది. ఈ పుస్తకాన్ని సంవిత్ ప్రకాశ్ ప్రచురించింది. ఈ కార్యక్రమానికి సమాచార భారతి అధ్యక్షులు గోపాల్ రెడ్డి ప్రస్తావన చేశారు. సమాజంలోని అన్ని వర్గాల మధ్య సమరసత, ఐక్యత పెంపొందించడంలో ఇటువంటి గ్రంథాలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్ట్ లేబర్ కమిషనర్ , వనవాసీ కల్యాణాశ్రమం అఖిల భారతీయ ఉపాధ్యక్షులు హెచ్. కె నాగు విచ్చేయగా , ప్రధానవక్తగా అఖిల భారతీయ సామాజిక సమరసత సంయోజక్ కె. శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, సంఘ సామాజిక సమరసత, విద్య, ఆరోగ్యం, స్వావలంబన వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది అని పేర్కొంటూ, ఈ గ్రంథాలు ఆర్ఎస్ఎస్ సేవా కార్యకలాపాలపై వాస్తవ ఆధారిత అవగాహనను కలిగిస్తాయని చెబుతూ, సమాజంలో ఐక్యతను బలోపేతం చేయడమే సంఘ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# అన్ని మతాలు సమానమనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, కరుణలకు ప్రతీక అని, యేసు క్రీస్తు బోధనలు మానవాళికి దారి చూపే వెలుగులాంటివని, అన్ని మతాలు సమానమనే భావ నతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగు తోందని పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ అన్నారు. గురువారం కూకట్పల్లి డివిజన్ పరిధి లోని ఆస్బెస్టాస్ కాలనీలో గల సెయింట్ పౌల్స్ యునైటెడ్ చర్చిలో క్రిస్టమస్ పర్వదిన సందర్భం గా జరిగిన క్రిస్టమస్ వేడుకలలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పాస్టర్ల తో కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణుల సమక్షంలో పాస్టర్లతో ఆరెకపూడి గాంధీకలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణ లతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని అన్నారు. అదేవిదంగా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని, చాలా పవిత్రమైన పండుగ అని తెలిపారు. పండుగను చక్కటి వాతావరణంలో శాంతియుతంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా, సంతోషకరంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజయ్ రావు, నాయి నేనీ చంద్రకాంత్ రావు, శ్రీధర్ రెడ్డి, నరేష్, కాశినాథ్ యాదవ్, మాయ రాజయ్య, బలరాజ్, స్టైలాబ్, మన్యం, శ్రీ జ్యోతి, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు



**వికారాబాద్ డిసెంబర్25 (నినాదం):** జిల్లాలోని ఆయా పట్టణాలలో, గ్రామాల్లోకి ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ్యులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఎప్పటిలాగే ఆయా పార్టీల నాయకులు పాల్గొని సంబురాలను ఆస్వాదించారు. వికారాబాద్ పట్టణంలో శాసన శభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆనంద్, తాం డూర్ లో మాజీ ఎమ్మెల్యే ఫైలెట్ రోహిత్ రెడ్డి, తదితరులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు క్రీస్తవ్యులు ఉపాస ప్రార్తనలు నిర్వహించి భక్తిని చాటుకు న్నారు. వయోబేధం లేకుండా ప్రార్థన మందిరాలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండగ సందర్భంగా ప్రార్థన మందిరాలు భక్తుల రాకతో కళల లాడాయి. మతాలకు అతీతంగా నాయకులు వేడుకల్లో పాల్గొని మాతశామరష్యాన్ని చాటారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




**నినాదం, సిద్దిపేట, కొండపాక :** వెలికట్ట గ్రామ పంచాయితీ సిబ్బంది గోషిక యాదగిరి తండ్రి గోషిక నర్సయ్య గురువారం మృతిచెందగా విషయం తెలుసుకున్న వెలికట్ట సర్పంచ్ బూర్గుల మానస సురేందర్ రావు ఐదు వేల రూపాయలు మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమ్ముల పర్శరాములు, వార్డు సభ్యులు బాబు, రవి , శ్రావణి రాజు, భాస్కర్, వజ్రమని రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ స్ఫూర్తి సమాజంలో శాంతి సద్భావనను ప్రేరేపిస్తుంది

### మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**జవహర్ నగర్, డిసెంబర్ 25 (నినాదం):** క్రిస్మస్ స్ఫూర్తి జవహర్ నగర్ లో శాంతి సామరస్యాన్ని ప్రేరేపిస్తుందని, శాంతి సామరస్యంతోనే ప్రజల మధ్య ఆప్యాయత, కరుణ, దయా గుణాలు అలవడతాయని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ సంగీత రాజశేఖర్ ఇంట్లో గురువారం జరిగిన క్రిస్టమస్ వేడుకల్లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని క్రిస్టమస్ కేకును కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినాన జవహర్ నగర్ పౌరులు ముఖ్యంగా క్రైస్తవ సమాజంలోని సోదరీ సోదరమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని శాంతి కరుణకు నిలయంగా క్రిస్మస్ పండుగ నిలుస్తుందని తెలిపారు. క్రీస్తు జీవితం పౌరులందరికీ ఆదర్శమని క్రీస్తు చూపిన సన్మార్గంలో యువత పయనించాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు బోధించిన బోధనలు క్రీస్తు సూచించిన శాంతి మార్గాలను పాటించాలని ప్రపంచ శాంతే మన అభిమతమని శాంతి సమరస్యాలతో మంచి సమాజం వెల్లి విరియాలని ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయాన్ని చేయాలనే గుణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య, బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, బిఆర్ ఎస్ నాయకులు రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, మాజీ కార్పొరేటర్ పల్లపు రవి, సుధాకర్ చారి, బిఆర్ఎస్ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి



**అల్వాల్, డిసెంబర్ 25) నినాదం):** ఆల్వాల్ సర్కిల్ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుడు భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్ పేయి గారి 101వ జయంతి ఉత్సవాలను అల్వాల్ మెయిన్ రోడ్డు మీసేవ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. అటల్ బిహారి వాజ్ పేయి జయంతి సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి సేవ చేసిన గొప్ప నాయకుడు కవి, రచయిత, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా, ఆయనకు ఆల్వాల్ భారతీయ జనతా పార్టీ తరపున ఘన నివాళులు అర్పించారు. వాజ్‌పేయి తన జీవితాన్ని దేశం, ప్రజల కోసం అంకితం చేశారు. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో పోఖ్రాన్ అణు పరీక్షలు, కార్గిల్ యుద్ధంలో దేశాన్ని విజయతీరాలకు చేర్చడం, సుపరిపాలన, సమగ్ర అభివృద్ధికి నాంది పలకడం వంటివి ఆయన నిదర్శనం. మాటలతో ప్రజలను మంత్ర ముగ్ధులను చేసే చతురత, రాజకీయ దృఢ సంకల్పం, విలువలతో కూడిన పాలన ఆయనకే సొంతం.శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి భారతదేశ ప్రధానిగా మొదటిసారి 13 రోజులు ప్రధానమంత్రిగా రెండవసారి 13 నెలల మంత్రిగా ముచ్చటగా మూడోసారి కాంగ్రెస్ ఇతర పూర్తిస్థాయి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపించారన్నారు. వాజ్ పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధం జరుగుతున్నప్పుడు అమెరికా చైనా లాంటి అగ్రదేశాలు భారత్ కి వ్యతిరేకంగా పాకిస్థాన్ ను సమర్ధిస్తున్నప్పటికీ వాజపేయి చాతృతతో అగ్రరాజ్యాలైనటువంటి అమెరికా చైనాలకు దీటైన జవాబు ఇస్తూ కార్గిల్ యుద్ధాన్ని విజయవంతం చేయడంలో తన ధీరత్వానికి ప్రదర్శించారు తన పదవీకాలంలో దేశం గర్వించేలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, జనసంఘ్ నాయకుడిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయనకు భారతరత్న పద్మశ్రీ వంటి అత్యున్నత పురస్కారాలు లభించాయి. అటల్ బిహారీ వాజ్‌పేయి గారిని 101 వజయంతోత్సవాన్ని స్మరించుకుంటూ, సుపరిపాలన దినోత్సవ సందర్భంగా పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థత, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉండటమే సుపరిపాలన లక్ష్యాలని, ఈ విలువలను పెంపొందించుకుంటూ దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయ్ 101వ జయంతి సందర్భంగా అల్వాల్ సర్కిల్లో నాగిరెడ్డి కాలనీ చౌరస్తాలో శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ ఏర్పాటుకు నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్వాల్ సర్కిల్ నాయకులు పరంకుశం మాధవ్. నిమ్మ కృష్ణారెడ్డి శేఖర్, సంతోష్ గౌడ్ వెంకటేష్ మల్లికార్జున గౌడ్ చింతల మాణిక్య రెడ్డి, మురళి క్రిష్ణ, మోయ సుజాత, శ్రీనివాస వర్మ, రామ్మోహన్ గౌడ్, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, తూప్రాన్ లక్ష్మణ్, మల్లికార్జున్ యాదవ్, రాజిరెడ్డి, ప్రదీప్,మహేష్,స్రవంతి, భరత్ చౌదరి, అనిల్, అనిల్ రాజ్,, రామ్ సింగ్, నాగి, నాగరాజు, ముఖేష్, నీలం శ్రీనివాస్, చంద్రకాంత్ చరణ్, అనిల్, రవిశంకర్, రవి, జనార్ధన్, శ్రీధర్, రాజు భాయ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కూన శ్రీశైలం గౌడ్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 25 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియో జక వర్గం లోని దేవేందర్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గురువారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద కలిసి దేవేందర్ నగర్ లో బస్తీ దావఖానా, బస్సు షెల్టర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. దేవేంద్ర నగర్ లోని ప్రజలందరూ కాయకష్టం చేస్తూ జీవనం సాగిస్తుంటారని, ఇక్కడ నిరుపేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడి ప్రజలకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడితే సరైన హాస్పిటల్ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అందుచేత దేవేంద్ర నగర్ లో నివసిస్తున్న ప్రజల కోసం బస్తీ దవాఖానాను, బస్సు షెల్టర్ ను ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. శివ సాయి హిల్స్ వారు మా కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వర్షాకాలంలో వర్షం నీరు బయటికి వెళ్ళటానికి లేక కాలనీ వీధులన్నీ మునిగిపోయి చాలా ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వారు శ్రీశైలం గౌడ్ కు వివరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దేవేందర్ నగర్ లో బస్తీ దవాఖానా, బస్ షెల్టర్ కు సంబంధించి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేపయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లేష్, పూలమ్మ, డాన్ శీను, సాయిబాబా, సంధ్యారెడ్డి, ప్రసాద్ రెడ్డి, లక్ష్మి, గణపతి, భాస్కర్, శ్రీనివాస్, నాగేష్, జహంగీర్, జేఏసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దమ్మాయిగూడ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కీసర, డిసెంబరు 25, (నినాదం) :** కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రగతి నగర్ చర్చిలో క్రిస్మస్ పండుగ ఘనంగా చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, దమ్మాయిగూడ మాజీ చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ , మాజీ కౌన్సిలర్లు, తేల శ్రీధర్, మాజీ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ సాయినాథ్ గౌడ్, యువ నాయకుడు కౌకుంట్ల రాహుల్ రెడ్డి, తదితర సీనియర్ నాయకులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం జరిగింది.

## నిస్సాయ స్థితిలో ఉన్న యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** కూడు గూడు లేక ఫుట్ పాత్ ల మీద పూరిగుడిసెల్లో నివసిస్తూ, నిస్సాయ స్థితిలో ఉన్న యాచకులకు తీవ్రమైన చలి నుండి రక్షించుకోవడానికి చేసిన సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం శేరిలింగంపల్లి డివిజన్ లింగంపల్లి ఎంఎంటీఎస్ పరిసర ప్రాంతాలలో ఫుట్ పాత్, ఫ్లైఓవర్ ల కింద నివసిస్తూ తలదాచుకుంటున్న పేదవాళ్లు చలితో తీవ్ర ఇబ్బంది పడుతున్నా సంగతి తెలుసుకున్న సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ వెంటనే వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి సేవ చేయడమే మా ట్రస్ట్ యొక్క ఏకైక లక్ష్యమని అన్నారు. గుడిసెల్లో, రోడ్లపైన చలికి తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రతి ఒక్కరికి దుప్పట్లు అందిస్తామని అన్నారు. మునుముందు మా ట్రస్ట్ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు చెపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచర్ల ఎల్లేష్, సోమయ్య యాదవ్, మహేష్ యాదవ్, కిషోర్, చంద్రశేఖర్ యాదవ్, మల్లేష్ గౌడ్, పాండు, శ్రీనివాస్ యాదవ్ పవన్, ప్రసాద్, రంగారెడ్డి పద్మ, విజయలక్ష్మి, లక్ష్మీ, మీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప మహా పడిపూజలో ఎమ్మెల్యే

**అల్వాల్, డిసెంబర్25 (నినాదం) :** మల్కాజ్‌గిరి నియోజకవర్గం, నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో పిట్టల మోహన్ రాజు ఆహ్వానం మేరకు నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి . ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు. అన్ని మతాల వారు పరస్పర గౌరవంతో కలిసి పాల్గొనడం మన దేశ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జి.కె. హనుమంత్ రావు, మురుగేష్, చిన్నా యాదవ్, కరంచంద్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, శివ గౌడ్, సాయి గౌడ్, నవీన్ రాజ్, అరవింద్, రాజేష్ గౌడ్, సుమన్ గౌడ్, సుమన్ సింగ్, కుమార్, నర్సింగ్, అరుణ్, శోభా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



### దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే
# గ్రామీణ ప్రజల ఆర్థిక అభివృద్ధి జరగాలి

**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం)**
కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో నిర్వహిస్తున్న కిసాన్ గ్రామీణ మేళా రెండవ రోజు కార్యక్రమాలు అత్యంత ఉత్సాహంగా,కొనసాగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, ఆదాయ వృద్ధి మార్గాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిసాన్ జాగరణ్ అధ్యక్షులు, మేళా నిర్వాహకులు పి. సుగుణాకర్ రావు మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎగువ మానేరు, కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టులతో నేడు ఒక'వాటర్ జంక్షన్ (జల కూడలి)గా రూపాంతరం చెందిందని తెలిపారు. సమృద్ధిగా నీటి వనరులు ఉన్న ఈ ప్రాంతంలో రైతులు కేవలం వరి పంటకే పరిమితం కాకుండా, చేపలు, రొయ్యల పెంపకం వంటి లాభసాటి రంగాల వైపు దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తులో ఇక్కడి నుంచే విదేశాలకు చేపలు, రొయ్యలు ఎగుమతి చేసే స్థాయికి రైతులు ఎదగాలని ఆకాంక్షించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఎల్. జలపతిరావు మాట్లాడుతూ,రైతులు అధిక దిగుబడులు సాధించడమే కాకుండా పంట మార్పిడి విధానాలు అనుసరించాలన్నారు. ముఖ్యంగా ఎఫ్‌పీఓలు ద్వారా సంఘటితమై, పంటల ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ బాధ్యతలను రైతులే స్వయంగా నిర్వహించినప్పుడే వ్యవసాయం లభసాటిగా మారుతుందని స్పష్టం చేశారు. ప్రముఖ వ్యవసాయ నిపుణులు, స్వామినాథన్ శిష్యులు వెంకటేశ్వర్లు




రైతాంగం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలు, వాటికి సాధ్యమైన పరిష్కార మార్గాలపై సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించి రైతులకు అంకితమిచ్చారు. జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ప్రభాకర్ గొర్రెల పెంపకం, చేపల పెంపకంలో ఉన్న లాభాలను వివరించారు. కరీంనగర్ డైరీ జనరల్ మేనేజర్ శంకర్ రెడ్డి, పాడి పరిశ్రమ రైతులకు ఎలా అండగా నిలుస్తుందో, కరీంనగర్ డైరీ పాత్రను వివరించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి, జయంతి సందర్భంగా మేళా ప్రాంగణంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎఫ్‌పీఓ అధ్యక్షులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే దేశాభివృద్ధికి మూలాధారం అని వక్తలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

## చల్ల స్వరూప రాణి హరి శంకర్ దంపతుల జన్మదిన వేడుకలు

**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం):**
నగర మాజీ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి, టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ దంపతుల జన్మదినాన్ని పురస్కరించు కొని వారి శ్రేయోభిలాషులు, అభిమానులు మధ్య వారి జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలా ఘనంగా నిర్వహించారు. మొదటగా మంకమ్మతోట లోని శ్రీ రమాసహిత




సత్యనారాయణ స్వామి ఆలయంతో పాటు, పాత బజారు లోని శివాలయం లో ప్రత్యేక పూజలుచేసిన చల్ల హరిశంకర్ దంపతులు. ఈ సందర్భంగా వేదపండితులు, వారిని ఆశీర్వదించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మార్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం, సర్కస్ గ్రౌండ్ లెజెండ్ వాకర్ అసోసియేషన్, మంకమ్మ తోట ,రాంనగర్ గౌడ సంఘం యూత్, బి గడ్డం ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.

# ఐక్యపోరాటమే సమస్యలకు పరిష్కారం

**-ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి**



**కరీంనగర్, డిసెంబర్ 25 (నినాదం):**
టీఎన్జీవోల సంఘ భవనంలో గురువారం రోజున కరీంనగర్ జిల్లా వ్యవసాయ విస్తరణాధి. కారుల సంఘం ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో నిర్వహించబడి ఏకగ్రీవంగా ముగి శాయి. ఈ ఎన్నికలకు అగ్రికల్చర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు హరికృష్ణ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షకులుగా హాజరై ఏఈఓల సమస్యలు, ఐక్యత, సంఘ పటిష్టతపై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఎన్జీవో సంఘం అన్ని అనుబంధ సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగేలా కృషి చేస్తుందని తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, సేవకులే నాయకులవుతారు. నాయకుడి కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదు. బాధ్యత తీసుకుని పనిచేస్తే మనమే నాయకులమవుతాం అని పిలుపునిచ్చారు. సంఘం అంటే సమిష్టి కలయిక అని, ఐక్యంగా ఉంటేనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగులు యస్మా, రాజద్రోహం వంటి కేసులను లెక్కచేయకుండా సకలజనుల సమ్మెలో పాల్గొన్నారని గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చిన తరువాత కూడా పీఆర్‌సీ, డీఏలు లేకపోవడం, రిటైర్ అయిన ఉద్యోగులకు హెల్త్ కార్డులు, దాచుకున్న డబ్బుల కోసం ధర్నాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటి పరిష్కారానికి ఉద్యోగులందరి ఐక్య పోరాటమే మార్గం అని, సంఘాన్ని విమర్శించడం కాదు, సంఘం కోసం మనం ఏం చేస్తున్నామన్న బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు కోశాధికారి, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, పూర్ణచందర్ రెడ్డి, సత్యం, సతీష్, శ్రీనివాస్, రాకేష్, ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో రవికుమార్ రంగు అధ్యక్షులుగా, వెంకటస్వామి కార్యదర్శి, శ్రావణ్ కుమార్ ట్రెజరర్, ఉదయ్ కుమార్ సహా అధ్యక్షులు, మహేందర్ సాయికుమార్, సుచరిత, ఉపాధ్యక్షులుగా రాజు పాల్గొన్నారు.

# కన్నులపండువగా అయ్యప్ప ఆరట్టు మహోత్సవం!

**ఆధ్యాత్మిక శోభతో పులకించిన జమ్మికుంట పురవీధులు**
**మణికంఠుని నామస్మరణతో మారు మోగిన పట్టణం**
**మనోహరంగా స్వామివారి అలంకరణలు వేషధారణలు**


**జమ్మికుంట డిసెంబర్ 25 (నినాదం):**



జమ్మికుంట పట్టణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. మణికంఠుని నామస్మరణతో పురవీధులు మారుమోగుతున్నాయి. గురువారం అత్యంత వైభవంగా అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కేరళ చెండ మేళం భక్తుల కోలాహలం తో నిండిపోయింది. ఈ శోభాయాత్రలో స్వామివారి ప్రతిరూపాలైన అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేరళ సాంప్రదాయాన్ని తలపించేలా కళాకారులు వాయిస్తున్న చెండ మేళం వాయిద్యాలు యాత్రకు ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను చేకూర్చాయి. వాయిద్యాల దరువుకు అనుగుణంగా భక్తులు అడుగులు వేస్తూ డాన్సులు భజనలు చేస్తూ ముందుకు సాగడం జరిగింది. పట్టణంలోని ఫ్లైఓవర్ సమీపంలో వందలాది మంది భక్తులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి పల్లకిని దర్శించుకునేందుకు మహిళలు, పిల్లలు, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**-కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి అడ్లూరి**



**నినాదం, డిసెంబర్ 25 బుగ్గారం:**
బుగ్గార మండలం శేకల్ల గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా పోటీ చేసి సర్పంచ్ గా గెలిచిన పరుశ రమేష్ మరియు ఉప సర్పంచ్ గా గెలిచిన నార్ల బుచ్చయ్య వీరుతో పాటు సుమారు 50 మంది బిఆర్ఎస్,బిజెపి నాయకులు గురువారం నాడు ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారిని కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్,గ్రామ శాఖ అధ్యక్షుడు గాలిపల్లి వెంకన్న,నాయకులు నంది తిరుపతి, సుధీర్ సింగ్,వార్డ్ మెంబర్ నంది అంజలి,వెంకట్రామ్,పరస గంగారాం,ఠాకూర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**నినాదం, డిసెంబర్ 25. బుగ్గారం:**
బుగ్గారం మండలం మాజీ జడ్పీటీసీ భాదినేని రాజేందర్ తండ్రి రాజమల్లు బుధవారం నాడు ఆకస్మికంగా మరణించగా విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను స్వగ్రామం బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామం లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, రౌతు గంగాధర్, బద్దం జగన్ మోహన్ రెడ్డి,కొలగాని సత్యం,ములాసపు మహేష్,కోనాపూర్ మాజీ పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి నాయకులు తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై ఇసుక లారీలు ఇలా.. ప్రయాణం చేసేది ఎలా

**అధికారులు చర్యలు తీసుకోవాలి**
**మామిడాలపల్లి ప్రజల డిమాండ్**



**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం):**
వీణవంక మండలంలోని మామిడాల పల్లి చల్లూరు గ్రామాల మధ్య ప్రధాన రోడ్డుపై ఇసుక లారీలు ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మామిడాలపల్లి-చల్లూర్ లారీల బారులు తీరుతున్నాయి. రెండు కిలోమీటర్ల దూరంలో 100 పైగా లారీలు రోడ్డుకు ఇరువైపులా ఉండటంతో ప్రయాణికు లు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చల్లూరు, పోతిరెడ్డిపల్లి, కొండ పాక గ్రామాల్లోని మానేరు వాగులో ఇసుక రీచ్ లు ఉన్నాయి. ఇసుక కోసం వందల లారీలు రోడ్డు వెంబడి నిలపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మామిడాలపల్లిలో ఇసుక లారీ ఆర్టీసీ బస్సు ఢీ కొనడం తో ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. లారీ డ్రైవర్లు పోటాపోటీగా వెళ్తుండటంతో వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. నిబంధలకు విరుద్ధంగా ఇసుక రీచ్ల యజమానులు వ్యవహరిస్తున్నారని మామిడాలపల్లి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇసుక రీచ్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి తాహసిల్దారుకు ఎస్సైకి వినతిపత్రం అందజేయడం జరిగింది తక్షణమే అధికార స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# అక్రిడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి

**-రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి**
**27న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన**

**జగిత్యాల, డిసెంబర్ 25:** రెండేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 లోపభూయిష్టంగా ఉందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, టెంజు జిల్లా అధ్యక్షులు దొమ్మాటి అంజు గౌడ్ అన్నారు. జగిత్యాలలో గురువారం వారు మీడియా సమావేశం మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందన్నారు. తెలంగాణ కోసమేతెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో పని చేసి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకునేందుకు అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్స్ కార్డ్లు సాధించారన్నారు. డెస్క్ జర్నలిస్టులను గుర్తించి అందరికి కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తున్నామని ప్రగలాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని అన్నారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యం లో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు కోత పెట్టె నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులు కోల్పోవడం అని వార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యోచించడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ ఏర్పడి సీఎం గా కేసీఆర్ తీసుకొచ్చిన జి.ఓ 239 ప్రకారం నాటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రిడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం ఇలాంటి జీవో వచ్చి ఉంటుంద ని తాము భావిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను పునః పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు అందేలా జీఓ సవరించాలని డిమాండ్ చేశారు. ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10, 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారన్నారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని ఈనెల 27న కలెక్టర్ కార్యాలయాల ముందు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



## క్రికెట్ అనేది డెడికేషన్‌తో కూడుకున్న ఆట

**-మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**



**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం):**
కరీంనగర్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్, అల్గునూరు లో కాకా వెంకటస్వామి మెమోరియల్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, కరీంనగర్ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ అంతర్ జిల్లా టి20 లీగ్- 2025 పెద్దపెల్లి వర్సెస్ కరీంనగర్ క్రికెట్ మ్యాచ్ ముగింపులో లో ముఖ్య అతిథిగా పాల్గొని మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులను అందజేసిన మాజీ మేయర్ బిజెపి నాయకులు యాదగిరి సునీల్ రావు ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో జిల్లా నుండి మరింత మంది అమన్ రావులు రావాలి అని అన్నారు. నగరంలో ఇంత మంచి క్రికెట్ గ్రౌండ్ ను అందించినందుకు నగర ప్రజలందరికీ పక్షాన జిల్లా ప్రజలందరికీ పక్షాన ఆగమ రావు వారి టీమ్ అందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. క్రికెట్ అనేది డెడికేషన్ తో కూడుకున్న ఆట అవకాశం బట్టి ఆడుకునే ఆట కాదు అని అన్నారు. క్రికెట్ ఆడడం వల్ల ఉన్నటువంటి అవకాశాలు చాలా ఉన్నాయి అవకాశాలు అందుపుచ్చుకోవడం మీ చేతుల్లోనే ఉంటుందని అన్నారు. టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక ప్లేయర్ కు ఆల్ ద బెస్ట్ చెప్పడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు మహేందర్ గౌడ్,మురళీధర్ రావు,అజిత్ రావు,విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మేయర్ వై సునీల్ రావు క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి క్రిస్టమస్ పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాంటా క్లాస్ అలంకరణలో చిన్నారులు కనువిందు చేశారు.

### క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న సుడా చైర్మన్

**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం):**
క్రిస్మస్ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నగరంలోని పలు చర్చిలు సందర్శించారు. ముందుగా సిఎస్ఐ చర్చిలోజరిగిన వేడుకలలో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి పాస్టర్ కు తినిపించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి యేసు క్రీస్తు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. క్రిస్టియన్ ల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం నగరంలోని పలు చర్చిలు సందర్శించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఆలయంలోని
## వెండి ఆభరణాల అపహరణ

**ధర్మపురి ప్రతినిధి, డిసెంబర్ 25 ( నినాదం):**
ధర్మపురి శివారులోని ప్రాచీన శివాలయమైన శ్రీ అక్కపెల్లి రాజారాజేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో దొంగతనం జరిగినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ధర్మపురి ఎస్ ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం స్వామివారికి అలంకరించిన 2 కిలోల వెండి పాన పట్టం (లింగం చుట్టూ బిగించ బడినది) , అమ్మవారికి అలంకరించిన 8 గ్రాముల వెండి ముఖ కవచము తో కలిపి మొత్తం 2 కిలోల 8 గ్రాముల విలువైన వెండి ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. దొంగతనం జరిగిన ప్రదే శాన్ని జగిత్యాల డి.ఎస్.పి. రఘుచందర్ , ధర్మపురి సి.ఐ. రాం నర్సింహ రెడ్డి , ఎస్.ఐ. మహేష్ పరిశీలించారు. సంఘటన స్థలం లో ఫింగర్ ప్రింట్స్ టీమ్ ద్వారా



ఆధారాలను సేకరించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఇన్‌ఛార్జి ఈ.ఓ. ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

### అంజన టౌన్ షిప్ పై
## అసత్యపు ప్రచారాలు మానుకోవాలి

**ప్రభుత్వ అనుమతులతోనే వెంచర్ ఏర్పాటు చేశాం**
**తప్పుడు కథనాలపై లీగల్ నోటీసులు పంపించాం**
**రాజకీయంగా ఎదుర్కోలేకనే నిందలు**
**మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు**




**జమ్మికుంట, డిసెంబర్ 25 (నినాదం):**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం శివారులో గల అంజన టౌన్షిప్ మీద వస్తున్న అసత్య ప్రచారాలను మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఖండించారు. జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంజన టౌన్షిప్ నిర్వాహకులు మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు వారి సొంత ఇంటి కలను నెరవేర్చడానికి అన్ని రకాల ప్రభుత్వ అనుమతుల తో అంజన టౌన్షిప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కానీ కొంతమంది వ్యక్తిగతంగా తనను రాజకీయంగా దెబ్బతీసేందుకు మీడియాను అడ్డుపెట్టుకొని ఒక దినపత్రికతో పాటు ఒక న్యూస్ ఛానల్లో అసత్య ఆరోపణలు చేయిస్తూ తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని వెల్లడించారు. గత మూడు సంవత్సరాలుగా అనేక ఆరోపణలు చేస్తూ ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా సర్వే నెంబర్లు తప్పుగా వేసినట్లు ఆ సత్య ఆరోపణలు చేస్తూ ఉన్నారని ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లయితే రెవిన్యూ అధికారులు కానీ ఉన్నత అధికారులు విచారణ చేయకుండా వదిలిపెడతారా అని ప్రశ్నించారు. అంజన టౌన్షిప్ మీద వచ్చిన అసత్య ఆరోపణలు ఖండించడమే కాకుండా నిరాధారణమైన వార్తలు రాసిన పత్రిక యజమాన్యాలపై కూడా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని నష్టపరిహారం కూడా వారిపై వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక మంచి కలతో ఏర్పాటు చేసుకున్న టౌన్షిప్ ను కొంతమంది కావాలని రాజకీయ దురుద్దేశంతో అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం కట్టుకుంటున్నారని తాను ఇలాంటి వాటికి భయపడి వెనుకకు తగ్గే ప్రసక్తి లేదని తాము ఏ విధమైనటువంటి ఆక్రమణకు పాల్పడలేదని ఆధారాలు ఉంటే నిరూపించి తగు చర్యలు తీసుకోవాలి కానీ ఇలాంటి మీడియాను అడ్డుపెట్టుకొని వార్తలు రాయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.

### క్రీస్తు బోధనలు
## ప్రేమ, సేవ క్షమాపణకు ప్రాధాన్యం

**నినాదం,డిసెంబర్ 25. బుగ్గారం.:**
లోక రక్షకుడు క్రీస్తు బోధనలు ప్రేమ,సేవ,క్షమాపణకు ప్రాధాన్యమిస్తాయని వేముల సుభాష్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా బుగ్గారం మండల కేంద్రంలోని జీసస్ చర్చిలో గురువారం నాడు క్రైస్తవ సోదరులతో పాటు బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి శాంతి,ప్రేమ సేవా ద ృక్పథాలను బోధించాడని ఈ ప్రపంచమంతా ప్రేమమయం కావాలని కోరుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ సర్పంచ్ నక్క రాజవ్వ,ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, వార్డు మెంబర్లు పోచరాజు, బెజ్జారపు రాజు,పోగుల సమత తిరుపతి,దూడ సుజాత క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

### అండర్-19 జాతీయ స్థాయి
# క్రికెట్ పోటీలకు సహస్ర రాజ్ ఎంపిక

**వెల్గటూర్,డిసెంబర్25(నినాదం న్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన దండుగుల రవిరాజ్ సుష్మ దంపతుల పెద్ద కుమార్తె శ్రీ సహస్ర రాజ్ మధ్యప్రదేశ్ రాష్ట్రం లో జరిగే అండర్-19 జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం హైదరాబాద్ లో పోలీస్ శాఖలో సర్కిల్ ఇన్స్పెక్టర్(సీఐ)గా విధులు నిర్వహిస్తున్న దండుగుల రవిరాజు కుమార్తె సహస్ర రాజ్ వరంగల్ పబ్లిక్ స్కూల్లో 10వ తరగతి చదువుతోంది.. హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్పోర్ట్స్ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ పొందుతున్న ఎడమ చేతి వాటంతో బౌలర్,బ్యాట్స్ మెన్ అయిన సహస్ర రాజ్ గతంలోనే వివిధ వేదికలపై ప్రతిభ చాటింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్-15,19లతో పాటు అండర్ 23 మహిళల పోటీల్లో సైతం సత్తా చాటింది. యువజన క్రీడాకారులను ప్రోత్సహించే వైఎస్సీఎల్ అండర్-16 పోటీల్లో తెలంగాణ జట్టుకు ఎంపికైంది. గత సంవత్సరం పాఠశాలల క్రీడా సమాఖ్య నిర్వహించే అండర్-17 బాలికల జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికై హర్యానాలో మంచి ప్రతిభ చూపింది. ఇటీవల సంగారెడ్డి లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 బాలికల క్రికెట్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు నాయకత్వం వహిస్తూ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచింది. ఉత్తమ ప్రతిభ కు గాను తెలంగాణ అండర్-19 బాలికల క్రికెట్ జట్టుకు ఎంపికైనట్టు సంగారెడ్డి జిల్లా పాఠశాలల క్రీడా సామాఖ్య కార్యదర్శి గణపతి ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 1 నుండి 6 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం శివపురిలో జాతీయ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే 69వ అండర్-19 బాలికల జాతీయ క్రికెట్ పోటీలలో తెలంగాణ తరపున ఆడనున్నట్లు తెలిపారు. ఈమె క్రీడా ప్రతిభతో ఇలాంటి మరిన్ని ఎన్నో అవకాశాలను విజయాలను సాధించాలని కుటుంబసభ్యులు, సన్నిహితులు కొనియాడారు. అద్భుత విజయాలతో తండ్రిని మించిన తనయ గా రానున్న రోజుల్లో పేరు తెచ్చుకోనుందని రవిరాజ్ స్వస్థలం అయిన వెల్గటూర్ గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



### ఢిల్లీ టూర్‌లో మానకొండూరు జడ్పీ విద్యార్థులు

**కరీంనగర్, డిసెంబర్ 25(నినాదం):**
నాలుగు రోజుల ఢిల్లీ,మథుర,ఆగ్రా పర్యటనలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరులోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులు గురువారం రోజున ఢిల్లీకి చేరుకున్నారు. వీరందరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన అధికారిక నివాసంలో భోజన, వసతి సౌకర్యం కల్పించారు. ప్రత్యేకంగా రవాణ సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. తొలి రోజు ఆయా విద్యార్థులంతా ఢిల్లీలోని ఇండియా గేట్, నేషనల్ పోలీస్ మెమోరియల్, ఎర్రకోట, రాజ్ ఘాట్, బిర్లా మందిర్, అక్షర్ ధామ్ ఆలయం, నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్, సెంట్రల్ సెక్రటేరియట్లను సందర్శించారు. రేపు శుక్రవారం రోజున భారత పార్లమెంట్, ప్రధానమంత్రుల సంగ్రహాలయం ను సందర్శించనున్నారు. అనంతరం హుమాయున్ సమాధి, సఫ్దర్‌జంగ్ సమాధి, పురానా ఖిల్లా, కుతుబ్ మినార్ వంటి ప్రముఖ చారిత్రక కట్టడాలను వీక్షించి భారతదేశ చరిత్ర, శిల్పకళపై అవగాహన పెంచుకోనున్నారు. 27న మథుర లోని శ్రీ కృష్ణ జన్మస్థలాన్ని సందర్శించి అనంతరం. ఆగ్రాలో పర్యటిస్తారు.

## క్రిస్మస్ సందడి.. భక్తిశ్రద్ధలతో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

### క్రైస్తవులకు ప్రతిరోజు క్రిస్మస్



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 25(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి.ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంత మంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. .క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.మరిపెడ మండలంలోని చర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి.' శాంతి, ప్రేమ,సోదరభావం'అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది.

**భారీగా పాల్గొన్న క్రైస్తవులు**

క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పలు చర్చిలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు.ఇవాళ ఉదయం నిర్వహించిన మొదటి ఆరాధనకు చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది.చర్చి ప్రాంగణమంతా కిక్కిరిసి పోవడంతో బయట ప్రాంగణంలో కూడా భక్తులు ప్రార్ధనల్లో పాల్గొన్నారు.ఇందుకు అనుగుణంగా చర్చిల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.చర్చి ప్రాంగణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అదుతేంగా అలంకరించారు.చర్చి ప్రధాన ద్వారాలను విద్యుత్ కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చర్చిల ప్రాంగణాలు విద్యుత్ దీపాలతో మెరిసిపోతూ భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

**ప్రత్యేక ప్రార్థనలు..**

మరిపెడ లోని పరమగురు క్రీస్తు జ్యోతి ఆరాధన చర్చిలో (గురువారం) క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. దైవ సందేశాన్ని పాస్టర్ మహేందర్ వినిపించారు.ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు.ప్రేమ, క్షమ,త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు.వివిధ రంగు రంగుల విద్యుత్ కాంతులతో చర్చి ప్రాంగణం శోభాయమానంగా ఉంది.క్రిస్మస్ వేడుకలకు క్రైస్తవులు భారీగా తరలివచ్చారు.మరిపెడ మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. చర్చిలన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక ప్రార్థనలతో సందడిగా మారాయి . ఈ వేడుకలు మండలం లో శాంతి,సంతోష వాతావరణాన్ని తీసుకువస్తాయని క్రైస్తవులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.చర్చి లోపల కూడా ప్రత్యేక అలంకరణలు చేపట్టారు.ఏసు క్రీస్తు జన్మ ఘట్టాన్ని ప్రతిబింబించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు.ఈ క్రిస్మస్ వేడుకలో ఉప్పాల వేంకటేశ్వర్లు ( జాషువా ),ఉప్పలా సత్యనారాయణ,పాస్టర్ మహేందర్,సంక శ్రీనివాస్,ఆనంద్,వేంకట్ రెడ్డి,లింగయ్య,పులుసు సతీష్,క్రైస్తవులు పాల్గొన్నారు...

## కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు ఇవ్వండి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 25 (నినాదం) :** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికే పార్టీ పదవులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి కోరారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొత్త కాపు శివసేన రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివసేనారెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన శివసేనారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు నందిమల్ల యాదయ్య, రాజేంద్రప్రసాద్ యాదవ్, చీర్ల జనార్ధన్, కిరణ్ కుమార్, పెంటన్న యాదవ్, కదిరె రాములు, గడ్డం వినోద్, కోళ్ల వెంకటేష్, ధనలక్ష్మి, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

# ఏసు బోధనలు ప్రపంచానికి మార్గం

### క్రిస్మస్ వేడుకల్లో మంత్రి ఉత్తమ్



**కోదాడ/నినాదం:** ఏసు ప్రభువు బోధనలు ప్రపంచానికి మార్గం చూపాయన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. లోక రక్షకుడు యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యా నిలయంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఈ పవిత్రమైన క్రిస్మస్ దినాన మనందరిని ఒకచోట చేర్చిన దేవునికి ముందుగా కృతజ్ఞతలు తెలుపుదాం. క్రిస్మస్ అనేది కేవలం పండుగ మాత్రమే కాదు, ఇది ప్రేమ, శాంతి మరియు ఆశను మనకు గుర్తుచేసే రోజు. యేసు క్రీస్తు ఈ లోకానికి రాజుగా కాకుండా, ఒక సాధారణ శిశువుగా జన్మించారు. ఆయన జననం ద్వారా దేవుడు మనకు ఒక గొప్ప సందేశం ఇచ్చారు.. అని మంత్రి వివరించారు%"%"ప్రేమతో జీవించండి, క్షమతో ముందుకు సాగండి" అని. యేసు బోధించిన దయ, వినయం, సేవా భావం మన జీవితాల్లో కనిపించాలి.ఈ రోజుల్లో మన చుట్టూ ఎన్నో కష్టాలు, విభేదాలు ఉన్నాయి. అలాంటి సమయంలో యేసు చూ పించిన మార్గాన్ని అనుసరించి, ఒకరికొకరు సహాయం చేయాలి, ద్వేషాన్ని విడిచిపెట్టి శాంతిని పంచాలి. అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం, బాధలో ఉన్నవారిని ఓదార్చడం నిజమైన క్రిస్మస్ సందేశం. ఈ క్రిస్మస్ పండుగ మన హృదయాల్లో కొత్త వెలుగును నింపాలి. మన కుటుంబాల్లో ప్రేమ పెరగాలి, మన సంఘంలో ఐక్యత బలపడాలి. దేవుని ఆశీర్వాదాలు మన అందరిపై ఉండాలని ప్రార్థిస్తూ, మీ అందరికీ శుభ క్రిస్మస్ శుభాకాంక్షలు అని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ చైర్మన్ ఎర్నేని బాబు, సుపీరియర్ సిస్టర్ నక్షత్రం, ప్రధానోపాధ్యాయులు ఆన్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 25 (నినాదం) :** ప్రతి సంవ త్సరం శబరిమలలో జరిగేటి మండల పూజకు అనుసంధానంగా అయ్యప్ప ఆలయంలో శుక్రవారం జరిగే మండల పూజ మహోత్సవం గురువారం ప్రారంభమైంది.ఈ ఉత్సవాలలో భాగంగా స్వామి వారి ఆభరణాలు ఆలయ ప్రధాన కార్యదర్శి చీర్ల క ృష? సాగర్ గురుస్వామి ఎత్తుకొని ఊరేగింపుగా రామాలయం నుండి పురవీధుల గుండా కొనసాగి స్వామి వారి సన్నిధికి చేరుకుంది. అయ్యప్ప స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అధ్యక్షులు ముత్తు క ృష? గురుస్వామి, కోశాధికారి పాపిరెడ్డి, ప్రచార కార్యదర్శి అమరావయి నరేందర్ గురుస్వామి, నందిమల్ల అశోక్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మండల పూజ అత్యంత భక్తిశ్రద్ధలతో, దేదీప్యమానంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి క ృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ సిద్ధాంతి, బీచుపల్లి గురుస్వామి, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, కె.వి.ఆర్, గట్టు యాదగిరి, ఆవుల రమేష్, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

### నిధులు కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు



**మహాదేవపూర్ డిసెంబర్ 25, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగ్లూర్ గోదావరి రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల యాభై లక్షల రూపాయల నిధులు కేటాయించినందుకు బెగ్లూర్ గ్రామ ప్రజల తరుపున సీనియర్ కాంగ్రెస్ నేత కట్కం అశోక్ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోకాలంగా రైతులు ప్రజలు గోదావరి రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు రైతుల ప్రజల ఆకాంక్షలను నెర వేర్చేలా ఎల్ అండ్ టి రోడ్డు నుండి హనుమాన్ టెంపుల్ వరకు నిధులను కేటాయించటం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉప సర్పంచ్ సదానందం, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పోచమల్లు, బుర్రి శివరాజ్, చల్ల తిరుపతి, జయంత్ తో పాటు వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**మహాదేవపూర్ డిసెంబర్ 25, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే చర్చిలకు చేరుకున్న భక్తులు యేసు క్రీస్తు ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలోని చర్చిలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తో పాటు పలువురు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

### భారతీయ విజ్ఞాన సమ్మేళనానికి మహాదేవపూర్ ఉపాధ్యాయులు





**మహాదేవపూర్ డిసెంబర్ 24, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో ఈనెల 26 నుండి 29 వరకు జరిగే భారతీయ విజ్ఞాన సమ్మేళనం 2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రమైన జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలల ఉపాధ్యాయులకు ఆహ్వానం అందింది. భారతీయ విజ్ఞాన పరంపర సమాజంలోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన సైన్సు ఉపాధ్యాయులు మడక మధు, ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు. బయోడైవర్సిటీ కన్సర్వేషన్ అనే అంశంపై ప్రభాకర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుండగా ఐబ్రో కోడింగ్ ఉపయోగాలు అనే అంశంపై మడక మధు విద్యార్థులు తన్మయి, స్నిగ్ధ తో కలిసి పోస్టర్ ప్రజెంటేషన్ చేయనున్నారు. భారతీయ విజ్ఞాన పాల్గొననున్న ఉపాధ్యాయులకు ఎంఈఓ ప్రకాష్ బాబు, బాలుర బాలికల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తోపాటు సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

### బెతస్థ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 25 (నినాదం):** సూర్యాపేట మండలం కాశీంపేట గ్రామంలోని బెతస్థ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ...... ఏసుప్రభు చూపిన ప్రేమ, కరుణ మార్గాలు ప్రపంచ మానవాళికి ఎల్లప్పుడూ దిక్సూచిగా నిలుస్తాయని అన్నారు. ఏసుక్రీస్తు చూపిన సత్యమార్గం విశ్వమంతటికి ప్రేమను పంచిందని తెలిపారు. కేక్ కట్ చేసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

# గీత దాటితే చర్యలు తప్పవు

### కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ, డిసెంబర్ 25 (నినాదం న్యూస్):** న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ -2026 దృష్ట్యా పోలీసులు నిబంధనలు కఠినతరం చేశారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఆంక్షలు అమలులోకి తెచ్చారు. డిసెంబర్ 31వ రాత్రి జాతీయ రహదారులపై, స్థానిక రోడ్లపై నూతన సంవత్సర వేడుకలు అనుమతించబడవని పోలీసులు తెలిపారు. ప్రజా రహదారులు,అన్ని ప్రమాదాలకు గురయ్యే సున్నిత ప్రాంతాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ చేయనునట్టు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఫైర్ క్రాకర్స్ కాల్చడాన్ని ఖచ్చితంగా నిషేధించారు. మద్యం మత్తులో , సైలెన్సర్లు లేకుండా వాహనాలు నడపరాదు. అలాంటి రైడర్స్ పై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు చేపట్టనున్నారు.మద్యం త్రాగి వాహనాలను నడిపే వారిని బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ ద్వారా గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. మద్యం త్రాగి వాహనాలను నడిపిన డ్రైవర్లను కోర్టులో హాజరుపరచడం ద్వారా మెజిస్ట్రేట్ వారు భారీగా ఫైన్ విధించే అవకాశం వుందని పోలీసులు తెలిపారు. బార్‌లను నిర్ణీత సమయంలో మూసివేయాలని, డీజేలు నిషేధించామని కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రోడ్లపై యువత మద్యం బాటిళ్లు బీర్లు త్రాగుతూ వీధుల్లో నడుస్తూ బైక్స్ పై తిరుగుతూ ఆడవాళ్లపై బాలికలపై టీజింగ్ చేయడం లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైలెన్సర్ లేని బైక్ లను సీజ్ చేస్తామన్నారు. గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని పోలీస్ యంత్రాంగం సూచించింది. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ విచక్షణ రహితంగా స్పీడ్ గా బైక్ కార్ ఇతర వాహనాలు నడపడం వల్ల ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దన్నారు. న్యూ ఇయర్ పార్టీ ఎవరి జీవితాల్లో, కుటుంబాల్లో విషాదం మిగల్చరాదు అని ఆకాంక్షిస్తున్నామని కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం సొంత ఇంటి కలను సాకారం చేసింది

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ డిసెంబర్ 25(నినాదం):** క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామ పంచాయతీలోని మిట్టగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు క్రైస్తవ సోదరి ఎలిజాల సైదమ్మ నూతన ఇళ్లు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గురువారం ప్రారంభించారు. దంపతులకు ఏసుక్రీస్తు శిలువను బహుమతిగా ఇచ్చి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు గ్రామస్థులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లోకరక్షకుడు ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా ఒక పేదకు టుంబం సొంత ఇంటి కల నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నా రు.ప్రజాప్రభుత్వంలో ప్రజా పాలనలో ప్రతీ సామాజిక వర్గానికి సంక్షేమాన్ని అందిస్తూ ప్రజల ఆశీర్వాదాలు అందుకుంటుందనీ అన్నారు.కార్యక్రమంలో దిలావర్ పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

### భారతరత్న మాజీ ప్రధాని వాజ్‌పాయ్ జయంతి



**మిర్యాలగూడ డిసెంబర్ 25 (నినాదం):** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో మండల బీజేపీ అధ్యక్షుడు పెదమాం భరత్ ఆధ్వర్యంలో గురువారం భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్పేయి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక మార్పులకు వాజ్పేయి పరిపాలన నిదర్శనమని ప్రతి గ్రామానికి గ్రామీణ సడక్ యోజన ద్వారా రోడ్ల అందించిన ఘనత వాజ్పేయి ప్రభుత్వాన్నిదని, దేశరక్షణకు పోక్రాన్ అనుపరీక్షలు నిర్వహించి దేశానికి సత్తా చాటడం జరిగిందని చంద్రయాన్ 1 వంటి అంతరిక్ష ప్రయోగాలు రైతులకు ఎన్నో రకాల రుణ సదుపాయాలు పేదలకు అంత్యదయ పథకం కానీ విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా విద్యారంగాన్ని ప్రతిష్ట చేసి ఘనత వాజ్పేయిదని దేశ రూపు రేఖలను మార్చిన ఘనత వాజ్పేయిదని పార్టీ మూల సిద్ధాంతానికి కట్టుబడి పార్టీకి నిబద్ధత గల కార్యకర్తగా ఎన్నో సేవలు చేశారని ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. బీజేపీ సీనియర్ నాయకులు ధూపాటి మట్టయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, జవ్వాజి సత్యనారాయణ, బిజెపి జిల్లా నాయకులు బొల్లెద్దు లవయ్య గ్రామ వార్డు మెంబర్లు పెదమాం ప్రసాద్, మనపాటి జ్యోతి, గ్రామ బిజెపి నాయకులు కోల చంద్రయ్య పెదమాం వెంకటేశ్వర్లు, ఇరుగు దిండ్ల నరేష్, పేరం విలేకర్ పాల్గొన్నారు.

### ఘనంగా బీసీ సంఘ జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**మహాదేవపూర్ డిసెంబర్ 25, (నినాదం):** బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు గండి చెరువు వెంకన్న గౌడ్ జన్మదిన వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహాదేవపూర్ లోని నాగేంద్ర గిరి అయ్యప్ప స్వామి దేవాలయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు అభిషేక అర్చనలు నిర్వహించారు. బీసీ హక్కుల కోసం చేస్తున్న పోరాటం ఫలించి 42 శాతం రిజర్వేషన్ల కల సహకారం కావాలని ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని వారు భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు పిడుగు బాపు తో పాటు పలువురు పాల్గొన్నారు.

### యేసు బోధనలు మనందరి జీవితాలకు మార్గదర్శకం

**- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట డిసెంబర్ 25( నినాదం ) :** క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ నందు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా దైవ ఆరాధికుల మధ్య నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ కరుణామయుడు యేసుక్రీస్తు ఆశీర్వాదం నిండుగా ఉండాలని అన్నారు. యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, త్యాగం, మానవత్వ విలువలు మనందరి జీవితాలకు మార్గదర్శకమని,వాటిని అనుసరించి సన్మార్గం వైపు పయనించాలన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు, బిఆర్ టియు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, ఎస్ సి సెల్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలు




**నర్సంపేట డిసెంబర్ 25 (నినాదం ) :** యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావు పేట మండలం తిమ్మరాయిని పాడు,జోజిపేట నారాయణ తండా,చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ, క్షమ, సేవ, త్యాగం వంటి యేసు క్రీస్తు బోధనలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపుని చ్చారు. క్రిస్మస్ పండుగ మానవాళికి ఆశ, ఆనందం,పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు. అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొని,ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు యేసుక్రీస్తు జన్మ మహత్యాన్ని, ఆయన బోధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నరేందర్ ,చెన్నారావపేట మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ,నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్ ,వీరారెడ్డి, మొగిలి వెంకట్ రెడ్డి ,బండి హరీష్ , మంద యాకయ్య, శీను, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**చింతపల్లి, డిసెంబర్ 25(నినాదం)** మండలంలోని వర్కాల గ్రామానికి వెళ్లే రహదారిని ఆక్రమించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, ఆ గ్రామ మాజీ సర్పంచ్ వింజమూరు రవి డిమాండ్ చేశారు. వర్గాల గ్రామ సమీపంలో ఒక ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తు ప్లాంట్ కోసం రహదారి పక్కన విద్యుత్ స్తంభాలు నాటడం, పచ్చదనాన్ని చెట్లను తొలగించడం, దాంతోపాటు కుంట కట్టపై స్తంభాలు నాటడం పట్ల సంబంధిత శాఖ అధికారులు ఉదాసీన వైఖరిని కనబరిచారని ఆయన ఆరోపించారు. మండల కేంద్రం నుంచి వర్కాల గ్రామానికి వెళ్లే రహదారి పక్కన స్తంభాలు నాటడం వల్ల వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వాపోయారు. రహదారిని ఆక్రమించిన సదరు సంస్థ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆ గ్రామానికి చెందిన వింజమూరు అబ్బయ్య ,రామకృష్ణ, విజయ్, విజయ్ కుమార్, శేఖర్, శివ, వెంకటేష్, దేరంగుల ఇద్దయ్య, వరికుప్పల నరసింహా, గండికోట ప్రకాష్, వింజమూరు శివకుమార్, జకినాల రాజశేఖర్, కానుగుల సాయికుమార్, కృష్ణయ్య ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఒడిబియ్యం వేడుకలు



**చింతపల్లి, డిసెంబర్ 25 (నినాదం):** మండల కేంద్రానికి చెందిన మహిళలు రావిరాల సూర్య గిరి ఎల్లమ్మ తల్లికి గురువారం ఒడిబియ్యం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన 30 మంది మహిళలు రావిరాల సూర్యగిరి శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వడిబియ్యం వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా హైదరాబాదులోని ఫలక్నామ లోని శ్రీ కాళికామాత ఆలయంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సోదర భావానికి ప్రతీక క్రిస్మస్ పండగ

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

### క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, డిసెంబర్ 25(నినాదం):** శాంతి ఐక్యత సోదర భావానికి ప్రతీక గా క్రిస్మస్ పండగ నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. గురు వారం క్రిస్మస్ పండగను పురస్కరించుకొని సుల్తా నాబాద్ మండల కేంద్రంలోని భేతేల్ గ్లోబల్ చర్చి లో జరిగినటువంటి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయనమాట్లాడుతూ,ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ప్రత్యేకం వాటిని ప్రతి ఒక్కరూఆదర్శప్రాయంగా ఆచరించాలని సూ చించారు. పరస్పర సహకారం,సహనం,సోదర భా వంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని, సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 7వేల చర్చిల కు పండుగ ఖర్చుల నిమిత్తం మొత్తం 33 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. ప్రతి చర్చికి 30 వేల రూపాయల చొప్పున నిధులను మంజూరు చేయడం జరిగిందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, కాం గ్రెస్ శ్రేణులు పన్నాల రాములు, శ్రీగిరి శ్రీనివాస్, వే గోళం అబ్బయ్యగౌడ్, ఫారూఖ్, తదితరులు పాల్గొ న్నారు.

## అటల్ జి ఆశయ సాధనకు కృషి చేయాలి

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

### జూలపల్లిలో ఘనంగా వాజపేయి జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, డిసెంబర్ 25(నినాదం):** భారతరత్న,మాజీ ప్రధాని, అటల్ బిహారీ వాజపే యి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా జూలప ల్లి మండల కేంద్రంలో బీజేవైఎం జిల్లా నాయకులు మల్లెత్తులఅంజి యాదవ్ ఆధ్వర్యంలో వాజపేయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రదీప్ కుమార్ వాజపేయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశాన్ని ప్రపంచం లోనే అగ్ర భాగాన నిలబెట్టేందుకు ఎన్నో మాత్రమే పథకాలు తీసుకొచ్చారని అంత్యోదయ సిద్ధాంతా న్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే దిశగా కట్టుదిట్టమై న చర్యలు తీసుకున్నారని, వారు సేవలను కొని యాడారు. వారు అందించిన స్ఫూర్తితో నరేంద్ర మోడీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని, ఆ క్రమంలో మనమంతా వారు చూపిన మార్గంలో నడిచి రాబోయే రోజుల్లో తెలంగాణలో కమల వి కాసానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేవైఎం నాయకులు ఆంజనేయులు,అన్వే ష్,సంతోష్,మల్లేశం,శంకర్,మల్లారెడ్డి,కొమురయ్య, తిరుపతి రెడ్డి, లక్ష్మణ్ గౌడ్,రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, కనకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజు జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షకు భారీగా మద్దతు



**నిర్మల్ ప్రతినిధి,డిసెంబరు 25, (నినాదం) :** నిర్మల్ ఆర్డీవో కార్యాలయం ముందు నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి మూడవరోజు కు చేరుకున్నాయి. జర్నలిస్టులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రముఖ కంటి వైద్య నిపుణులు, కవి, సామాజికవేత్త డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, తెలంగాణ ఎక్స వెల్ఫేర్ సొసైటీ ముజాహిద్, బిజెపి నాయకులు, తెలంగాణ ముస్లిం ఎంప్లాయిస్ యూనియన్, చలనచిత్ర సంఘం రాజు, న్యూ డెమోక్రసీ టీచర్ల సంఘం మహేందర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముప్పుం రామకృష్ణ గౌడ్, పలు సంఘాల నాయకులు తమ పూర్తి మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వానికి కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కనీసం ఉండడానికి ఇల్లు లేక, అద్దె ఇంట్లో ఉంటూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలియజేశారు. రాత్రనక పగలనక 24 గంటల పాటు తమ వృత్తిని దైవంగా భావిస్తూ పాత్రికేయులు పనిచేస్తున్నారని అన్నారు.అలాంటి జర్నలిస్టులు నేడు తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం ఎంతో బాధాకరమని పేర్కొ న్నారు. పాలకులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ తమ సమస్య లు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన జీవోలు ఉన్నాయని చెబుతూ సంవత్సరాల తరబడి కాలయా పన చేయడం తగదని విమర్శించారు. జీవోలు కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులు కీలక పాత్రను పోషించారని అన్నారు. అధికారులు పాల కులు స్పందించి తమ న్యాయమైన సమస్య లను పరిష్కరించాలని తెలియజేశారు.

### వాజ్పేయికి నివాళులర్పించిన

## బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 25.(నినాదం):** అటల్ బిహారీ వాజ్ పేయి గారి 101 వ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిఅటల్ జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి గారు దేశానికి చేసిన ఎనలేని సేవలను గుర్తు చేసుకున్నారు. భారత ప్రధానిగా ఉన్నపుడు విప్లవాత్మక నిర్ణయాలతో దేశ భద్రత, అభివృద్ధి విషయంలో తనదైన ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెడిసమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, %దీజేవీ% జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ మండల బీజేపీ నాయకులు రాంశంకర్ రెడ్డి ,సాహెబ్ రావ్, గంగారెడ్డి, పద్మాకర్,గిల్లి విజయ్, నరేంద్ర చారి, పుధరి రంజిత్, భరత్, రాము, నారాయణ, ఈర్ల విజయ్, చెన్న రాజేశ్వర్, ప్రకాష్, ధావుజి నాయక్,రమేష్ తో పాటు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నూతన సర్పంచుల

## మండల కార్యవర్గం ఎన్నిక



**నిర్మల్ ప్రతినిధి,( ముథోల్) డిసెంబర్ 25.(నినాదం):** ముథోల్ మండలంసర్పంచ్ల సంఘం కార్యవర్గంను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా కల్లెడ కిష్టయ్య బోరిగం, గౌరవ అధ్యక్షుడు ఆత్మ స్వరూప్ మాచ్కల్, ఉపాధ్యక్షుడు దుమానాయక్ ఎడ్ బిడ్ తాండ , ప్రధాన కార్యదర్శి బొమ్మొల్ల గంగాధర్ రాంటేక్ , కోశాధికారి అప్పల రాజు (గన్నోర), మౌనిక మహేందర్ రెడ్డి,లను ఎన్నుకున్నారు. ఆనంతరం సర్పంచ్ ల కార్యవర్గాన్ని మండల బిజెపి సర్పంచ్ ల ఎన్నికల ఇంచార్జీ పట్టేపూరం మోహన్ రెడ్డి ఎన్నికైన కమిటీ సర్పంచ్ అందరిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కల్లెడ కిష్టయ్య అన్నారు. పార్టీల కతీతంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు రాంచందర్ రెడ్డి ,నక్క మల్లేష్, గణేష్ యాదవ్,కరిపే రమేష్ , మలింగిలక్ష్మిగంగాధర్,మెత్రి నారాయణ, నాయకులు లక్ష్మినారాయణ, విఠల్ రావు, ధర్మపురి శ్రీనివాస్,లడ్డు పోతన్న,బోరిగాం సాయి, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ ఐక్యతకు ప్రతీక

### మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్

**గోదావరిఖని, డిసెంబర్ 25 (నినాదం):** క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సోదరభావం విలువలను ప్రతిపాదిస్తుందని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ పేర్కొన్నారు. క్రిస్మస్ సందర్భంగా అంతర్గాం మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, నియోజకవర్గంలోని 28 రిజిస్టర్ చర్చిలకు ఒక్కో చర్చికి రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. అన్ని మతాలకు సమాన గౌరవం, సామరస్యం తెలంగాణ ప్రత్యేకత అని అభివర్ణించారు.



ఈ కార్యక్రమంలో సర్పంచులు, వార్డుమెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవ పెద్దలు పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పది

### -క్రిస్మస్ వేడుకల్లో దైవజనులు శ్రీనివాస్



**మంథని, డిసెంబర్ 25( నినాదం) :** యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పదని ఆయన జన్మ పవిత్రమైనదని హైదరాబాద్ నుండి వచ్చిన దైవజనులు శ్రీనివాస్ అన్నారు గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన క్రిస్మస్ సందేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ అనుసరించదగినవని ప్రపంచంలో శాంతిని స్థాపించాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీయోను క్వాయర్ వారు ఆలపించిన క్రిస్మస్ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ తాత వేషంలో వచ్చిన శాంతా క్లాస్ క్రైస్తవులకు చాక్లెట్లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సాహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ దూడ మహేష్, అజ్మీరా దయా రాజు, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, మంథని ప్రసాద్, అందె రమేష్, రామగిరి కుమార్, ఈర్ల సదానందం, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదు ల వెంకన్న, ఎంపీడీసీఎల్ అడ్వైజర్ కాచే శశిభూషణ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మంథని సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సర్పంచులు జాడి రామస్వామి, ఆర్ల నాగరాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ కుటుంబాలకు రైస్ బ్యాగుల పంపిణీ

### ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శం : వ్యాళ్ల హరీష్ రెడ్డి

**గోదావరిఖని, డిసెంబర్ 25 (నినాదం):** క్రిస్మస్ సందర్భంగా గోదావరిఖనిలోని కల్వరి సువార్త సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పాల్గొన్నారు. ఫాస్టర్ జీవరత్నంతో



కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం 30 మంది పేద క్రైస్తవ కుటుంబాలకు 25 కిలోల బియ్యం బ్యాగులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో క్రైస్తవులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. ప్రపంచ మానవాళికి శాంతి, ప్రేమ, సేవా గుణాలను ఏసుక్రీస్తు బోధనలు నేర్పించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, పోలాడి శ్రీనివాస్ రావు, బూరుగు వంశీకృష్ణ, నడిపల్లి సాయి, సిగిరి రాము, కొండా సురేష్, పొయిల రవి, అనిల్, కే. రాములు, అల్లి గణేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలి : కందుల సంధ్యారాణి



**గోదావరిఖని, డిసెంబర్ 25 (నినాదం):** అభివృద్ధి పేరుతో కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేస్తున్నాయని బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి తీవ్రంగా విమర్శించారు. ఇటీవల గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిరి శెట్టి మల్లేష్ కుటుంబానికి చెందిన ఇల్లు, షాపును మున్సిపల్ అధికారులు కూల్చివేయడంతో వారు టెంట్ వేసుకుని ధర్నా చేస్తుండగా ఆమె గురువారం అక్కడికి వెళ్లి సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లేష్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేసి, కూల్చిన చోటే మళ్లీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేలా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఊరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య, మెరుగు హనుమంత్ గౌడ్, సులువ లక్ష్మీనరయ్య, పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్ పాల్గొన్నారు.

# భద్రతతో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి

### యంత్ర సామర్థ్యాన్ని పూర్తిగస్థాయిలో వినియోగించాలి

### సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్ )ఎల్ వీ సూర్యనారాయణ



**యైటింక్లయిన్ కాలనీ, డిసెంబర్ 25 (నినాదం):** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-2 ఏరియాలోని ఓసిపి-3 ఉపరితల గనిని గురువారం సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ సందర్శించారు. ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య, అధికారులు ముందుగా ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి ఉపరితల గని యొక్క ఉత్పత్తి, రవాణా, యంత్రాల వినియోగం తదితర వివరాలు తెలుసుకున్నారు. తదుపరి వ్యూ పాయింట్ నుంచి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. యంత్రాల వినియోగంతో పాటు నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు రూపొందించిన ప్రణాళికలు, తీసుకొంటున్న భద్రతా చర్యలను రామగుండం-2 ఏరియా జనరల్ మేనేజర్ వెంకటయ్య డైరెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రోజు వారీ నిర్దేశిత మట్టి వెలికితీత, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని యంత్రాలను, పూర్తి స్థాయిలో వినియోగించి, బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా, భద్రతతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా సాధించడానికి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. వెనుకబడిన ఉత్పత్తి ఉత్పాదకత రవాణా లక్ష్యాలను పర్ఫెక్ట్ ప్లానింగ్ తో కవర్ చేయాలని సూచించారు. యంత్ర సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, ప్రతీ ఒక్కరూ ఎనిమిది గంటలు పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వర్క్ ప్లేసెస్ లో సేఫ్టీకి ఇంపార్టెన్స్ ఇస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. డైరెక్టర్ వెంట ఓసీపీ-3 ప్రాజెక్టు ఆఫీసర్ ఉదయ్ హరిజన్, షిఫ్ట్ ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### మాజీ ప్రధాని

## వాజ్‌పేయి జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, డిసెంబర్ 25(నినాదం):** సుల్తానాబాద్ లో బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగ రాజు ఆధ్వర్యంలో భారతరత్న అటల్ బిహారీ వా జ్‌పేయి 101వ జయంతి వేడుకలు ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి హాజరై, మం డల కేంద్రంలోని అం బేద్కర్ చౌరస్తా వద్ద వాజ్ పాయ్ చిత్ర పటానికి పూల మాలవేసి,వారు చేసి న సేవలను కొనియాడుతూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్. కార్యదర్శి వేగోలపు శ్రీ నివాస్ గౌడ్, సామాజిక నాయకులు ఎగోలపు సదయ్య గౌడ్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షు రాలు మాటూరి లత, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, ఎనగందుల సతీష్, ఎలవేని తిరుపతి, భూసారపు సంపత్, ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, బుర్ర సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన లింగాపూర్ తండా సర్పంచ్



**నిర్మల్ ప్రతినిధి (సారంగాపూర్) డిసెంబర్ 25.(నినాదం):** సారంగాపూర్ మండలం లింగాపూర్ తండా సర్పంచ్ రాథోడ్ ప్రతాప్, ఉప సర్పంచ్ రాథోడ్ వీరేందర్, తో పాటు వార్డు మెంబర్ లు ఆడే అనూష బాయ్, బాబు సింగ్, ఆడే అమిత రమేష్, జాదవ్ రాధిక రవీందర్ లు నేడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాభివృద్ధికి అన్నివిధాల కృషిచేస్తానని ఎమ్మెల్యేహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాంశంకర్ రెడ్డి, నారాయణ, ప్రకాష్, గంగారెడ్డి, సాహెబ్ రావ్, ధావుజి నాయక్, చెన్న రాజేశ్వర్, ఈర్ల విజయ్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సన్మాన సభ 27కు మార్పు

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 25.(నినాదం):** నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన సభను శనివారం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు తెలిపారు. పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు

## బెతెల్ గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మంథని టౌన్ డిసెంబర్ 25 (నినాదం) :** మంథని పట్టణం ఎరుకల గూడెం లోని బెతెల్ గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ ఎలిషా క్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న , మంథని మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, విద్యుత్ సలహా మండలి సభ్యులు శశిభూ షణ్ కాచే , పిఎసిఎస్ ఎక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్,ఆర్ల నాగరాజు, పాస్టర్లు ఐతుఎలీషా ,ఐతు దేవిడ్ , ఐతు లూక , సమ్మయ్య ,రాజబాబు, మల్లేష్ , అధిక సంఖ్యలో క్రైస్త సోదర, సోదరీమ నులు పాల్గొన్నారు.



## మస్జిద్ సేవకులకు శీతాకాల దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ హర్షణీయం

### ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 25 (నినాదం):** మసీద్‌లలో సేవలందిస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లు, మదర్సాల నాజిమ్‌లకు శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేశారు. షేక్ ఇసా అహ్మద్ బిన్ షబీబ్, భీంగల్‌కు చెందిన నేషనల్ టెంట్ హౌస్ యజమాని, మాజీ కోఆప్షన్ సభ్యుడు ముహమ్మద్ అజ్మతుల్లా మద్దతుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హజ్రత్ మౌలానా ముహమ్మద్ జాఫర్ పాషా ఖాద్రీ (అమీర్ మిల్లత్ ఇస్లామియా) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, మస్జిద్ సేవకులకు శీతాకాల దుప్పట్లు, స్వెటర్లు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. సమాజాన్ని విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తోందన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన పవిత్ర వాక్యంలో 'ఇఖ్రా' అనే పదం ద్వారా విద్య ప్రాముఖ్యతను స్పష్టం చేశాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని మతాల ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవించేలా సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మత పాఠశాలలతో అనుబంధం ఉన్న పండితులు, మౌజన్‌లు, బాధ్యతాయుతమైన విద్యార్థులకు జాకెట్లు పంపిణీ చేయడం, అవసరమైన విద్యార్థులకు స్కాలర్‌షిప్ నిధులు అందించడం ఆదర్శప్రాయమైన చొరవగా పేర్కొన్నారు. అనంతర ఈ సేవకు ముందుకు వచ్చిన మహమ్మద్ అజ్మతుల్లాను శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ తొలి విద్యా మంత్రిగా విద్యారంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ప్రతి వ్యక్తి విద్యలో ముందడుగు వేయడం నేటి అవసరమని, విద్య ద్వారా నైతికత, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, దాంతో సమాజంలో శాంతి, స్థిరత్వం పెరుగుతుందని తెలిపారు. ముహమ్మద్ అజ్మతుల్లా మాట్లాడుతూ, మస్జిద్‌లలో సేవలందిస్తున్న ఇమామ్‌లు, మౌజన్‌లు, మదర్సాల నిర్వాహకులు సమాజానికి మార్గదర్శకులని అన్నారు. వారి సేవలను గౌరవిస్తూ ఇలాంటి సహాయ కార్యక్రమాలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలన్నారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడుతుందని చెప్పారు. అనంతరం, మహమ్మద్ అలీ షబ్బీర్, మహేష్ కుమార్ గౌడ్, మహమ్మద్ అజ్మతుల్లా తదితరులు జాకెట్లు, స్కాలర్‌షిప్ నిధులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానాల మోహన్ రెడ్డి, కర్నె సురేందర్, జె జె నర్సయ్యా , అనంతరావు బోడిరే స్వామి, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంది

### రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 25 (నినాదం):** ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లోనీ పురాతన సేయింటినరీ బాప్టిస్ట్ చ ర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న మంత్రి ప్రజలం తా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాట్లాడుతూ యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పు రాతన సేయింటినరీ బాప్టిస్ట్ చర్చి లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో వేలాది మందితో కలిసి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. యేసుక్రీ స్తు బోధనలు ప్రేమ, శాంతి,త్యాగం, సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తా యన్నారు. మిషనరీలు,హాస్పిటల్స్ సేవా భా వంలో క్రైస్తవులు ముందుంటార న్నారు. యేసు బోధనలు శాంతిని, ప్రేమను కోరుకునే విధంగా ఉంటా యని,శత్రువును సైతం క్షమించే గు ణం కలిగి ఉండాలనే ఆయన బోధ నలు ప్రపంచ మానవాళికి ఆచరణీ యం అన్నారు. డిసెంబర్ నెల అంటే తెలంగాణ ప్ర జలకు సంతోషాన్ని నింపిన నెల అ ని, డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన చేసిన రోజు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు ఒకే రోజు కావడం మన అదృష్టమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదే ళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం అధి కా రంలోకి వచ్చినా ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వ ర్గాల ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నామన్నారు..యేసు ప్రభువు కృ పతో ప్రజలు అంతా ఆనందంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అభి వృద్ధి పథంలో సాగాలని ప్రార్థిస్తు న్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రతినిధులు విలియమ్స్, పస ల శౌరయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మ న్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రె స్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రె డ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అ బ్బగోని రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కష్టకాలంలో పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు ఇవ్వండి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 25 (నినాదం):** కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికే పార్టీ పదవులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి కోరారు. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొత్త కాపు శివసేన రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివసేనారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన శివసేనారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నందిమల్ల యాదయ్య, రాజేంద్రప్రసాద్ యాదవ్, చీర్ల జనార్ధన్, కిరణ్ కుమార్, పెంటన్న యాదవ్, కదిరే రాములు, గడ్డం వినోద్, కోళ్ల వెంకటేష్, ధనలక్ష్మి, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు



## కలిసి పని చేద్దాం.. కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

### బేషిజాలు వద్దు.. పార్టీ పటిష్టే ముద్దు

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి







**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 25 (నినాదం):** ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగిరేల అందరం కలిసి పని చేసికాంగ్రెస్ సత్తా చాటాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆయనకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నూతన డిసిసి కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ఇందిరాపార్క్, రాజీవ్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు తో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆప్కారి శాఖ మంత్రి గౌరవ జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, అలాంటి అంపశయ్యపై ఉన్న పార్టీ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గానికి ఎలాంటి లబ్ధి చేకూరదని, కేవలం కమిషన్ల కోసం పనులు చేసి అర్ధాంతరంగా వదిలిపెట్టిన నాయకులు నేడు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉ ందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి మేం నీరు తెచ్చినం చెప్పడం సిగ్గుచేటు అన్నారు. పదేళ్లలో అభివృద్ధిని పట్టించుకోలేదని, నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదల కల నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరపున వనపర్తి నియోజకవర్గంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ కోసం పనిచేసి ప్రతి ఒక్కరిని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## హారర్ థ్రిల్లర్ సినిమా.. ఈషా

నేటి తరం ప్రేక్షకులకు హారర్ థ్రిల్లర్ సినిమాలంటే ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. మసూద వంటి హారర్ థ్రిల్లర్ తర్వాత మళ్లీ ఆ రేంజ్‌లో ఒక సినిమా వచ్చింది. ప్రముఖ నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సమర్పణలో, శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఈషా'. త్రిగుణ్, అఖిల్ రాజ్, హెబ్బా పటేల్ ప్రధాన పాత్రల్లో నటించగా సిరి హనుమంతు, పృథ్వీరాజ్, మైమ్ మధు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించాడు. ఈ చిత్రం భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సైన్స్ మరియు మూఢనమ్మకాల మధ్య నడిచిందీ కథ. కల్యాణ్ (త్రిగుణ్), వినయ్ (అఖిల్ రాజ్), నయన (హెబ్బా పటేల్), అపర్ణ (సిరి హనుమంతు) నలుగురు ప్రాణ స్నేహితులు. వీరు దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే హేతువాదులు. అమాయక ప్రజలను భయపెట్టి దోచుకునే నకిలీ బాబాల గుట్టు రట్టు చేయడమే వీరి పని. ఈ క్రమంలోనే ఆంధ్ర ? ఒడిశా సరిహద్దులో అద్భుత శక్తులు ఉన్నాయని ప్రచారం పొందిన ఆది దేవ్ (పృథ్వీరాజ్) అనే బాబా గుట్టురట్టు చేయాలని నిర్ణయించుకుంటారు. అయితే ఆ బాబా ఈ నలుగురికి ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే మీరేం చేస్తారు? అని సవాలు విసురుతాడు. ఆ సవాలును స్వీకరించిన ఈ నలుగురు ఒక భయంకరమైన పాడుబడిన బంగ్లాలో మూడు రోజుల పాటు నివసించడానికి వెళ్తారు. ఆ బంగ్లాలో వారికి ఎదురైన భయానక పరిస్థితులు ఏమిటి? పుణ్యవతి అనే ఆత్మకు, గిరిజనుడైన మైమ్ మధుకు ఉన్న సంబంధం ఏమిటి? చివరకు ఆ మిత్రులు ఆత్మల ఉనికిని అంగీకరించారా లేదా? అన్నదే ఈ చిత్ర కథ. దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఎంచుకున్న పాయింట్ కొత్తదేమీ కాకపోయినా, దానిని ప్రజెంట్ చేసిన విధానం ఆకట్టుకుంటుంది. సాధారణంగా హారర్ సినిమాల్లో ఉండే రొటీన్ ఫార్మాట్‌లోనే సినిమా మొదలైనప్పటికీ, ఇంటర్వెల్ ముందు వచ్చే ట్విస్ట్‌లు మరియు విజువల్స్ ప్రేక్షకులను కథలోకి తీసుకువెళ్తాయి. సినిమా మొదటి సగం పాత్రల పరిచయం మరియు బాబా సవాల్‌తో కాస్త నెమ్మదిగా సాగుతుంది. అయితే బంగ్లాలోకి ప్రవేశించిన తర్వాత వచ్చే కొన్ని హారర్ సీన్లు భయపెడతాయి. సెకండాఫ్‌లో అసలు కథ మొదలవుతుంది.

## జైలర్-2లో షారూఖ్ గెస్ట్ రోల్

### సీక్రెట్ బయటపెట్టిన మిథున్

రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన 'జైలర్' బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకున్న ఈ సినిమా ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడొస్తున్న సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి రెట్టింపు



చేశారు. 'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'జైలర్ 2' భారీ స్థాయిలో రానుందన్నారు. ఇందులో మోహన్‌లాల్, షారుక్ ఖాన్, రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్‌లు అతిథిపాత్రల్లో కనిపించనున్నట్లు తెలిపారు. దీంతో షారుక్ ఇందులో ఉన్నట్లు ఎన్నోరోజుల నుంచి వస్తోన్న వార్తలకు బలం చేకూరినట్లైంది. తన పాత్ర గురించి ఇటీవల శివరాజ్‌కుమార్ కూడా మాట్లాడారు. 'మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుంది. పార్ట్2లో నా పాత్ర నిడివి మొదటి భాగంతో పోలిస్తే ఎక్కువ. కొన్నిరోజులు షూటింగ్‌కు కూడా హాజరయ్యాను. జనవరిలో మిగిలిన షూటింగ్ పూర్తి చేస్తాను' అని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ 12న 'జైలర్ 2'ను విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.




NINADAM CINEMA

## బాధ పడకుండా బలంగా ముందుకు సాగుతా

### అనసూయ లేటెస్ట్ పోస్ట్

తాను ఏ విషయంలోనైనా బాధ పడకుండా బలంగా ముందుకు సాగుతానని నటి అనసూయ అన్నారు. హీరోయిన్‌ల దుస్తులపై శివాజీ వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. తన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే క్రమంలో అనసూయ పేరును ప్రస్తావించగా ఆమె వరుస పోస్ట్‌లతో స్పందించారు. ఈ క్రమంలో తాజాగా ఎక్స్ వేదికగా కొన్ని పోస్ట్‌లు పెట్టారు. "ప్రస్తుతం జరుగుతోన్న దాన్ని పక్కనపెడితే.. నేను ఏ విషయంలోనైనా నా అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తాను. దేనికీ ప్రభావితం కాకుండా ధైర్యంగా నిలబడతాను. ఎన్నో ఏళ్ల నుంచి సమాజంలో నిర్లక్ష్యం చేసిన అంశాన్ని అర్థమయ్యేలా చెప్పి, దానిపై పోరాటం చేయడమే నా ఉద్దేశం. ఎన్ని జరిగినా చెప్పింది చేయడానికి నేను ఎప్పుడూ కట్టుబడి ఉంటాను. మీరు అలా అసూయపడుతూనే ఉండండి.. మేం మరింత శక్తిమంతంగా, ఆకర్షణీయంగా ముందుకుసాగుతాం" అని అనసూయ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. శివాజీగారు మర్యాదగా చెబుతున్నా.. మీ సాయం అస్సలు అక్కర్లేదు: అనసూయ జరుగుతున్నదాన్ని చెప్పడం చేతకాక కొందరు తన వయసు గురించి ప్రస్తావిస్తున్నారని ఆమె అసహనం వ్యక్తంచేశారు. తాను ఫిట్‌గా, గ్లామరస్‌గా ఉన్నానని చెప్పారు. పాత తరం ఆలోచనలను మనం ముందుకుతీసుకెళ్లాల్సిన అవసరం లేదని ఆమె అభిప్రాయపడ్డారు.




## శంబాల మిస్టరీని ఛేదించిన ఆది సాయికుమార్

ఆది సాయికుమార్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం శంబాల. ఈ సినిమాకు యుగంధర్ ముని దర్శకత్వం వహించగా.. అర్చన ఐయ్యర్ కథానాయికగా నటించింది. రవి వర్మ, ఇంద్రనీల్, మీసాల లక్ష్మణ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. మహిధర్, రాజశేఖర్ నిర్మించారు. శంబాల అనే ఓ వెయ్యేళ్ల చరిత్ర కలిగిన గ్రామం చుట్టూ తిరిగే కథ ఇది. 1980వ దశకంలో ఆకాశం నుంచి పడిన ఒక వింత ఉల్క ఆ గ్రామంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆ ఉల్కను స్థానికులు 'బండ భూతం' అని పిలుచుకుంటారు. అది పడిన నాటి నుండి ఆ ఊరిలో ఊహించని వింత ఘటనలు జరుగుతుంటాయి. పాలకు బదులు రక్తం రావడం, వరుస హత్యలు, ఆత్మహత్యలతో గ్రామ ప్రజలు వణికిపోతుంటారు. ఈ రహస్యాన్ని ఛేదించేందుకు ప్రభుత్వం తరపున విక్రమ్ (ఆది సాయికుమార్) రంగంలోకి దిగుతాడు. అసలు ఆ ఉల్క వెనుక ఉన్న మిస్టరీ ఏంటి? గ్రామ దేవత చరిత్రకు, ఈ ఘటనలకు సంబంధం ఏంటి? దేవి (అర్చన ఐయ్యర్) పాత్ర ఈ కథను ఏ మలుపు తిప్పింది? చివరకు విక్రమ్ ఆ ఊరిని ఎలా కాపాడాడు? అన్నదే ఈ సినిమా కథ. దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రంతో తన కథా బలమేంటో నిరూపించుకున్నారు.

## ప్రభాస్ అభిమానులకు కిక్కు

### రాజే యువరాజే సాంగ్ ప్రోమో విడుదల

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ హర్రర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ది రాజా సాబ్'. టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఒక స్పెషల్ గిఫ్ట్‌ను అభిమానులకు అందించింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్ర నిర్మాణ సంస్థ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' ఒక బ్యూటిఫుల్ మ్యూజికల్ సర్ప్రైజ్‌ను విడుదల చేసింది. 'రాజే యువరాజే..' అంటూ సాగే పాట ప్రోమోను రిలీజ్ చేస్తూ, ప్రభాస్ వింటేజ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ను ఖుషీ చేసింది. ఈ పాటలో థమన్ అందించిన సంగీతం మ్యాజికల్ గా ఉందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు భామలు నటిస్తున్నారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787